ఆంధ్ర సచిత్ర వారపత్రిక



1-12-60

25 నయాపైసలు

ఈమధ్య వనితాలోకంలో చాల సంచలనాన్ని తీసుకొస్తున్నవి. దానితో స్త్రీలు కృతి మించిరాగానపడి శంకర్ గార్ని దుయ్యబడుతున్నారు. దీనివల్ల శంకర్ గారు భయపడి తమ దృక్పథం మార్చకుండా అదే బాణీలో చిత్రీకరించెదరని ఆశిస్తున్నాము.

ధవళ జగన్నాథరావు (హైద్రాబాదు.)

* * *

నవంబరు 30 తారీఖున ప్రచురించిన మీ పత్రికలో "ఊమెన్" గారి కార్టూనులు చూచాను. అందులో శ్రీ చంద్రభాన్ గుప్తా పగటికలలగురించి ఒక కార్టూను వ్రాశారు. ఈపాటికి శ్రీ ఊమెన్ గారికి తెలిసివుంటుందనుకుంటాను. శ్రీ చంద్రభాన్ గుప్తా గారి పగటికలలు నిజాలైనాయని. శ్రీ గుప్తా యు.పి. ముఖ్యమంత్రిగా ఎన్నికై మంత్రివర్గాన్ని నిర్మించారు. ఇకనుండి యిటువంటి అసందర్భమైన చిత్రాలను వేయవద్దని శ్రీ ఊమెన్ గారికి నా సలహా.

శాస్త్రి. (ఢిల్లీ).

* * *

అందానికి హద్దులు లేవు

7-12-60 ఆంధ్ర సచిత్రవారపత్రికలో ఉత్తరాల శీర్షిక క్రింద కె. కాంతగారు (నెల్లూరు) 28-11-60 ఆంధ్ర సచిత్ర వారపత్రిక ముఖచిత్రంగురించి వ్రాస్తూ "చిత్తరువులో చూపిన ఎడ్లబండ్లు తెలుగు సంప్రదాయాలకు పూర్తివిరుద్ధంగా తమిళ చిత్రాలలో చూపే మోటుబండ్లులా వున్నాయ్. మీరు తెలుగును తమిళీకరించారా లేక తమిళపత్రికలనుండి చవుకరేటుకు బ్లాకు [illegible]న్నారా?" అని వ్రాశారు. చిత్రము తమిళమైనా తెలుగైనా ఆకర్షణీయంగా, హాయి గొల్పుతుంది. అందానికి అలాంటి హద్దులులేవు. అలాంటి చిత్రాలు ఇంకా ఎన్నో చూడాలని కోరాలి గాని, వాటిలో తమకు నచ్చదని ఇలాంటి సాకులు చెప్పడం సరికాదు.

[illegible] మజిలీ, తమిళమైనా, తెలుగైనా మజిలీయే. ఇంతకూ కాంతగారి మాటకు [illegible]లుగా అనాలనివుంటే, చిత్రకారుడు [illegible]గారు ఆంధ్రదేశంలో తమిళకుటుంబం [illegible]డైనా 'మజిలీ' చేయడం చూసి చిత్రించారని ఎందు కనుకోకూడదూ?

ఎం. సుందరి (అనంతపురం)

* * *

నేనూ-నా పాప

30-11-60 తేది నుండి మా అభిమాన ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురించుచున్న 'నేను-నా పాప' అను స్వీయకథ [illegible]ర్తియాజాతి స్త్రీలయొక్క ఉదారత, ప్రేమ, మాతృహృదయములను తెలుసుకొనుటకు అవకాశము యిచ్చుచున్నది.

పెద్రపోలు రంగారావు (విలూరు)

కథలు

7-12-60 తేదీన వెలువడిన వారపత్రికలో కోడుగోలరు — ఇంజను అను కథ ఈమధ్య వెలువడే కథలకంటె కొంత మెరుగ్గావుంది. పంథాకూడ క్రొత్తది. రచయితకు, అల్లాంటి చక్కని కథను ప్రచురించిన మీకు నా అభివందనావళి. భవిష్యత్తున యిట్టి సరిక్రొత్త కథలకై ఎదురుచూడవచ్చునుకుంటా.

యం. కోదండరామన్ (చిత్తూరు)

* * *

వహ్వా ... ఏం కథండీ కోడుకోలరు ... యింజను మమ్మల్ని గిలిగింతలు పెట్టినది.

తిప్పావఝుల ఆదిశేషయ్య (అగ్రహారం)

* * *

14-12-60 తేదీ సంచికలో చిలకమర్తి సత్యనారాయణగారి "విషఘడియలు" కథ బాగుంది. డాక్టరుకు బదులు నాటకాల వాణ్ణి పెట్టినా. మొదటినుంచి చివర వరకు ఎల్. వి. ఫిలింస్ వారి "అనూరాధ" కథేనని అందరికి తెలుస్తూనే ఉంది. రచయితకు మా ధన్యవాదాలు.

కుమార్ (బెంగుళూరు)

* * *

14-12-60 పత్రికలో శ్రీ "వాచస్పతి" రచించిన కథ "రాధ" లో మత, కుల తత్వాలను రెచ్చగొట్టే వాక్యాలను వ్రాశారు. రాధ "నర్సింగ్ కన్నా-టీచర్ ట్రైనింగ్ కన్నా వెళ్తాబామ్మా" అని అనినపుడు "తప్పు! తప్పన్నరా! నర్సుపని చెయ్యడం మన యింటావంటా వుందా? నర్సు పనిచేసి కిరస్తానీవాళ్లలో కలిసిపోతావటే" అని అనిపించారు. నర్సింగ్ వృత్తి యీరోజుల్లో కేవలము "కిరస్తానీవాళ్లే" చేస్తున్నారా? ఎంతమంది హిందువులు మహమ్మదీయులు తదితర మతస్థులు ఈవృత్తి చేస్తున్నారు? అన్ని మతకులవర్గాలవారు ఈ వృత్తిని యధేచ్ఛగా చేయుచున్న ఈరోజులలో నర్సింగ్ వృత్తిని కిరస్తానీవాళ్లకే అంటగట్టుట కేవలము పొరపాటు, శోచనీయము. నర్సింగ్ పనిచేస్తే కిరస్తానీ వాళ్ళలో కలిసిపోతామనుట మరీ ఘోరము.

గండూరి లలితకుమారి (విజయవాడ-1)

కథారచయిత అభిప్రాయాలతో సంపాదకులకు నిమిత్తంలేదు.

* * *

మనమూ-మన దేహస్థితి

శ్రీ గాలిబాలసుందరరావుగారి ఈవారపు "క్రిమిదోషంలో" 'పూర్వజన్మకృతం పాపం వ్యాధి రూపేణ బాధితః' అని పేర్కొన్నారు. నపుంసకలింగం అయిన పాపశబ్దం బాధితః అన్న పుంలింగశబ్దంతో ఎలా అన్వయిస్తుందో సంస్కృతం చదువుకొన్న మాకు బోధపడుటలేదు.

సంస్కృతపు వాక్యములు వ్యాసములయందు ప్రయోగించునపుడు వాని సమ్యగ్రూపము తెలియమి వ్రాయుట అసంగతము.

తెన్నేటి సత్యగౌరీపతిశాస్త్రి
(విజయనగరం)

* * *

7-12-60 వారపత్రికలోని, వేణుగోపాలరెడ్డి వ్రాసినకథకు, "ఫలించని ప్రణాళిక" అనే టైటిల్ కన్న "ఫలితం చూడని ప్రణాళిక" అంటే సమంజసంగా ఉంటుంది.

కె. వి. యస్. సోమయాజులు
(ధవళేశ్వరం)

★

ఆశలేనిదే మానవుడు జీవించలేడు. మానవుడు ఆశాజీవి. ఈ సత్యాన్ని చక్కంగా చాటిన "ఆశాజీవి" చదివి, రచయిత్రికి అభినందనలు చెప్పకుండా ఉండలేకున్నాను.

పి. మురళీకృష్ణ (గుంటూరు)

* * *


'వసుంధర' సీరియల్ క థ బా గ వి గా ఉ

ఉత్తరాలు

మంచి సీరియల్ ప్రచురించటము లేదేరా! అనుకున్నాను. ఆలోటు తీర్చేటట్లు 'మనుషులూ-మనసులూ' మొదలుపెట్టారు. అటు భర్తకీ, ఇటు అన్నకీ చెప్పలేని పరిస్థితిని రచయిత చక్కగా వ్రాసిరి. కాంతారావు స్థితి ఆయింటిలో దయనీయముగానున్నను అతని సోదరిప్రేమ చక్కగా చిత్రీకరించిరి.

కె. రంగనాయకి (నర్సాపురం)

★



ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 16

21-12-60
బుధవారం

శార్వరి పౌష్య శుద్ధ తదియ

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి,
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రం:

నాట్యతార పద్మిని.

కథ కాని కథ

కథకాని కథల పోటీకి రచనలు పంపేవారు కొంతమంది తమ రచనలు కేవలం చిన్న చీటీముక్కలమీద వ్రాసి పంక్తిలో పంక్తిని ఇరికిస్తున్నారు. ఇలాంటివి పరిశీలించటం కష్టం కాబట్టి రచనలు పంపేవారు రచనకుతగ్గసైజు కాగితంమీద పంక్తికీ పంక్తికీ మధ్య బాగా ఖాళీవదలుతూ వ్రాయాలని కోరుతున్నాము. కాగితాలకు ఒకవైపునే వ్రాయడం కూడా అవసరం.

—సంపాదకుడు

రచయితలకు మనవి

కొందరు రచయితలు తమ రచనలతో పాటు కాక, విడిగా స్టాంపులు పంపుతున్నారు. ఈ కారణంగా ప్రచురార్హంకాని రచనలను త్రిప్పి పంపేందుకు వీలు కలగటంలేదు. రచయితలు ఈ విషయాన్ని గమనించి, రచనలతోపాటు స్టాంపులు పంపితే ఏ ఇబ్బంది ఉండదు. రచనలను త్రిప్పి పంపే విషయమై ఎలాంటి పరిస్థితులలోను ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం ఉండదని మనవి చేస్తున్నాం.


రచయితలు, రచనలతో తమ చిరునామా కల కవర్లు (స్టాంపులతో సహా) జతపరిచి పంపితే, ప్రచురణకు స్వీకరించని రచనలను, మరికొంత త్వరలో త్రిప్పి పంపే వీలు ఉంటుంది.

★

గమనిక

కార్టూన్ పోటీలో పాల్గొనగోరే వారు తగుమాత్రపు సైజు కాగితంపై ఇండియన్ ఇంకుతో కార్టూన్ వ్రాసి పంపాలి. క్రింద చిరునామా స్పష్టంగా వ్రాయాలి. చారీచాలని కాగితాలపై పెన్సిల్ తోను, కలంతోను వ్రాసే బొమ్మలు పోటీకి స్వీకరించడం లేదు.

—సంపాదకుడు.


దిగులుపడకండి.. చేతులారా నేనే కన్యాదానం చేశాను
ఇదేమిటే అన్యాయం.. మిమ్మల్నే!
చూడండి.. నేనూ-నామంత్రులూ జీతాలు తగ్గించుకున్నాం!
జీతం
హెచ్చు భత్యాలు
"కాంగ్రెస్‌లో విభేదాలు నేను పరిష్కరిస్తాను"
— సంజీవరెడ్డి
కాంగ్రెస్‌లో విభేదాలు
OOMMEN



తెలుగు వెలుగులు 64

పట్టరాని ఆవేశం, పట్టి చూద్దామనే కావేషం; ఏ పిల్లగాలి వీచినా కదలిపోయే మనసూ, ఏ చల్లగాలి సోకినా కరిగిపోయే దినుసూ; మాట వినకపోతే మతి చలించేటంత ఆగ్రహం, మాట వింటే కనకాభిషేకం చేసేటంత అనుగ్రహం; మూడు అంగల్లో ముల్లోకాలు జయిద్దామన్న ఆశ, మానవ మాత్రులం ఏమిటి సాధ్యమన్న నిరాశ; ధ్రువునికన్నా దృఢతరమైన భక్తి, దానికి ప్రతిధ్రువమైన విశృంఖలరక్తి; ఛీ ఛీ ఏమిటీ పాడు లోకం అన్న విరక్తి, ఇదే కదా మనతరణోపాయానికి మెట్టు అన్న ఆసక్తి; మంత్ర తంత్రాలపై మరులు, అధివాస్తవిక భావాల తెరలు; ఇంత జ్ఞాన్నయినా జనం అడుగులకు మడుగులొత్తలేదే నన్న సంతాపం, ఆఁ మనది ఎంతపాటి పాండిత్యంలే అన్న పశ్చాత్తాపం - ఇలాంటి పరస్పర వైరుధ్యాలరాశే శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు. ఈ వ్యత్యస్తంగా లేచి సంఘర్షించుకొనే ఈ వైరుధ్యాలే ఈయనను బహుభాషావేత్తగా తీర్చాయి; రచనలో బహుమార్గానుసారిగా మార్చాయి.

సంస్కృత కవయిత్రి అయిన కన్నతల్లి చల్లనిమాపు, ఉద్దండపండితులైన తండ్రి శ్రీ శ్రీనివాసాచార్యులవారి తీవ్రశిక్షణ, వీనికి తోడు ఎంతటి స్తబ్ధహృదయున్నయినా కదలించివేసే జీర్ణ విజయనగర సామ్రాజ్య భాగమైన పెనుగొండ నివాసమూ చిన్ననాటినుంచే నారాయణాచార్యుల రసావేశావిష్ట హృదయానికి,పట్టుదలకు ఉద్దీపకాలయ్యాయి. అంగవల్లనే పదునాల్గవయేటే "పెనుగొండ లక్ష్మి" కావ్యం చెప్ప గలిగారు.

అపురూపమైన ప్రతిభ, దానికి మించిన బహుభాషాపాండితి, పాండితికి తగిన బహుముఖవ్యుత్పత్తి, వ్యుత్పత్తికి తగిన ధారణ, ధారణను సార్థకం చేసే నిరర్గళ వాగ్ధాటి, వాగ్ధాటిని పొంకంగా పదించే సుందర వచన రచనాచాతురి-ఇన్ని ఉన్నా సులభంగా ఆవేశపడి స్పందించే హృదయం వల్ల చిత్రవిచిత్ర పరిస్థితులలో పడి, సాహిత్యంలో అడ్డాదిడ్డిగా దారులు తొక్కారు ఈయన.

చిన్ననాటి ప్రబంధకవిత్వపు పుట్టనుంచి పైకిలేచి, అప్పటి జాతీయ భావ పరవశతతో "అగ్ని వీణ" మీటారు. ఇంతలో ఎందుకో, ఏమో హఠాత్తుగా ఈయనచూపు భక్తి మీదికి, భగవంతుని మీదికి ఎగ్రబాకింది. తులసీదాస రామాయణం నిత్యపారాయణం ప్రారంభించి, ఆ వేడిలోనే తులసీదాసు చరిత్రలోని ఒక ఘట్టాన్ని "సాక్షాత్కారము"గా చిత్రించి, రామచంద్రుని సాక్షాత్కారమైనట్టు మురిసి "పాద్యము" సమర్పించారు.

ఈ సమయంలోనే త్యాగరాజులవారి సోదరులు దొరస్వామయ్యగారి "ఆడెనమ్మా శివుడు" అనే గొప్పకృతి ఈయన అంతరంగంలో అనురణించింది. "ధిమి ధిమి ధ్వని సరిద్గిరి గర్భములు దూగ నమిత సంరంభ హాహాకారములరేగ" "శివతాండవము" "ఇటువంటి గేయకృతి యింకొకటి లేదు" అన్నంతహాయిగా అసదృశంగా పాడారు.

అంతలో ఈయనపై చరిత్ర జల్లులు పడ్డాయి. "శివభారతం"లాగ, "రాణాప్రతాప చరిత్ర"లాగ "విజయనగర భారతం" వ్రాయ బూనుకొన్నారు. ఎట్లో, ఏమో అంతలో అరవిందుని తత్త్వం సోకింది. రచనలకు స్వస్తిచెప్పి ఆశ్రమ మొకటి స్థాపించి అపరారవిందులయి స్థిరసుఖాసనంతో తపస్సుకు తపనపడ్డారు. ఈయనది కవి హృదయం! యోగం-చిత్త వృత్తి నిరోధం సాధ్యమా? మరల కలం పట్టారు. జాతీయతానుభూతితో "గాంధీ మహాప్రస్థానము" ముగించారు; భావుకత పైకొని కాళిదాసు ఒరవడిగా, ఒక నిరుపేద విర్దోషి కారాగారంనుంచి తన యిల్లాలికి జలధరంతో సందేశం పంపినట్టు "మేఘదూతము" ముచ్చటగా పాడారు. ఈ మేఘం రామగిరి నుంచి బయలుదేరింది కాదు; హంపీనుంచి బయలుదేరి "మందసుందరముగా మరుతుండు తనతోడ పయనంబు దూగించిరాగా" శ్రీకాకుళం మీదుగా వెళ్ళుతుంది.

తిరువాన్కూరులో ఎటిమలాజికల్ డిక్ష్నరీలోపనిచేసినప్పుడు నేర్చుకొన్న తమిళ, కేరళభాషల పరిచయం వ్యర్థం కాకుండా ఆ భాషలలోని కొన్నిటిని తెనుగులోకి, 'ఏకవీర' మున్నగువాటిని కేరళంలోకి అనువదించారు; మరెన్నో రచనలూ సాగించారు.

అయితే, ఈయనను మరాఠీ భక్తులు-తుకారాం, నామదేవ్, ఏక్‌నాథ్, సమర్థ రామదాస్-ఊపిరి సలుపనివ్వలేదు; తమవైపు లాక్కున్నారు. మరి, ఈ భక్తశిఖామణి వారి కనుసన్నలలో మెలగుతూ 20 వేల ద్విపదలతో "పండరి భాగవతము" రచించికానీ నిద్రపోలేదు. ఇటీవల రామాయణ రచనకూ కడంగి, వాల్మీకి కొన్ని పాత్రలకు అన్యాయం చేశాడనే భ్రాంతితో దిద్దడానికి కూడా జంకడంలేదట. రామాయణం వాల్మీకి సృష్టి; స్వోపజ్ఞం. దానిలో ఎవరివేలూ అవసరం లేదు.

నారాయణాచార్యులు ఎన్ని వైరుధ్యాలతో ఎన్నిరకాల వ్రాతలు వ్రాసినా, సిద్ధహస్తుడు, రసావిష్టుడు, వ్యుత్పన్నుడు గనుక అగ్రశ్రేణినే ఉంటూ, సహృదయులను తలలూపేట్టు చేశాడు. ముఖ్యంగా శివతాండవం "ఏమానందము భూమీతలమున, శివతాండవమట, శివలాస్యంబట-ఓహోహోహో ఊహాతీతం బీగానసంపం బిలాతలంబున" అన్న ప్రారంభ గీతాలను సార్థకం చేస్తుంది. ★

క్రిములనుండి:

శరీరానికి సహజరక్షణ: ఇతరరక్షణ పద్ధతులు

ఇమ్యూనిటీ అంటే దేనికీ లోబడని, దేని చేతా బాధింపబడని స్థితి. వైద్యశాస్త్రంలో యీ మాటకు క్రిములు కలిగించే రోగాలకు అతీతమైన శరీర స్థితి అని అర్థము.

గత వ్యాసంలో క్రిములనుగురించి కొద్దిగా తెలుసుకున్నాము. క్రిములు (బేక్టీరియా) వృక్షజాతికి చెందినవి. అయితే చెట్లలో కనుపించే క్లోరోఫిన్ అనే ఆకుపచ్చని పదార్థము వీటిలో కనుపించదు. తమ వృద్ధికి అనుకూలమైన వస్తువులో కాలనీలుగా పెరిగినప్పుడు ఆ కాలనీకి విశిష్టమయిన రంగు ఉండవచ్చును. ఇవి భూమిలో, గాలిలో, నీటిలో, పాలలో, కూరగాయలు, పండ్లు ఇటువంటి శాక పదార్థముల పైభాగంలో, శరీర చర్మపరిభాగములలో, శరీరభాగములలో, ఒక చోటేమిటి సర్వత్రా వ్యాపించి ఉన్నవి.

జంతువుల శరీరమునుండి కాని, వృక్షముల శరీరమునుండి గాని, లభించే పదార్థములలో కార్బను (బొగ్గు) అనే వస్తువు ఉన్నది. కొన్ని వస్తువులలో కార్బను ఉండదు. కొన్ని బేక్టీరియా కార్బను ఉన్న వస్తువులలో జీవిస్తవి. మరికొన్ని కార్బను లేని వస్తువులలో జీవిస్తవి. మరికొన్ని జీవిస్తున్న జంతువులమీదనో, వృక్షములమీదనో జీవిస్తవి. అలా సజీవ వస్తువుల మీద జీవించే క్రిములను పేరసైటులు అంటారు. సాధారణంగా ఒక బేక్టీరియం 2/25000 అంగుళం పరిమాణం కలది. అది సాధారణ దృష్టికి అందనిది. ఇందులో కొన్ని బేక్టీరియా దేహములను చింతగింజను ఒక పొర క్రమ్మివున్నట్లుగా ఒక పొర క్రమ్మి ఉంటుంది. ఇల్లాంటి పొరతో పరిరక్షితములయిన క్రిములు, మరీ ప్రమాదకరములైనవి. క్రిమి సంహారకౌషధములు వీటి దేహంలోకి సాధారణంగా ప్రవేశించలేవు. క్షయ వ్యాధిని కలిగించే క్రిమి, కుష్ఠు రోగం కలిగించే క్రిమి యీ జాతికి చెందినవి. ఇటువంటి క్రిములకు రోగకారకశక్తి కూడా చాలా అధికంగా ఉంటుంది. కొన్ని చెట్ల ఆకుల క్రింద బుడిపెలవంటి నిర్మితులు ఏర్పడం చాలామంది చూచి ఉంటారు. వీటిని 'స్పోరులు' అంటారు. కొన్ని బేక్టీరియా కూడా యీ విధమైన "స్పోరు"లను (Spores) ఏర్పరచుకుంటవి. ఇటువంటి స్పోరులు యేర్పరచుకునే బేక్టీరియాను వేడిగాని, ఎండగాని, సాధారణ క్రిమి సంహారక ద్రవ్యములు కాని సంహరించలేవు. టెటనస్ అనే వ్యాధికి కారణమైన బేక్టీరియం ఈ జాతికి చెందినది. బేక్టీరియా

డా॥ గాలి బాలసుందరరావు

వృద్ధికి, వాటికి అనుకూలమైన ఆహార పదార్థము, తగినంత నీరు, కొన్ని లవణములు, కొన్ని విటమిన్లు కావాలి. కొన్ని బేక్టీరియా ఆక్సిజన్ వాయువు లభించే చోటగాని వృద్ధిపొంది చలించలేవు. మరికొన్ని ప్రాణవాయువు లేనిచోటనే వృద్ధి చెందగలవు. ఈ మధ్య సెప్టిక్ టేంకులు ప్రతి పల్లెటూరులోను పట్టణాల్లోను సంపన్నుల గృహాల్లోను నిర్మింపబడుతున్నవి. అన్నిప్రక్కలా మూసివేసిన రాతితొట్టెలోకి, కక్కసులలో మల పదార్థమును పోనిస్తే, అక్కడ ప్రాణవాయువు లేనందున ఒక రకమైన బేక్టీరియా వృద్ధి చెంది ఆ మలపదార్థమును ద్రవరూపంగా మార్చివేస్తవి. భూగర్భంలో డ్రెయినేజి లేని చోట్ల ఈ సెప్టిక్ టేంకులు ప్రజారోగ్యానికీ గృహపారిశుద్ధ్యానికీ, విజ్ఞాన మిచ్చిన వరాలంటే అతిశయోక్తి కాదు. బేక్టీరియా వృద్ధికి ఒక రకమైన శీతోష్ణస్థితి కావాలి. సాధారణంగా '౦' డిగ్రీలనుంచి 90 డిగ్రీల వరకు బేక్టీరియా తమ జీవితకార్యక్రమాన్ని సాగించగలవు. అందువల్లనే 100 సెంటిగ్రేడు డిగ్రీలలో ఉడికే నీటిలో క్రిములు చచ్చిపోతవి. సూర్యరశ్మిలో వున్న అల్ట్రావైలెట్ కిరణములవల్ల బేక్టీరియా నశిస్తవి. సూర్యరశ్మి ఇందువల్లనే క్రిమిసంహారక శక్తికలది. కొన్ని క్రిములు కార్బన్ - డై - ఆక్సైడ్. అనే వాయువులో ఎక్కువగా వృద్ధి పొందుతవి.

బేక్టీరియా అనేక రూపములు కలవి అని చెప్పేను. పుల్లలాగా ఉన్న వాటిని 'బేసిల్లస్' అంటారు. టైఫాయిడ్; కలరా క్షయ వ్యాధులు కలిగించే క్రిములు ఈ ఆకారం కలవి. కొన్ని గుండ్రని శరీరంకలవి. వాటిని (Coccus) కాకస్ అంటారు. మరికొన్ని, కార్కు బిరడాతీసే సాధనం ఆకారం కలవి. సిఫిలిస్ అనే వ్యాధిని కలిగించే క్రిమి ఈ ఆకారం కలది. ఫంగస్ బూజువంటి ఆకారం కలది. ఆయా వ్యాధులను వర్ణిస్తున్నప్పుడు బేసిల్లస్ టైఫోసస్ న్యూమోకాకస్, మెనింగోకాకస్ అని వ్యాధికారక క్రిములను వర్ణిస్తున్నప్పుడు, అది యేమిటి అనే సందేహం కలుగుతుంది. అందుకని ఈ వివరములు తెలుసుకోవడం మంచిది.

'ఈస్ట్' (Yeast) అనే క్రిమి విశేషం బేక్టీరియా జాతికి చెందకపోయినా బేక్టీరియా వంటిదే. కొన్ని వస్తువులు నిలవ ఉన్నప్పుడు విరిగి పులిసిపోతవి. పాలు నిలవఉంటే విరిగి పెరుగవుతుంది. కల్లు నిలవఉంటే విరిగి పులిసి సారాయి అవుతుంది. ఇందుకు కారణం ఈ ఈస్టు కణములే. నానురొట్టె చేస్తున్నప్పుడు ఈస్టు ఉపయోగిస్తారు. పిండి పదార్థములు, ప్రోటీనులు, విచ్ఛిత్తిపొంది తేలికగా జీర్ణమయ్యే లఘు పదార్థములుగా ఈ ఈస్టు మారుస్తుంది. నానురొట్టె స్పాంజిలాగా కావడం యిందువల్లనే. మన ప్రేగులలో ఈస్టు కణములు విరివిగా ఉన్నవి. వీటివల్లనే, కొన్ని ఆహార పదార్థములనుంచి అత్యవసరమైన విటమిన్ బికాంప్లెక్సు తయారవుతుంది.

విజ్ఞానం పూర్తిగా పరిశీలించని క్రిములు వైరస్సులు. వీటిని ఇతర క్రిములను చూచే మైక్రాస్కోప్‌తో కూడా చూడలేరు. వీటిని చూడడానికి కొద్దికాలం క్రిందనే ఎలెక్ట్రాన్ మైక్రాస్కోప్ తయారు చేశారు. మశూచి, ఆటలమ్మ ఒకరకమయిన ఇన్‌ఫ్లుయెంజా, తడపర, సర్పి, ఇటువంటి చర్మోద్భేదక జ్వరములు (Eruptive fevers) వైరస్ జాతి క్రిములవల్లనే ఏర్పడతవి. మామూలు మైక్రాస్కోప్, క్రిమి సాధారణ పరిమాణమును రెండువేల రెట్లు పెంచితే ఈ ఎలక్ట్రాన్ మైక్రాస్కోప్ లక్ష రెట్ల వరకు పెంచి చూపిస్తుంది.

ఇవికాక, కీటకముల కాటువల్ల మన శరీరంలో ప్రవేశించే క్రిమి విశేషములను గురించి ఇదివరకే ప్రస్తావించాను. ఇవి ఏక జీవకణశరీరులే. (Unicellur Organisms) కాని, వీటిశరీరంలో న్యూక్లియస్ విస్పష్టంగా ఏర్పడిఉంటుంది. బేక్టీరియా శరీరంలో అట్లా ఉండదు. జిగట విరేచనములు కలిగించే (Amoeba) ఎమీబా (Malaria) మలేరియా కలిగించే, మలేరియా క్రిమి ఈ జాతికి చెందినవి.

దేహంలో టిష్యూలలో క్రిములు ప్రవేశించడమును ఇన్ఫెక్షన్ అంటామని ఇదివరకే తెలుసుకున్నాము. ఒక్కొక్కప్పుడు శరీరంలో, హాని చేయకుండా అతిథుల్లాగే ఉండే క్రిములే, కొన్ని పరిస్థితుల్లో వ్యాధిని ఏర్పరుస్తవి. పెద్ద పేగులో ఉండే బేసిల్లస్ కోలై యీ జాతి క్రిమి.

ఒకమాటు ఒక రకమయిన క్రిములు దేహంలో ప్రవేశించి తత్సంబంధమైన వ్యాధి ఏర్పడ్డతరువాత, ఆ క్రిమివల్లనో ఇతర క్రిములవల్లనో ఇతర అవయవములలో కూడా వ్యాధులు ఏర్పడవచ్చును. తడవర వచ్చిన తరువాత సెకెండరీగా ఈ విధంగానే ఏర్పడుతుంది. ఒక్కొక్కప్పుడు రెండు విధములయిన క్రిములు రెండు రకములయిన వ్యాధులను ఒకేసారి కలిగించవచ్చును.

ఇన్ఫెక్షన్ యొక్క తీవ్రత ఆయా క్రిముల ఉధృతమును బట్టి (Virulence) రోగి దేహంలో ఆ క్రిమి వృద్ధికి ఉండే అనుకూలతను బట్టీ, ఏర్పడుతుంది. ఈ అనుకూలత రోగనిరోధకశక్తి అధికమైనకొద్దీ తగ్గుతుంది.

క్రిములు శరీరంలో ప్రవేశించగానే, వ్యాధి ఏర్పడదు. క్రిమి ప్రవేశానికీ వ్యాధి ఏర్పడడానికి మధ్య కొన్ని గంటలనుండి కొన్ని రోజులవరకు వ్యవధి ఉంటుంది. ఈ వ్యవధి కాలాన్ని ఇంక్యుబేషన్ కాలము (Incubation period) అంటారు,

దేహంలో క్రిమిప్రవేశం జరిగినా రోగం రాకుండా చేసే దేహశక్తిని ఇమ్యూనిటీ అంటారు అని ఇదివరకే చెప్పేను. ఇమ్యూనిటీ చాలారకములుగా ఉంటుంది.

(1) సహజమైనఇమ్యూనిటీ:—ఇదిజన్మతోనే కొందరికి ఉంటుంది. ఇలావున్నప్పుడు వ్యాధి ఏర్పడకుండానే శరీరంలో ప్రవేశించిన క్రిములు నశించిపోతవి.

అయితే ఈసహజమైన రోగనిరోధకశక్తి అందరిలోనూ అన్నిక్రిముల విషయంలోనూ ఒకేమాదిరిగా ఉండదు. అన్ని జీవజాతుల్లోనూ ఒకేమాదిరిగా ఉండదు. ఉదాహరణంగా కుక్కలకు అంత్రాక్సు అనే చర్మవ్యాధీ, క్షయవ్యాధీ రావు. కొన్ని జాతుల మనుష్యులకు కొన్ని వ్యాధులు రావు. కొన్ని తరుచుగా వస్తవి. నీగ్రోలకు ఎల్లోఫీవర్ అనే జ్వరం రాదు. వారు తేలికగా క్షయవ్యాధికి గురిఅవుతారు. ఒక్కొక్కప్పుడు సహజమైన రోగనిరోధకశక్తి వ్యక్తిగతము ఉంటుంది. ఒక్కొక్కప్పుడు తల్లినుండి శిశువులకు, ఈ



పుష్ప సమితి

చిట్టా రామకృష్ణరావు

ప్రత్యూషము

పుష్ప సుందరులార ! మీ ముద్దుమోము
ముగ్ధమోహన సౌందర్యమును వెలార్ప
నాట్యమొనరింతురే రెమ్మ నడుమ నిలచి !
స్వాగతము మీకు మా శిఖాస్థానమందు !
ఎవరు చేర్చిరో కదా యీ గులాబీ పైట
మీ మేని కాంతికి మెఱుఁగుఁ గూర్చె !
ఎంత భాగ్యమొకదా యీ లేజిగుళ్ళకు
మీ దరి నటియించు మోదమొదవె !
ఏమి పున్నెమొ కదా యీ పిల్ల తెమ్మరలె
మీ మేను పులకింప మేలు కొలిపె !
ఎట్టి సమ్మదమొగా యీ చిన్ని రెమ్మలే
మిమ్మెత్తి పెంచు భోగమ్ము వడసె !
ధరణి విద్యా విహీన సుందరుని భాతి
పరిమళ విహీనమైన పుష్పములు ననుచు
రూపసికి సద్గుణము మేలి రూపమనుచుఁ
జాటుచున్నది మీ పుష్ప సమితి మాకు !

మధ్యాహ్నము

ఎవరిపై నింత క్రోధమో యెఱుఁగరాదు
రవి దృగంచల వితతి తీవ్రతను దాల్చె !
తన సహస్ర కరాళిచే ఘన సహస్ర
ఖడ్గతతి దూయసాగె లోకముల నతఁడు !

ప్రదోషము

ఎంత వింత సుమ్ము యింతలో జిగివీడి
వ్రాలఁదొడఁగె మీదు వదనరజము !
అకట ! జగతియందు నా విర్భవించిన
యెట్టి వేని తుదకు నిట్టు లగునె !

బహుమతి పొందిన కవిత

శక్తివచ్చి, కొద్దికాలం ఉంటుంది. మరి పసి పిల్లలకు డిఫ్తీరియా అనే వ్యాధి రాకపోవడానికి ఇదే కారణం.

జన్మతో రాకపోయినా ఇమ్యూనిటీని కొందరు ఆర్జించుకోవచ్చును. ఒక వ్యాధితో బాధపడినప్పుడు, శరీరంలో, ఈ శక్తి ఏర్పడవచ్చును. మశూచికం, టైఫాయిడ్ జ్వరం, ఒక్కొక్కప్పుడు డిఫ్తీరియా,

మనమూ-మనదేహస్థితి


కోరింతదగ్గు ఇల్లాంటి ఇమ్యూనిటీని ఇస్తవి. ఇల్లా ఒక వ్యాధితో బాధపడినందున ఏర్పడే ఇమ్యూనిటీ తరచుగా, ఆజన్మాంతమూ ఉండిపోతోంది.

వ్యాధితో బాధపడకపోయినా, వ్యాధి కారకములయిన క్రిములను, సజీవస్థితిలోనే దుర్బలములుగా చేసి, చర్మంక్రింద ఇంజెక్షన్ చేసినప్పుడు, తేలికగా ఈ వ్యాధి ఏర్పడి, ఇమ్యూనిటీ బహుకాలం ఏర్పడవచ్చును. టైఫాయిడ్, కలరా వ్యాధులు రాకుండా ఇచ్చే ఇంజక్షన్లు ఇటువంటి ఇమ్యూనిటీని యిస్తవి. ఆయింజక్షన్లలో ఆయా క్రిములు

దుర్బలములై ఉంటవి. ఈమధ్య క్షయవ్యాధి రాకుండా ప్రభుత్వం వారు బి. సి. జి. వేక్సిన్‌ను జనబాహుళ్యానికి ఇంజక్షను ద్వారా ఇస్తున్నారు. కాల్మెట్, గరిన్, అనే యిద్దరు క్రిమిశాస్త్రజ్ఞులు ఈ వేక్సినును కనిపెట్టేరు. 'వేక్సిను' (vaccine) అంటే క్రిములు దుర్బలస్థితిలో సజీవములుగా ఉన్న లింఫు (LympH). లింఫును గురించి ఇదివరకే చెప్పేను. (టిష్యులలో ఉండే టిష్యూ ఫ్లూయిడ్ లింఫు నాళములలోకి పోయినప్పుడు లింఫు అనేపిలవబడుతుంది ఈ కాల్మెట్ గరిన్ అనే శాస్త్రజ్ఞులు క్షయక్రిమిని దుర్బలంచేసి వేక్సిన్‌గా తయారుచేసేరు. అందుచేత ఆ క్రిమి వేక్సినుకు వారిపేరు పెట్టేరు. మరొకప్పుడు ఆవ్యాధితో బాధపడ్డజంతువుల లింఫును సేకరించి ఇంజక్షన్‌గా ఇచ్చినా ఇమ్యూనిటీ ఏర్పడుతుంది. మశూచికం రాకుండా ఇచ్చేటీకాలు ఇటువంటివి. చర్మంక్రిందనో, రక్తనాళంలోనో, కండలోనో వస్తువును పంపినప్పుడు ఇంజక్షను అంటారు. వ్యాధి నివారణకు ఇలాచేస్తే ఇంజక్షను అనీ, వ్యాధినిరోధకశక్తి కలిగించడానికి చర్మం క్రిందనో, చర్మోపరిభాగములలోనో ఇస్తే (Inoculation) ఇనాక్యులేషనుఅనీఅంటారు. మసూచికానికి ఇచ్చేటీకాలు చర్మోపరిభాగంలోకి ఇస్తారు. ఈటీకాల్లో ఆ క్రిమి లింపుద్వారా శరీరంలోకిపోతుంది. ఈచర్మం క్రిందికో కండలోకో ఇచ్చినప్పుడు రక్తనాళములద్వారా ఆవస్తువు శరీరంలోకి పోతుంది. అప్పుడు ఆవస్తువు ఉధృతమును బట్టి శరీరంలో త్వరగా 'రియాక్షను' వస్తుంది. మసూచికం చాలా తీవ్రమయిన వ్యాధి. చర్మోపరిభాగంలోకి ఇచ్చినప్పుడు లింఫు నాళములలోకిపోయి నెమ్మదిగా రక్తంలోకి శరీరంలోకి చేరుకుంటుంది. లేకపోతే విపరీతంగా జ్వరంవంటి రియాక్షను రావచ్చును. అందుకని అది టీకాలుగా వేస్తారు. ఒక్కొక్కప్పుడువచ్చిన క్రిములతో తయారయిన వేక్సిను యిస్తారు. పూర్వం నెమోనియా రాకుండా ఇటువంటిది యిచ్చేవారు. కొన్ని సమయాల్లో క్రిములనుండి ఉత్పత్తి కాబడిన టాక్సిన్లను ఇమ్యూనిటీ ఉత్పత్తి చేయడానికి ఇస్తారు. డిఫ్తీరియా రాకుండా ఇటువంటి ఇనాక్యులేషన్ ఇస్తారు.


ఈ పైన చెప్పిన విధానాలన్నీకూడా, శరీరంలోనే, రోగనిరోధకములయిన యాంటీబాడీలు (Anti-bodies) అనే వస్తువులను ఉత్పత్తిచేసి, తద్వారా రోగనిరోధకశక్తిని పెంపొందిస్తవి. కొన్ని సందర్భాల్లో ఆ వ్యాధితో బాధపడిన జంతువుల సీరమును ఇనాక్యులేట్ చేస్తారు. (సీరం అంటే రక్తంనుంచి రక్తకణములను వేరుచేయగా మిగిలిన తమరుపంటి ద్రవ్యము). ఒక వ్యాధితో బాధపడిన జంతువు రక్తంలో ఆ వ్యాధికి సంబంధించిన యాంటీబాడీలు ఏర్పడి ఉంటవి. ఆ రక్తంనుంచి తీసిన సీరంలో యివి ఉన్నందున ఆసీరం ఇనాక్యులేట్ చేస్తే, తాత్కాలికంగా వ్యక్తిలో యిమ్యూనిటీ ఏర్పడుతుంది. ఈ పద్ధతిలో వ్యక్తిశరీరం యాంటీబాడీలను సృష్టించి ఇమ్యూనిటీని కల్పించడంలేదు. ఎక్కడో తయారయిన యాంటీబాడీలను ఉపయోగించుకుంటున్నది. వీధిలో దెబ్బ తగిలినప్పుడు త్రుప్పుపట్టిన ఇనపవస్తువులు గాయం చేసినప్పుడు, అందులోఉన్న టెటనస్ స్పోరులు శరీరంలో ప్రవేశించి, టెటనస్ అనే, భయంకరమూ పరమ బాధాకరమూ, ప్రాణహానికరమూ అయినవ్యాధి రాకుండా యాంటీ టెటానిక్ సీరమును డాక్టర్లు ఇస్తారు. ఇల్లా చేసినందున తాత్కాలికమైన ఇమ్యూనిటీ యేర్పడి, శరీరంలో ప్రవేశించిన టెటనస్ క్రిములు సంహరింపబడతవి.

(సశేషం)





రోజల్లా సర్వ పరిశుభ్రత కోసం



ఆకర్షణీయమైన సువాసన, దేహమెత్తని పౌడి—మరే టాయిలెట్ పౌడరులోనూ లేనట్టి—చమట దుర్గంధమును, చర్మవ్యాధులను గలిగించు క్రిములను నిర్మూలించే లోకప్రసిద్ధమైన **జి-11*** విటిని గలిగియున్నప్పటికి గోద్రెజ్ సింథాల్ టాయిలెట్ పౌడరు ఎక్కువ ఖరీదేమీ లేదు.

స్నానానంతరముగాని, క్షౌరానంతరముగాని, గోద్రెజ్ టాయిలెట్ పౌడరును చల్లుకుంటే మీరు చాలా ఉత్సాహముగాను, ఎక్కడికి వెళ్ళినా ఆదరణీయంగాను ఉంటారు.

బిడ్డల మీద చల్లితే చర్మ ఉష్ణమును నిరోధించును.

ఉక్కపోతనుండి చింకరైన శీఘ్ర విముక్తి గలిగించి, చమట వల్ల చర్మము రేగుటను పోగొట్టును. ఇది పసిబిడ్డలకు వరప్రసాదము!




సంపూర్ణ రక్షణకు సింథాల్ తో స్నానము చేసిన పిదప వాడండి.

* "జి-11 ఏమిటి?" అనే ఉచిత సచిత్ర పుస్తకము కోసం గోద్రెజ్, బొంబాయి-12 కు వ్రాయండి.

గోద్రెజ్

సింథాల్

టాయిలెట్ పౌడరు



ఢిల్లీపాల పథకం తాలూకు కేంద్ర పాడి కేంద్రంలో పాలు నిల్వ చేయడానికి నిర్మించిన టాంకులను, ఇటీవల కేంద్ర ఆహార, మంత్రి శ్రీ ఎస్. కె పాటిల్ తిలకించారు ఈ కేంద్రానికి 6వ తేదీన రాష్ట్రపతి ప్రారంభోత్సవం జరిపారు.

న్యూ ఢిల్లీ లేఖ

శ్రీ కృష్ణ

ప్రధాని ప్రతిష్ఠ కోసం సిద్ధాంతాల బలి: యు. పి. రాజకీయాలకు అంతర్జాతీయ పరిణామాలు !

ఇటీవల లోక్ సభలో విదేశ వ్యవహారాలపై జరిగిన చర్చ సందర్భంలో పత్రికలు ప్రధానమంత్రిని విమర్శించాయి భారత భూభాగంమీద చైనీయులు జరిపిన దురాక్రమణవిషయమై ముఖ్యంగా ఈ విమర్శ సాగింది. చైనీయుల దురాక్రమణను "కేవలం వివాదంమాత్రమే" నని అభివర్ణించటంతో ప్రధానమంత్రి ఇదివరకే దుమారాన్ని ఎదుర్కొన్నారు దేశశ్రేయస్సును త్రోసిపుచ్చి శ్రీ నెహ్రూ తమ పట్టుదలను నెగ్గించుకున్నారని మొత్తంమీద అందరికీ అనిపించింది

సమస్యను ముఖాముఖి ఎదుర్కోవాలి. ప్రధానమంత్రి పట్టుదల సైనిక శాఖ బలహీనతను కప్పిపుచ్చుతోంది పంచశీల ఏదో అధికారపత్రమనీ, దానిమీద సంతకాలు చేసినవారు దానికి కట్టుబడి ఉంటారనీ భ్రమపడి, శ్రీ నెహ్రూ ప్రభుత్వం దేశానికి అవసరమైన సైనికశక్తిని సమకూర్చలేదు. సైనికశక్తి కనుక ఉంటే దేశం చైనీయుల దురాక్రమణకు లోనయ్యేదికాదు 1947 ఆగస్టు 15వ తేదీ తరువాత విదేశీయుదండయాత్రనుంచి భారతదేశాన్ని రక్షించుకొనడానికి మూడు మార్గాలు మిగిలాయి. (1) బ్రిటన్‌కు డొమినియన్‌గా ఉండటం (2) ఏదో ఒక సైనిక కూటమిలో చేరటం (3) స్వయంగా సైనికశక్తిని పెంపొందించుకొనడం. దేశరక్షణకు (శ్రీ నెహ్రూ) అనుసరించే విధానం విశిష్టమైనది కాగితాలమీద కుదిరిన ఒప్పందాలపై ఆధారపడటం దీనిలోని ప్రత్యేకత కాని ఒక వంక ఈ ఒప్పందాలమీద సంతకాలు చేస్తున్నప్పటికే, మరోవంక ఇవి (ఒప్పందాలు) భగ్నం అవుతూ ఉంటాయి

తమ తప్పులను బహిరంగంగా అంగీకరించటం మహాత్మాగాంధీ సద్గుణాలలో ఒకటి. (శ్రీ నెహ్రూ), గాంధీజీ సిద్ధాంతాలను అనుసరిస్తున్నామంటారు. పైగా అందరూ కూడా ఆయన మహాత్ముని ఆధ్యాత్మిక వారసుడు అని భావిస్తారు. అయినా (శ్రీ నెహ్రూ) తమ జీవితంలో ఎన్నడూ చేసిన తప్పును ఒప్పుకోలేదు. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత కాలాన్ని తీసుకుంటు, కాశ్మీర్ లో ప్రజాభిప్రాయాన్ని సేకరించటానికి అంగీకరించిగాని లేక కాశ్మీర్ సమస్యను సమితికి తీసుకొని వెళ్ళిగాని, తాము తప్పు చేశామని ఈనాటి వరకు ఆయన ఒప్పుకోలేదు అప్రతిష్ఠపాలైన పంచశీలకు అపజయం కలిగిందని ఆయన అహంకారం ఆయనను అంగీకరించ నివ్వదు.

దేశవ్యవహారాలు తీర్చిదిద్దడానిక పట్టుదల, అహంకారం కాదు కావలసినవి. ఉదాహరణకు (శ్రీ నెహ్రూ) కూడా ఈనాడు నాగపూర్ తీర్మానాన్ని గూర్చి మాట్లాడరు. ప్రభుత్వం, ఆహారధాన్యాల వ్యాపారం సాగించాలన్న నిర్ణయం ఈ తీర్మానంలో ఒక అంశం. గోవానుంచి పోర్చుగీసు వారిని తరిమి వేయడానికి ఆయన అహింసా సిద్ధాంతాన్ని వర్తింపచేసే ప్రయత్నం చేయలేదు.

లాబీవర్గాలు ఇంతకంటే ఘాటైన వ్యాఖ్యలు చేశాయి. శ్రీ సి. బి. గుప్త ను సమర్థించినందుకుగాను, ఉత్తరప్రదేశ్ కు చెందిన తతమ సహచరులే శ్రీ నెహ్రూను బహిరంగంగా ఎదురు తిరిగారు. "మన కాలంలో శాంతి"కోసం ప్రధానమంత్రి సిద్ధాంతాలను బలియిచ్చారని అంటున్నారు. ఓడిపోయిన అభ్యర్థిని రాష్ట్రాలలోగాని, కేంద్రంలోగాని మంత్రిగా నియమించరాదని వెనుక ఆయనే కట్టుబాటు చేశారు. శ్రీ సి. బి. గుప్త ఒక సారికాదు, రెండుసార్లు ఎన్నికలలో పోటీచేసి ఓడిపోయారు, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిని స్వీకరించవలసిందని సూచిస్తూ

ఢిల్లీ లేఖ

ఇప్పుడు శ్రీ నెహ్రూయే ఆయనకు వ్రాశారు.

*　*　*

ఢిల్లీ వ్యవహారం మరీ అధ్వాన్నంగా ఉన్నది. వెనుక వ్రాసినట్లుగా ఢిల్లీ నగర పాలక సంఘంలోని కమ్యూనిస్టుపార్టీ, జన సంఘం, స్వతంత్ర సభ్యులు కాంగ్రెసుకు వ్యతిరేకంగా సమష్టిగా పనిచేసి, మొదటి రెండు సార్లు తమ అభ్యర్థులను నగరపాలక సంఘాధ్యక్ష పదవికి ఎన్నుకున్నారు. చైనీయుల దురాక్రమణ విషయమై కమ్యూనిస్టుల వైఖరికి నిరసనగా, జనసంఘం సభ్యులు, స్వతంత్ర సభ్యులు వారితో తెగతెంపులు చేసుకున్నారు. ఈ అవకాశాన్ని చూచుకొని కాంగ్రెసుపార్టీ కమ్యూనిస్టుల మద్దతుతో, తమ అభ్యర్థిని నగరపాలక సంఘాధ్యక్షుడుగా ఎన్నిక చేయించింది.

నగరపాలక సంఘానికి క్రితంసారి జరిగిన ఎన్నికలలో పలువురు కాంగ్రెసు వాదులు, పార్టీని ఎదిరించి పోటీ చేయటమే కాక, కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఇతర సభ్యులతో పొత్తు కుదుర్చుకున్నారు కూడాను. చైనా వ్యవహారం అనంతరం ఈ పెద్దమనుష్యులు కమ్యూనిస్టులతో కలవడానికి నిరాకరించారు. ఉన్నతాదర్శాలుకల కాంగ్రెసువాదులు, కొందరు స్వతంత్ర సభ్యులను మళ్ళీ కాంగ్రెసుపార్టీలో చేర్పించి, నగరపాలక సంఘంలో అత్యధిక సంఖ్యాబలంకల పార్టీగా తమ పార్టీని రూపొందించుకున్నారు. స్వతంత్ర సభ్యులకు సంబంధించినంతవరకు ఏ సిద్ధాంతానికీ కట్టుబడి ఉండకపోవటమే వారిలోఉన్న సద్గుణం. అందుచేత వారు కమ్యూనిస్టులతోనైనా చేరవచ్చు, లేక జనసంఘంతోనైనా చేరవచ్చు. అయినా కాంగ్రెసుకే ఏ సిద్ధాంతాలు పట్టకపోయినప్పుడు స్వతంత్ర సభ్యులను నిందించి ప్రయోజనం ఏమిటి?

*　*　*

ఢిల్లీకి సంబంధించిన మరొక ఉదంతం కూడా ఇక్కడ ప్రస్తావిస్తున్నాను. చౌదరీ బ్రహ్మప్రకాష్ పార్లమెంటు సభ్యుడుగా ఉన్నారు. ఢిల్లీ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షపదవినికూడా ఆయన చేజిక్కించుకున్నారు. కాంగ్రెసు నిబంధనలు ఇందుకు అనుమతించవు. శ్రీ బ్రహ్మప్రకాష్ ఇటీవల అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిని కలుసుకున్నారని ప్రతికా వార్తలు తెల్పుతున్నాయి. ఏక కాలంలో జోడు గుఱ్ఱాలపై స్వారీచేస్తున్న శ్రీ బ్రహ్మప్రకాష్ అసాధారణ వ్యక్తిగా చెలామణీ అవుతున్నారు.

ఢిల్లీ రాష్ట్రానికి స్వపరిపాలన ఏర్పాటు కావాలని శ్రీ బ్రహ్మప్రకాష్ మళ్లీ ఉద్యమం ప్రారంభించారు. ఐదు సంవత్సరాల క్రితం ఢిల్లీలో స్వపరిపాలన ఏర్పాటై ఛిన్నాభిన్నం అయిపోయింది. ఇప్పుడు మళ్లీ ఈ ఉద్యమం ప్రారంభమైంది. చౌదరీ సాహెబ్ ప్రభుత్వం బీదప్రజానీకం పన్నుల రూపంలో చెల్లించిన ధనం కోట్లాదిగా కాకపోయినా లక్షలాదిగా మురుగు కాలువలో దిమ్మరించింది. ఈవిషయమై ఇప్పటికైనా ఒక న్యాయమూర్తిచేత విచారణ జరిపిస్తే ప్రయోజనం ఉండకపోదు. ఆనాటి స్వపరిపాలనవల్ల ఏర్పడిన కల్లోలమే ఈనాటికీ కొనసాగుతోంది. మురికివాడలు అట్లాగేనిలిచి ఉండటానికి కారణం రాజకీయవాదులే. లంచగొండితనానికి, అవినీతికిబాధ్యత యావత్తు వారిదే.

ఈనాడు ఉన్న పరిస్థితులనుబట్టి, ఢిల్లీ రాష్ట్రంలో మళ్లీ స్వపరిపాలనను ప్రవేశపెట్టడానికి కాంగ్రెసు అధిష్ఠానవర్గం సభ్యులు ఎవ్వరూ సుముఖంగా లేరు. అయితే ఒక్క విషయాన్ని మాత్రం విస్మరించరాదు. కాంగ్రెసు పార్టీ శ్రీ నెహ్రూ ఆడుకునే చదరంగంబోర్డు వంటిది. అధిష్ఠానవర్గం సభ్యులందరు పావులవంటివారు. శ్రీ నెహ్రూ కోరితే ఆసభ్యులెవరూ కాదనలేరు. ఇందుకు రెండు ఉదాహరణలు ఇస్తాను.

గత వేసవిలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం అసంతృప్తికరంగా ఉన్న సరిహద్దు ప్రాంతం పరిస్థితినిగూర్చి చర్చించింది. కొన్ని పార్టీలు సాగిస్తున్న భారత వ్యతిరేక కార్యక్రమాలను నివారించేందుకుగాను కేంద్రప్రభుత్వం కట్టుదిట్టమైన శాసనం చెయ్యాలని సమావేశం ఏకగ్రీవంగా సిఫార్సు చేసింది.

సరిహద్దులలో జరుగుతున్న భారత వ్యతిరేక ప్రచార కార్యక్రమాలను స్టేట్స్‌మన్ పత్రిక బయటపెట్టింది. వీటినిగూర్చిపార్లమెంటులో ప్రస్తావన వచ్చింది. ప్రధానమంత్రి ఈవార్తలను ఖండించకపోగా, భారత వ్యతిరేక ప్రకటనలు చేశారని ఆరోపిస్తూ, ముగ్గురు కమ్యూనిస్టుల పేర్లుసైతం వెల్లడించారు. అయినా ఈసందర్భంలో ఏ శాసనం తయారుకాలేదు. కారణం ప్రధానమంత్రికి ఇష్టంలేకపోవటమే,

రెండవ ఉదాహరణ: ఉత్తర ప్రదేశ్ ముఖ్య మంత్రిగా శ్రీ సి. బి. గుప్తను ఎన్నిక చేయించేందుకు దేశీయాంగ మంత్రి పండిత పంత్ హుటాహుటిగా లక్నోకు బయలుదేరి వెళ్ళారు. శ్రీ గుప్త ఓటమివల్ల అంతర్జాతీయ దుష్పరిణామాలు కలుగుతాయని వారు ఆపని చేశారు. కనుక ఇక మీదట భారతీయ ఓటర్లు తమదేశ సంక్షేమం కంటే అంతర్జాతీయ పరిణామాలకే అధిక ప్రాముఖ్యం ఇవ్వాలి. శ్రీ నెహ్రూ అహంకారానికి ఇది మరొక తార్కాణం. ముఖ్య మంత్రిపదవికి శ్రీ గుప్త పేరును శ్రీ నెహ్రూ సూచించారు. కాబట్టి ఉత్తర ప్రదేశ్ శాసనసభ్యులు ఆయన ఆజ్ఞను పాటించవలసిందే. అంతర్జాతీయతావాదం విమర్శకుల నోళ్ళు మూయించింది. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ గుప్త ఎన్నికైనా లేక శ్రీ బద్రీప్రసాద్ ఎన్నికైనా ఐక్యరాజ్యసమితికి ఏమీ పట్టదు. శ్రీ నెహ్రూ జారీచేసిన తాఖీదును ఆయన స్వరాష్ట్రంలోని సొంత పార్టీ సభ్యులే గౌరవించలేదనే విషయం ఢిల్లీలో ఉన్న ప్రతి విదేశీ రాయబారి కార్యాలయానికి, వాటిద్వారా ఆయాదేశాల ప్రభుత్వాలకు తెలిసిపోయింది. పండిత పంత్ పలుకుబడితో శ్రీ గుప్త ఎన్నిక అయినారని కూడా ప్రతి విదేశీ ప్రభుత్వానికి తెలుస్తుంది. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిని శ్రీ నెహ్రూ నియమించటం ప్రజాస్వామ్యాన్ని పట్టపగలు హత్య చేయడమని ఇక్కడ అందరికీ తెలుసు.

★



నిష్కృతి

ఉన్న బలాన్నంతటినీ ఉపయోగించి 'బ్రేక్' వేసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. లాయర్ రఘునాథ్ కారు కుర్రవాడిని ఒక్కసారి ఎగురగొట్టి 'బ్రేక్' ఫలితంగా దారికి అడ్డంగా తిరిగి పోయింది. క్లబ్బుకు బయలుదేరినప్పటి హుషారు మాయమై రఘునాథ్ ముఖం ఒక్కసారి భయాందోళిత మైంది.

మృత్యుముఖాన పడుతూ కుర్రవాడరచిన ఆర్తయానకమైన అరుపు అప్పటికప్పుడే చుట్టుప్రక్కల జనాన్ని ఆ ఘోరదృశ్యం వద్దకు రప్పించింది. 'టెన్నిస్' ఆడుతున్న 'క్లబ్ మెంబర్స్' కూడా ఆట ఆపి త్వరత్వరగా అక్కడికొచ్చేరు. కుర్రవాడి బట్టలు బలవంతంగా చిరిగేయి. పైనుండి కాళ్ళదాకా అంతా గాయమయమైంది. [illegible] కంటే ఎక్కువ వుండవు. మూగిన జనం 'క్లబ్' పెద్దలకు దారిచ్చేరు. కుర్రవాడు కొలమావపడి కొట్టుకుంటున్నాడు.

'టెన్నిస్ డ్రెస్' లో ఉన్న డాక్టర్ వేణు వెంటనే కుర్రవాడి కాళ్ళను కొక్క చూచి "ఫ్రాక్చర్" ఏనట్టుంది రఘునాథ్. వెంటనే కె. జి. హెచ్ కి తీసుకువెళ్ళండి' అని చెప్పేరు. కుర్రవాడిని ఇద్దరు వ్యక్తులు కారులోకి ఎక్కించేరు. అచేతనంగా నిలబడివున్న రఘునాథ్‌ను కారులో ఎక్కమని డాక్టర్ వేణు ప్రేరింపుచుంటూ కూర్చున్నారు.

కింగ్ జార్జి హాస్పిటల్ లో 'ఎమర్జెన్సీ స్టాఫ్' సహాయంతో వేణు ఆపరేషన్ పూర్తిచేసి బయటకువచ్చేరు.

"థాంక్యూ వెరీమచ్ డాక్టర్" రఘునాథ్ ఇంకా కోలు కోలేదు.

"డబ్బుల్ రైట్" నర్సును కొంచెం జాగ్రత్తగా చూడమని చెప్పండి. మరేం భయంలేదు. "ఇంతకూ ఎవరీ అబ్బాయసలు?'

'ఆ విషయంకి ఇంతవరకు మర్చిపోయాను డాక్టర్. క్లబ్ వద్దంటే తెలుస్తుంది.'

కారు తిరిగి క్లబ్‌కు వచ్చింది. అక్కడి సమిూడివ జనం ప్రమాదం గురించి ఇంకా రకరకాలుగా చెప్పుకుంటున్నారు. కారు దిగుతూ అక్కడవున్న జనాన్ని ప్రశ్నించేరు రఘునాథ్ "ఆ అబ్బాయి ఎవరికి తాలూకు?"

ఆ ప్రశ్నతో అందరూ ఒకరిముఖం మరొకరు చూసుకున్నారు.

'ఈ చుట్టుపక్కల ఎప్పుడూ చూసిన ముఖం కాదండీ" ఎవరో అన్నారు గుంపులో.

'పేపర్ వాళ్ళకి రిపోర్టు ఇస్తాను' వేణు సలహా ఇచ్చాడు.

"థాంక్ యూ డాక్టర్! అనవసరంగా గొడవను కొనితెచ్చుకోవడం అవుతుంది" రఘునాథ్ అర్థాంతరం చెప్పేరు.

'సరే మీ యిష్టం [illegible]' అంటూ డాక్టర్ వేణు టెన్నిస్ [illegible].

కారు [illegible] కాగితం దొరికింది.

"అబ్బాయి [illegible] మూడు వర్ణ."

[illegible] కుర్రవాడి జేబులోంచి జారిన 'హాండ్ బ్యాగ్' [illegible] అందించింది. ఆత్రంగా దానిని అందుకుని పరిశీలించేరు రఘునాథ్. అటువైపు ఉన్న "ఫోటో"ను చూచి నిర్ఘాంతపోయేరు. కె. రాజారాం, బి. ఏ. ఏజెంట్, -బ్యాంక్ కాలనీ, అని చదువుకున్నారు. ఆ వెనుక భాగంలో అక్కడక్కడ కె. మోహన్ పోర్టుఫాం

అన్న చిన్నపిల్లది పంక్తికాలు కనబడాయి.

వెంటనే 'ట్రంక్ కాల్' చేశాడు రఘునాథ్.

వినగా మాట్లాడుతున్నది తెలియగానే ఆశ్చర్యపోయేడు రాజారావ్. 'రాజా విశదంగా చెప్పడానికి వీలులేదు. వెంటనే బయలుదేరివచ్చేయ్. టాక్సీయాక్సిడెంటులో నీకొడుకు మోహన్‌కు సీరియస్ గా ఉంది. నీకు ఇబ్బంది కలుగచేసినందుకు క్షమించు'

* * *

రాత్రి పదిగంటలకు రఘునాథ్ ఇంటి ముందు టాక్సీ ఆగింది. రాజారావ్ దిగి పర్స్ తీశాడు. బయటకువచ్చిన రఘునాథ్ అతని చేతులుపట్టుకున్నాడు.

'వద్దురా రాజా! ప్లీజ్, నన్ను ఇవ్వనియ్యి' అంటూ టాక్సీవాడికి అయినడబ్బు ఇచ్చేడు...

'ఇంత ఘోరంగా నిన్ను కలుసుకోవలసినరోజు వస్తుందని కలలోకూడా అనుకోలేదు రాజా. నీకొడుకు మోహన్ నాకారు క్రిందపడ్డాడు. ఎంత ప్రయత్నించినా తప్పించలేక పోయాను. నన్ను క్షమించురాజా. ప్రస్తుతం కె. జి. లో ఉన్నాడు'

వై. వి. రామారావు

టెలిఫోన్ గణగణమ్రోగింది. రఘునాథ్ అంతా విని, 'మోహన్‌కి రక్తం తక్కువైందిట రాజా. ట్రాన్స్‌ఫ్యూషన్ ఇంతవరకూ చెయ్యనందుకు వాళ్ళ 'ఛీఫ్' తిడుతున్నారని నర్స్ చెప్పింది. పోదాంరా'

ఇద్దరూ కారునుండి దిగేటప్పటికి డాక్టర్స్ అంతా సిద్ధంగా ఉన్నారు. ఇంతలో నర్స్ వచ్చి చెప్పింది. రక్తంస్టోరులో తక్కువ వుండట లాయర్ గరూ అందుచేత ఆలస్యమైంది. ఇప్పుడు 'రక్తాన్ని ఇచ్చేవారు ఒకరు కావాలి' 'ఇక ఆలస్యం దేనికి నా రక్తం తీసుకోండి' రాజారావ్ వెంటనే చెప్పేడు. రఘునాథ్ విషణ్ణంగా రాజారావ్ ముఖంలోకి చూచేడు.

రాజారావ్ రక్తాన్ని పరీక్షచేసిన డాక్టర్ పెదిమ విరిచేడు. 'వాట్' ఇతను అబ్బాయి తండ్రి డాక్టర్' రఘునాథ్ అన్నాడు. 'ఐనా బ్లడ్ ఒకటే కావలసిన అవుసరం లేదు' డాక్టర్ సమాధానమిచ్చేడు. రాజారావ్ ముఖం ఎర్రబడింది.


ఐతే నారక్తాన్ని పరీక్ష చెయ్యండి రఘునాథ్ నిస్పృహతో అన్నాడు. అతని రక్తాన్ని పరీక్షచేసి డాక్టర్ 'ఓకే' అన్నాడు. ఎంతో త్యాగం చేస్తున్నట్లనిపించింది రఘునాథ్‌కు.

రక్తం మోహన్ శరీరంలోకి ఎక్కించబడింది. నీరసించిన రఘునాథ్‌ను రాజారావు నిర్లిప్తంగా చూచేడు. ఒంటిగంటకు ఇద్దరూ తిరిగి వెళ్ళేరు. రాజారావ్ వీలైనంతవరకూ మౌనం వహించడం రఘునాథ్ గ్రహించలేకపోయేడు.

తెల్లవారుతూనే రాజారావ్ ప్రయాణానికి సిద్ధమయ్యేడు. 'అదేమిటి రాజా! ఇంకా మోహన్‌కు అంతసీరియస్ గా వుంటే వెళ్లిపోతానంటావేమిటి?' అర్థంకాక అడిగేడు రఘునాథ్.

'ఏమో రఘూ! ఇక్కడ వుండడానికి మనస్కరించలేదు. నువ్వు ఉన్నావుగా, వాడి సంగతి అంతా చూస్తావని నమ్ముతాను. బాగుపడేవరకూ ఉత్తరాలు వ్రాస్తూండు. మరేమీ అనుకోకు. క్షమించినన్నిలా వదిలెయ్'.

రాజారావు బాధ అర్థం చేసుకోలేకపోయేడు రఘు. బరువుగా రైలెక్కేడు రాజారావ్.



నిప్పుకోడి

రెండు రోజుల తర్వాత వచ్చిన పోస్టును చూసుకుంటూండగా రాజారావ్ దగ్గరనుండి వచ్చిన ఈ ఉత్తరం కనబడింది రఘునాథ్ కు. ఆతృతగా విప్పిచూసేడు. అంతపెద్ద లేఖ ఇంతవరకు ఎప్పుడు రఘునాథ్ కు రాలేదు.

సముద్రపు ఘోష గంభీరంగా వినబడు తోంది. గాలికి కాగితాలు రెపరెప కొట్టు కుంటున్నాయి. ఆ రెండు ధ్వనులూ తప్పితే ఆ వాతావరణం కఠోరమైన నిశ్శబ్దతలో మునిగివుంది. మధ్యమధ్య దూరంగా కుక్కల అరుపులు వినబడుతున్నాయి. వాలుకుర్చీలో కూర్చుని ఈ ఉత్తరం మడతలు విప్పేడు.

'డియర్ రఘూ

ఈ ఉత్తరాన్ని రైల్లోనే ప్రారంభిం చేను. రేపట్లో పోస్టు చేస్తాను. ఇంత విపరీ తంగా నేను బయలేరిపోడం నీకు కష్టం కలి గించి వుండవచ్చు. కాని అంతకుమించిన మనఃక్లేశం అక్కడ నేను అనుభవించాను. కారణం...చదువుకో.

పన్నెండు సంవత్సరాలనుండి సంబంధం లేకుండావున్న మనల్ని విధి ఈవిధంగా కలి పింది అంటే అది ఎంత బలవత్తరమైనదో తెలియకపోదు. మన జీవిత దృక్పథాలు వేరు అని మనం చదువుకున్న రోజుల్లోనే గ్రహిం చాం. ఐనా కలిసిమెలిసి ఉండగలిగేం. ఆ సమన్వయం భవిష్యంలో ఒక గొప్పసంఘట నకు కారకమౌతుందని ఎవడికి తెలుసు?

జ్ఞానం వచ్చినప్పటినుండీ మోహన్ బాధ అనేది ఎరుగడు. వాడు తన జీవితమంతా అలాగే గడపాలని కోరాను. ఐతే వాడి వయసుకంటే వాడు ఎప్పుడూ తెలివిగానే ప్రవర్తించేవాడు. ప్రతి చిన్న విషయాన్ని అతినిశితంగా అర్థం చేసుకునే వాడు. అంత 'సెన్సిటివ్'గా ఉండడమే వాడు ఈ స్థితికి రావడానికి కారణమైంది. మరికొంచెం జాగ్రత్త తీసుకొని ఉంటే వాడు బాగుపడి ఉండే వాడేమోనని ఇప్పుడు బాధపడు తున్నాను. కాని వాడు నా సమక్షంలో ఉన్నంతకాలం నేనెప్పుడూ అంత ఉదా త్తంగా ఊహించలేకపోయే వాణ్ణి. కారణం ...విధి.

ఒక రోజున బడినుండి వస్తూనే మోహన్ నా భార్యను అడిగేడు 'అమ్మా నువ్వెవరు' అని. ఆ ప్రశ్నకు ఎవరైనా ఆశ్చర్యపోతారు, నవ్వుతారు కూడా. ఇంతవరకూ ఏ పిల్లవాడూ తన తల్లిని ఈ ప్రశ్న వేసిఉండడనుకుంటాను. ఆఫీసుగదిలోనుండి వింటున్న నాకే నవ్వు వచ్చింది.

'అదేమిటి బాబూ నేను నీ అమ్మని' ముద్దుగా జవాబు చెప్పింది నా భార్య. నా కళ్లు అకారణంగా చెమర్చాయి.

'మరి నాన్నో' మళ్లీ ప్రశ్నించేశా.

'నాన్న అంటే నాన్నగారే. ఆఫీసులో ఉన్నారుగా' అని చెప్పింది.

అందుచేతనే వాణ్ణి 'సెన్సిటివ్' అన్నాను. తప్పు కాదని నీకే తెలుస్తుంది.

ఆటలలోనూ చదువులోనూ ఎప్పుడూ ప్రథముడుగా వచ్చేవాడు. గెంతుకుంటూ బహుమతులను తీసుకువచ్చి చూపిస్తుంటే ఏ తండ్రికి ఆనందంగా ఉండదు? కాని చదువుకునే రోజుల్లో నువ్వు నన్ననే వాడివిగా 'రాజా నువ్వు బహు మందుడివోయ్' అని. అప్పుడు నీ మాటలను అక్షరాలా నిజమనిపించేవాణ్ణి. నా భార్య సంతోషానికి మాత్రం అవధులుండేవి కావు.

వాడు నాకెంతో గౌరవం తీసుకు వచ్చేడు. బజార్లో నా వెంట వాడు నడవడం నాకే గర్వకారణంగా ఉండేది. వాడు ఆర్జించిన కీర్తి నువ్వు కూడా ఆర్జించి ఉండవంటే ఆశ్చర్యం లేదు.

'మీ అబ్బాయి బాబూ! చురుకైన వాడు వృద్ధిలోకి వస్తాడు' అని ఉపాధ్యాయులు సాదరంగా వాడివైపు చూచేవారు. వాడు వినయంగా నమస్కరించేవాడు. అప్పుడప్పుడు వాడిబడిలో బహుమతు లివ్వడానికి నన్ను ఆహ్వానించేవారు. మోహన్ నావద్ద బహుమతులు పుచ్చుకుంటూండగా ఉపాధ్యాయులు కూడా చప్పట్లు కొట్టేవారు.

వక్తృత్వపు పోటీలలో కూడా ఎప్పుడూ ప్రథముడే. పాఠశాల వార్షికోత్సవంరోజున వాడు మాట్లాడుతూంటే నువ్వు జ్ఞప్తికొచ్చేవు. వేదికమీదకు వచ్చేసరికి ఉత్సాహంతో ఊగిపోయేవాడు. శ్రోతలను ఊపివేసేవాడు.

'నాన్నగారూ! మా స్కూలు పార్లమెంటుకి నేను ప్రధానమంత్రి నయ్యానండీ' అని వాడు చెప్పిన రోజున నువ్వు జ్ఞాపకానికొచ్చేవు! కాలేజిలో చదివేరోజుల్లో అంటూండే వాడివిగా 'ఏనాడో ఒకనాడు మంత్రినయితీరతాను రాజా' అని. అంత సమర్థుడివి ఈ నాటివరకూ మంత్రిపదవిపొందకుండా ఉండడం చాలా ఆశ్చర్యకరమైన విషయమే...

వాడికి 'మెరిట్ స్కాలర్ షిప్' వచ్చినట్టు హెడ్మాష్టరు స్వయంగాచెప్పి ఆనందం వెలిబుచ్చేరు. నాటి సాయంత్రం ఆటల నుండి వస్తూనే అడిగేడు.

'నాన్నగారూ మనం డబ్బుగలవాళ్ళం కదండీ' అని. 'అవును బాబూ' అన్నాను నేను.

'మరి స్కాలర్ షిప్ డబ్బున్నవాళ్ళ కెందుకండీ' నేటిమంత్రుల నడుగవలసిన ప్రశ్న కదూ.

'అందరిలోనూ ఫస్టు వచ్చినందుకు అది బహుమతి బాబూ' అని దాని అర్థం చెప్పేను.

'ఐతే దానిని నేను తీసుకుని నాతో చదివే ఒక బీదఅబ్బాయికి ఇచ్చేస్తానండి నాన్నగారూ'. వాడి దాతృత్వాన్ని మనసులో అభినందించకుండా ఉండలేకపోయేను.

అటువంటివాడు ప్రస్తుతం ఒకదొంగ, దేశద్రిమ్మరి, అబద్ధాలకోరు. విచిత్రంగా ఉంది కదూ నీకు!"

రఘునాథ్ తన కళ్ళను తనే నమ్మలేక పోయాడు. ఒక్కమారు ఈ ప్రపంచంలోకి వచ్చిపడ్డాడు. తాను ఇంతవరకూ చదివినది ఉత్తరం అని తెలుసుకున్నాడు. రాత్రి పన్నెండు గంటలు వినబడ్డాయి.


"అబ్బ! ఇంతవరకూ ఏం చదువుతారండీ, ఇంక పడుకోండి" అంటూ శ్రీమతి వచ్చి నిద్ర సంగతి జ్ఞప్తికి తెచ్చింది.

మర్నాటికి సివిల్ కేసు వాయిదా ఒకటీ క్రిమినల్ కేసూ రెండూ వున్నాయి. డైరీని తిరగవేసి చూసుకున్నాడు. 'అన్నీ సిద్ధముగానే వున్నాయి. రేపు వుదయం చూసుకుంటే చాలు' అనుకున్నాడు. ఉత్తరాన్ని డ్రాయరు సొరుగులో పెట్టి తాళంవేసి పడక గదిని ప్రవేశించాడు రఘునాథ్.

మరునాడు వుదయం లేచి కేసులకు కావలసిన విషయాలు చూసుకున్నాడు. అవతల గుమాస్తా సాక్షులను ఆయత్తపరుస్తున్నాడు. స్నానాదికాలు పూర్తిచేశాడు. శ్రీమతివచ్చి తలకు నూనెరాసి దువ్వింది. భోజనం చేసి కారులో కూర్చునేటప్పటికి పది కొట్టింది.

కోర్టు పని పూర్తి అయ్యేసరికి అయిదు దాటింది. తిన్నగా కె. జి. హాస్పిటల్ కు నడిపేడు కారును. మోహన్ బెడ్ వద్దకు వెళ్ళేటప్పటికి నర్సు వచ్చింది. "కొద్దిగా టెంపరేచర్ వచ్చిందండీ. ఇంజక్షన్ యిచ్చేరు డాక్టర్" అని చెప్పింది. బయటకు వస్తుంటే నర్సు నెమ్మదిగా పిల్చింది, "లాయర్ గారూ ఒక్కమారిలా రండి." డ్రెస్సింగ్ రూమ్ కి నర్సును అనుసరించేడు రఘునాథ్. డ్రాయరు సొరుగులోనుంచి తీసిన బంగారు గొలుసు ఇస్తూ "అబ్బాయి జేబులో దొరికిందండి" అని చెప్పింది. పది రూపాయలు పారితోషికం ఇచ్చి జేబులో వేసుకున్నాడు గొలుసును...అటువంటివాడు ప్రస్తుతంఒక దొంగ, దేశద్రిమ్మరి, అబద్ధాలకోరు..., రాజారావు వ్రాసిన విషయం జ్ఞప్తికి వచ్చింది. మనసు వికలమై పోయింది. గబగబా అడుగులు వేసి కారును సమీపించేడు. కారు సెంచురీక్లబ్ కు దారి తీసింది.


యాంత్రికంగా ఆటలాడి అన్నిటిలోనూ ఓడిపోయాడు. ఉల్లాసంగా గడప వలసిన కాలాన్ని అతి భారంగా గడిపి ఎనిమిదిన్నరకి ఇంటికి చేరాడు. వేడినీటి స్నానం తదుపరి భోజనం పూర్తి చేసి మేడమీదికి వెళ్ళేటప్పటికి పదిగంటలు దాటింది. జిడజిడ వాన



సాటిలేని శ్రేష్ఠతకు అద్భుతమైన పనితనమునకు రెండు దివ్యమైన

నేషనల్ ఎకో మోడలులు!

ఇవిగో, మీరు రేడియో ప్రసారములను విని ఆనందించుటకు చక్కగా పనిచేసే, అత్యంత శ్రేష్ఠమైన రెండు నేషనల్-ఎకో మోడలులు! అవి 'మాన్‌సూనైజ్' చేయబడినవి మరియు వాటితో <u>ఒక సంవత్సరము గ్యారంటీ</u> యివ్వబడుతుంది. మీ దగ్గరలోనున్న నేషనల్ ఎకో వ్యాపారిని వాటిని పెట్టమని నేడే వినండి!




మోడలు 717:
యు-717: 8 విధములుగా పనిచేసే 5 వాల్వులు, 3 బ్యాండులు. బి-717: 8 విధములుగా పనిచేసే 4 వాల్వులు, 3 బ్యాండులు. డ్రై బ్యాటరీ సెట్. అందమైన క్యాబినెట్.

రు. 250.00
పన్నులు అదనము

మా అధికారము పొందిన నేషనల్-ఎకో డీలరుల వద్దనే కొనండి.

మోడలు ఎ-744:
9 విధములుగా పనిచేసే 8 వాల్వులు, 4 బ్యాండులు. పియానో-కీ బ్యాండ్ సెలెక్షన్. అందమైన క్యాబినెట్.

రు. 415.00
పన్నులు అదనము



నేషనల్-ఎకో రేడియోలు శ్రేష్ఠమైనవి — అవి మాన్‌సూనైజ్ చేయబడినవి

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి • కలకత్తా • పాట్నా • మద్రాసు • బెంగుళూరు • ఢిల్లీ • సికిందరాబాదు

చినది ప్రారంభమైంది. ఉత్తరం తీసి కుర్చీలో వ్రాలేను.

'వాడు అలా ఒక్కమారు మారడం నాకే ఆశ్చర్యాన్ని కలిగించింది. కారణాలెన్నో ఉన్నాయి. కాని అసలు కారణం నేను ముందు వ్రాసినట్టు వాడిది అతిసున్నితమైన మనస్తత్వం కావడం.

ఇంటర్మీడియేటులో స్నేహితుల మయినా మన ఇద్దరి దృక్పథాలు వేరని గ్రహించాం. అయినా మన స్నేహం కొనసాగడానికి కారణం నాలో వుండే "సర్దుకుపోయే" శక్తి అంటే ఈనాడు నువ్వు నమ్ముతావు.

అప్పుడు నువ్వు ఆశావాదివి. ప్రపంచమంతా నిన్ను ఆహ్వానిస్తున్నట్లు ఉత్సాహంగా పనిచేసుకు పోయేవాడివి. మరి నేను నీ దృష్టిలో అప్పుడొక 'గాంగళీ'ని. బ్రతుకంటే బాధ్యతాయుతమైనదన్న భావాలు ఆనాడే నాలో నాటుకున్నాయి. అటువంటి ఊహాలు నీకపుడు ఛాందసంగా కన్పించేవి. మన స్నేహితుల వద్ద నన్ను విమర్శించినా పట్టించుకునేవాణ్ని కాదు.

స్వాతంత్ర్యం అంటే నాడు నువ్వెంత ఉవ్విళ్ళూరేవాడివో నేనంత నిర్లిప్తంగా ఉండేవాణ్ణి. నాటి నా నిర్లిప్తస్థితికీ, నేటి మనదేశపరిస్థితికీ ఎంతో దూరం నాకు కనబడటంలేదంటే తప్పులేదేమో. కాలపరిస్థితులు నీవంటి ఆశావాదులకు అవకాశాలు కల్పించేయి. వానిని వినియోగించుకొని కొందరు పురోగమించేరు.

అప్పుడు స్టేజిమీద నువ్వు స్వాతంత్ర్యం గురించి భాషిస్తూంటే అందరూ ఆనందోద్రేకాలతో వినేవారు. సత్యాగ్రహాన్ని ప్రోత్సహిస్తూ నువ్వు మాట్లాడుతూంటే అందరూ జేజేలుకొట్టేవారు. నీలోని ఉత్సాహాన్ని చూచి నేను సంతోషపడినది తాత్కాలికంగామాత్రమే. అప్పుడే నువ్వన్నావు 'రాజా! నువ్వుబహుముండుడివోయ్' అని. నాకు నిన్ను చూచిన ప్రతివాడూ నీకుఉజ్జ్వలమైనభవిష్యత్తు ఉందని చెప్పేవాడు. నువ్వు ఎన్నికలలో పోటీచేసినపుడు ప్రచారం చేసేవాణ్ని కానుగాని నాఓటుమాత్రం నీకు వేసి వచ్చేవాణ్ని.

చదువులో నన్ను అధిగమించలేకపోయినందుకు నువ్వు కొద్దిగా కించపడుతూండేవాడివి. కాని నేనప్పుడు 'బట్టీదాసు'ని. 'రాజులాగ చదివితే ఈపాటికి గోల్డుమెడలు కొట్టిపారేద్దును'అని సగర్వంగా నువ్వు ప్రకటించినరోజులు లేకపోలేదు. అవి మాటలుగానే ఉండిపోయేయి...

బి. ఏ. లో ప్రవేశించి స్నేహితులుగా మిగిలినది మనసమూహంలో మనం ఇద్దరం మాత్రమే. రామారావుపేటలో మనలాడ్జి, మనలాడ్జి కెదురుగా కరివేపాకు చెట్టు గల

నిప్పుకోడి

ఇల్లు. అన్నీ ఇప్పటికీకూడా నాకళ్ళకు కట్టినట్టున్నాయి. ఆ కరివేపాకుచెట్టు గల ఇంటి కిటికీ నీకు జ్ఞాపకముండే ఉంటుంది.

ఆ ఇంట్లో ఇద్దరేఇద్దరు వ్యక్తులుంటూండే వాళ్ళు. సువీసంగతి మర్చిపోలేవు. వాళ్లు మేనత్తా మేనకోడళ్లని ఆలాడ్జిలోని మనకందరకూ తెలిసినదే. ఇద్దరూ వితంతువులే కదూ. మేనకోడలు నాటిరోజుల్లో ధైర్యం చేసి కాలేజిలో ప్రవేశించింది. మనం బియ్యే ఫైనలులో ఉన్నపుడామె ఇంటరు మొదటి ఏడు చదివిందికదూ.

కాలేజిలో నీ ఉపన్యాసాల నామె చాలా ఉత్సాహంగావినేది. ఉపన్యసిస్తూ మధ్యమధ్య నువ్వుకూడా ఆమెను చూస్తూండేవాడివి. ఇదంతా నేను గమనిస్తూండేవాణ్ని. ఇంటికివచ్చినతరువాత ఆకిటికీవద్ద ఎల్లప్పుడూ ఆమెముఖం తారట్లాడుతూండేది. నువ్వు తలదువ్వుకునే నెపంతో, కాగితాలు పారవేసే నెపంతో వీలైనన్నిసార్లు మనకిటికీవద్దకు వెళ్ళి ఆమెను చూస్తూండేవాడివి. అంతముందుడిని ఇన్నివిషయాలెలా గమనించానో అని నీకు ఆశ్చర్యంగావుందికదూ. ఇంకా ఆశ్చర్యపోతావు ముందు ముందు!

ఇంతలో శ్రీమతివచ్చి రఘునాథ్ కు ఓవల్టీన్ అందించింది. త్రాగేసి కప్పు తిరిగి ఇచ్చేసాడు, రాత్రి పదకొండు గంటల సమయం. రఘునాథ్ గంభీరంగా ఉన్నపుడు మాట్లాడించడమంటే ఆమెకుభయం.

"1947 ఆగస్టు పదిహేనవతారీకున మన దేశానికి స్వాతంత్ర్యం ఇవ్వదలచినట్లు ఆట్లీ ప్రభుత్వం ప్రకటించినరోజులవి. నీతపస్సు ఫలించినట్లు ఆనందంపొందేవు. 'స్టూడెంట్ గా వుండి స్వాతంత్ర్యం సంపాదించేం. ముందు ముందు మంత్రినయి దేశాన్ని వన్నెకెక్కిస్తాను' అని మీసంమీద చెయ్యివేసి చెప్పావు.

సరిగా ఆనాడే అర్ధరాత్రి నాకు తెలివి వచ్చింది. నువ్వు నీ మంచంమీదలేవు. అవ

ఉపాధ్యాయుని భార్య:- ఏమండీ! కుంపటి అంటించుకోడానికి చిత్తుకాగితాలు అయిపోయాయండీ!

భర్త:- అయితే ఉండు, ఇవాళే పిల్లలకు పరీక్షపెడ్తా.

జి. ఎల్. ఎన్. శాస్త్రి (బందరు)

తలకువెళ్ళి ఉంటావనుకున్నాను. పదినిముషాలు, అరగంట దాటినా నువ్వు తిరిగి రాకపోవడం నాకు విచిత్రంగా కనబడింది. ఏమీ అర్థంకాక కిటికీవద్ద నిల్చున్నాను. ఎదురుగా వున్న ఇంటి తలుపు చప్పుడైంది. ఆ మసక చీకటిలో నువ్వు బయటకు రావడం, ఆమె తలుపు వేసుకోడం చూసేను. నిర్ఘాంతపోను. ఇంకా క్లిష్టమైన విషయాల నర్థంచేసుకోవలసి ఉంది.

ఎన్నాళ్ళనుండి 'అది' జరుగుతున్నదీ ఊహించలేకపోయాను. కాని అదర్శవాదివి. నీ మనసులోని ఉద్దేశ్యమేమిటో. తొందరపడి నీతో తగువు తెచ్చుకోకూడదని నిశ్చయించుకున్నాను. స్వతహాగా మాట్లాడడంలో ప్రజ్ఞలేనివాడిని. అందులో నీతో వాదించడమంటే నాకు మరీ భయం. మర్నాడు రాత్రి అప్రయత్నంగా తెలివి వచ్చింది. నువ్వు నెమ్మదిగా గది తలుపుతీసి బయటకు వెళ్లేవు. అప్పుడు ఒంటిగంట కొట్టింది. నువ్వు తిరిగి వచ్చినప్పటికి రెండున్నరయింది. అంతసేపూ నా మనసు రకరకాల ఆలోచనలతో నిండిపోయింది. నిన్ను బయటపెట్టి రభస చెయ్యడం నా కిష్టంలేదు. పైగా భయంకూడా. కాలేజిలో పలుకుబడి ఉన్నవాడివి, ఆ విషయం నామీదకే త్రోసివేయగల సమర్థుడివికూడా' అని మౌనం వహించేను. మరి రెండురోజులా విషయాన్ని గమనించిన తరువాత ఉండబట్టలేకపోయేను. నేనే ఆగదిని వదిలిపెద్దామనుకున్నాను!

ఇంతలో నువ్వే ఆ గదిని ఖాళీచేసేవు. ఏకంగా గాంధీనగరానికి బసమార్చివేసేవు. జరిగిన పనికి పశ్చాత్తాపపడి ఉంటావనుకున్నాను. కాని పశ్చాత్తాపపడవలసిన సమయం దాటిపోయిందని నువ్వు గ్రహించినదీ లేనిదీ నాకింతవరకూ తెలియదు. చదువు ఆ గదిలో సమంగా జరగటంలేదని సూక్ష్మంగా తప్పించుకున్నావు. కొన్నాళ్లు ఆ కిటికీవద్ద కన్నీళ్ళతో నిండిన ఆమె ముఖం కన్పించింది. కాలేజిలో నువ్వు యథాప్రకారం కలిసేవాడివి, మాట్లాడేవాడివి. ఆ విషయం నాకు తెలిసినట్లు నీకు తెలియకపోవటంచేత నీ ఉత్సాహానికి భంగం కలుగలేదు.

బి. ఏ. పూర్తిఅయ్యాక నువ్వు 'లా' చదవడానికి విశాఖపట్నం వెళ్లినట్లు నాకు తెలిసింది. నేను 'సి. ఏ.' చదవడానికి గుంటూరు వెళ్లేను. దగ్గరగా ఉన్నంతకాలం స్నేహంగా మెసిలినా దూరంగా వెళ్ళినపుడు ఉత్తరాలు వ్రాసే అలవాటు మన ఇద్దరికీ లేదు. అందుచేత అంతగా బాధపడవలసిన అగత్యంకూడా లేకపోయింది. ఎప్పుడూ గతాన్ని మరచిపోయే స్వభావం నీది. కాని నేను అంత సులభంగా మరువగలిగేవాడిని కాను. అప్పుడప్పుడు ఎకౌంట్స్ చూస్తూ మధ్యలో ఆలోచ

నిప్పుకోడి

నల్లో పడిపోయేవాణ్ణి. 'ఆమె ఇప్పుడు ఎక్కడ ఉన్నదో, ఏంచేస్తున్నదో' ఇత్యాదులు నామనసులో దొర్లేవి. నువ్వు హాయిగా యూనివర్సిటీ హాస్టల్లోనో, ఏ లాడ్జిలోనో కులాసాగా గడుపుతూ కొండలమీద కెక్కుతూ అగాధాలలోకి దిగుతూ (విశాఖ నిండా అవేకదూ) సముద్రపు ఒడ్డున విహరిస్తూ ఆహ్లాదంగా గడిపిఉంటావు ఆరోజుల్ని.

అప్పటికే నాకు సంబంధాలు రావడం ప్రారంభమైంది. నువ్వు నన్ను అనకే అన్నావుగా నేను ఛాందసుణ్ణి అని. ఆ ఛాందసత్వాన్ని వివాహ విషయంలో కొద్దిగా చూపించేను. 'పెళ్లి' అనేది పెద్దల బాధ్యతమీద జరగవలసిన కార్యం అన్న భావం నాలో ఎప్పటినుండి ఉండేదో కాని అప్పటికి క్రియతః బయటపడింది. 'పిల్లను నేను చూస్తాను. మిగతా విషయాలలో మీరు సర్వ స్వతంత్రులు' అని నాన్నగారికి వ్రాసేను. నేను నీలాగు స్వతంత్రించిఉంటే ఈ కథే లేకపోయేది. ఏదో సంబంధం నిర్ణయించేరు నా తలిదండ్రులు, సాంప్రదాయానికి స్తోమతకీ సరితూగగలవాళ్ళని వ్రాసేరు.

మూడురోజులు సెలవు తీసుకుని బయలుదేరి వెళ్లేను. ఇది జరిగినది పందొమ్మిదివందల నలభైయేడు ఆగస్టు మొదటివారంలో. అంటే మరో పదిరోజులకు మనం దాసత్వంనుండి విముక్తి పొందబోయే సమయంలో.

పెళ్లిచూపులకు 'వాళ్ళ' ఊరు వెళ్లేం. ఊరిపేరు యానాం. నీకు 'యానాం' అంటే బాగా తెలుసుకదూ. ఇంటర్మీడియేట్ చదివే రోజుల్లోనే చాలాసార్లు వెళ్లివచ్చావు. 'యానాం' కూ నీకూ ఆనాడే యాదృచ్ఛిక సంబంధం ఏర్పడిందని ఎవరేనా అంటే నేను అభ్యంతరం చెప్పలేను.

లాంఛనంగా బస్సుస్టాండుకు గుర్రపుబండిని తీసుకువచ్చేరు కాబోయే నా అత్తవారు. మిట్టపల్లాలుగా ఉన్న రోడ్డుమీద నెమ్మదిగా ప్రయాణంచేసి వారి గుమ్మం ముందు ఆగేం.

దిగుతూంటే వారి ఎదురింటి కిటికీలో 'ఆమె' ముఖం కనబడింది. పేరు 'జానకి' కదూ! మూర్తీభవించిన శోకదేవత అలాగే ఉంటుందనుకుంటాను. ఇంకొక సమయమైతే ఆమెను కలుసుకొని ఉండేవాడినేమో. అది పెళ్లిచూపుల సమయం. అదీకాక నేను మందుడిని, అటువంటి విషయాలను పటించుకునే తత్వం నాదికాదు. ఈ విషయం నీకు తెలుసుగా!

పెళ్లిచూపులు విన తరువాత ఆ సంబంధానికి అభ్యంతరం చెప్పవలసిన కారణాలు నాకు కన్పించలేదు. అందం అనే మాటకు నేను విలువ ఇవ్వనని నీకు తెలుసు. వినా అనాకారిమాత్రంకాదు నా భార్య. ఆ నిర్ణయం చేసుకున్నందుకు నన్ను నేను ఎన్నోమార్లు అభినందించుకున్నాను. నువ్వూ మరి ఏ దేశభక్తుడూ చెయ్యలేని త్యాగం ఆమె చేసింది. ఆమె భర్తగా నేను గర్వించేను తరువాత.

పెళ్లికి అంగీకరించి గుంటూరు వెళ్లిపోయేను. ఎక్కడ చూచినా స్వాతంత్ర్య దినానికి అట్టహాసమైన తయారీలు జరుగుతున్నాయి. దేశమంతా ఆనందించేకాలంలో నేను చెప్పతగ్గ ఆనందాన్ని అనుభవించలేకపోయేను. నాది కూడా కొద్దిగా సున్నితమనస్తత్వం అవడమే అందుకు కారణం. నాకు సంబంధించిన 'జానకి'ని తల్చుకుంటూ గడిపేను ఆ సమయాన్ని. ఆ ఆలోచనలన్నీ ముందు జరగబోయే సంఘటనలకు నాంది అని నాకు ఆనాడు తెలియదు.

అప్పటికే నువ్వు మీ 'మిస్ లా కాలేజీ' తో ప్రేమ కలాపాలు సాగిస్తున్నట్లు అక్కడ 'లా' చదువుతున్న నా గుంటూరు స్నేహితులు కొందరు నాకు తెలియచేసేరు. నాటికి నీలో హర్షించతగ్గగుణం ఒక్కటీ లేదని నిశ్చయించుకున్నాను. నువ్వు దీనిని చదివి బాధపడాలనే నా ఉద్దేశం.

డిశంబరులో జరిగిన నా పెళ్ళికి నీకు ఆహ్వానం పంపేను. కాని నువ్వు రాలేదు. కారణం నీ అంతరాత్మకు తెలుసు. శుభకాంక్షలు తెలుపుతూ టెలిగ్రాం ఇచ్చేవు. జవాబు వ్రాసేను. పెళ్ళికి విడిదిగా 'జానకి' వాళ్ళ ఇల్లు ఇచ్చేరు. ఆ నాలుగైదురోజులూ ఒక గదిలో జానకి ఆమె తల్లీ కాలక్షేపం చేసేరు.

పెళ్లిసందడి తగ్గింది. చుట్టాలు వెళ్లిపోయేరు. మర్నాడు మా ప్రయాణం. రాత్రి పన్నెండు దాటింది. చలి ఎక్కువగానే ఉంది. తెలివివచ్చింది. ఆఘోర నిశ్శబ్దతలో వెక్కి వెక్కి ఏడుస్తూన్న శబ్దం వినవచ్చింది. ఆ కంఠం ఎవరిదో కారణం ఏమిటో నాకు ముందే తెలుసు. ఇప్పుడు నీకూ తెలుసు.

నా జీవితంలో ధైర్యంగా ప్రవర్తించిన క్షణాలు ఏమైనాఉంటే అవి నాటిరాత్రే అని చెప్పుకోవాలి. నెమ్మదిగాలేచి ఆ ఏడుపు వినవస్తూన్న గదివేపు వెళ్ళేను.

'నేను ఇంక బ్రతకలేనమ్మా. చచ్చిపోతాను. నేను పుట్టలేదని అనుకో' జానకి చెబుతోంది.

'జరిగిపోయినదానికి విచారించి ఏంలాభం తల్లీ. వచ్చిన అపఖ్యాతి ఎలాగూవచ్చింది. ఇప్పుడు నాకడుపుకూడా కాల్చిపోతానంటే

ఎలా చెప్పను' అనునయిస్తూ బాధకరంగా అంటున్నది ఆమె తల్లి.

నెమ్మదిగా తలుపు నెట్టేను. ఇద్దరు శోకమూర్తులు కూర్చుని ఉన్నారు. చిన్న దీపపు వెలుగు వాళ్ళ కన్నీళ్ళలో ప్రతిబింబిస్తోంది. నన్ను చూచి ఆమె తల్లి నిర్ఘాంతపోయింది. జానకి 'మీరా' అని మాత్రం అనగల్గింది. అంతకుముందే జానకి నా విషయం చెప్పి ఉంటుంది.

'చూడు బాబూ ఈ విధంగా నట్టేట్లో ముంచేసిపోతే ఏం చెయ్యగలం చెప్పు. ఆసరాలేనిదికదా అని చదువుకి పంపుతే ఈ పిడుగు పడింది. ఇప్పుడేం చెయ్యమంటావు' ఏడుస్తూనే అడిగిందితల్లి.

'మొట్టమొదటే ఒంటిమీద తెలివుండి ప్రవర్తించవలసింది' అన్నమాటలు నోటి చివరకు వచ్చేయి. కాని అంత పరుషంగా మాట్లాడే ప్రకృతి నాది కాదని నీకు తెలుసు. నిగ్రహించుకున్నాను. క్రిందపడినవాడి మీద రాయివిసరడం తేలికే. సానుభూతి అన్నది ఆనాడు కలిగింది నాలో. చెప్పవలసిన నాలుగు అనునయింపు మాటలూ చెప్పేను. నీ అడ్రసు అడిగితే ఇచ్చేను. నీకు ఉత్తరాలు వ్రాసినట్టు కూడా తరువాత చెప్పింది.

మరికొంచెం మనోధైర్యం కలవాడినైతే ఆమెకూ నీకూ బలవంతంగానైనా పెళ్ళి జరిపించి ఉందును. 'లా' చదువుకున్నవాడివి నీకా విషయం తెలుసు. నేను మందుడిని. పైగా విధి అనే బలవత్తరశక్తి ఇంకో విధంగా లాగింది సంఘటనల్ని.

పెళ్ళి అయినవెంటనే గుంటూరులో కాపురం పెట్టేను. స్కూలు పైనలు చదివిందిలే నాభార్య. ఐనా నా ఆశయాల కనుగుణంగా ఆమె కొద్దిగా ఛాందసురాలే. ఒకనాడు జానకివిషయం ప్రస్తావించేను. జానకి పట్ల ఎంతో సానుభూతిని చూపించింది. ఆ సానుభూతి ప్రత్యేకంగా ఆడవాళ్ళలోనే తక్కువ అన్న విషయం అందరికీ తెలిసినదే. ఆమె భావాలు నాకు ఆమెపట్ల ఉన్న ప్రేమను గౌరవంగా మార్చాయి.

'ఒక్క విషయం అడుగుతాను మీరేమీ అనుకోకపోతే' సంశయిస్తూ అడిగింది వచ్చిన పదోరోజునే.

'ఏమిటో అది' అన్నాను.

'పాపం జానకికి నెలలు నిండుతున్నాయి. కాకినాడ నిండా వాళ్ళ బంధువులే అట.'

'ఐతే'

మరి మాట్లాడలేక ఒక కాగితాన్ని నాకు అందించింది. అది జానకి వ్రాసిన ఉత్తరం. 'స్నేహితురాలిగా నిన్ను ఒక్కగా నొక్క కోరిక కోరుతున్నాను. కాకినాడ ఒక కందిరీగల పుట్ట. అక్కడ నేను బ్రతకలేను. నెలలు నిండుతున్నాయి. గుంటూరులో నా పురిటికి ఏర్పాటుచెయ్యమని నిన్ను ప్రార్థిస్తున్నాను. మీవారి అంగీకారం తీసుకునే ఆపని చెయ్యి. ఆయనకూడా కాదనరు. నా ఆవేదనను అర్థం చేసుకునేవాళ్ళు మీరిద్దరుమాత్రమే. ఆశతో జవాబుకోసం ఎదురుచూస్తున్నాను'

నాభార్యకోరికను తిరస్కరించలేకపోయేను. ఒకమంచిపని స్వయంగా ధైర్యంగా చెయ్యగలశక్తి నాలో లేకపోయినందుకు ఆ మంచి పనికి కారకుడిగానైనా ఉండడానికి ఆమె నాకు అవకాశం కల్పించింది,

జానకి పురిటికి గుంటూరు వచ్చింది. మా ఇంట్లోనే బస. బంధువులకు దూరంగా ఉండడంచేత ఆమెకుగాని మాకుగాని ఎటువంటి అవాంతరాలూ వచ్చిపడలేదు. నన్ను 'అన్నయ్యా' అని పిలిచేది. ఎప్పుడూ పుస్తకంచదవడమో లేక కుట్టుకుట్టడమో మొదలైన పనులలో నిమగ్నమై ఉండేది. అతి తక్కువగా మాట్లాడేది.

'ఇంత నిర్లిప్తంగా ఉండేదానివి ఎలా మోసపోయేవమ్మా' అని ఒకరోజున ఉండబట్టలేక అడిగేశాను.

'అదొక పీడకల అన్నయ్యా. నాకే తెలియకుండా జరిగిపోయిందది. ఎప్పుడూ కాలేజీలో ఆదర్శయుక్తమైన ఉపన్యాసాలు ఇస్తూండేవారుగా. ఆటలలోను సభలలోను అగ్రతాంబూలం ఆయనదేగా. ఉన్నతభావాలుగల వ్యక్తి అనుకున్నాను. మొట్టమొదటనాతో మాటాడినపుడు జవాబు చెప్పకపోవడం అసభ్యత అని మాట్లాడేను. నెమ్మదిగా పరిచయం చనువుగా మారినతర్వాత నన్ను పెళ్ళిచేసుకుంటానన్నారు. ఆయన భావాలను ఆయననూ ఆరాధించేను. అదృష్టవంతురాలి ననుకున్నాను. అప్పుడు నేను చేస్తున్న పని ఆదర్శమైనదని గర్వపడ్డాను. కాలు జారింది. పతనమై అగాధంలో పడిపోయేను. దేవదానవప్రయత్నంలో ప్రప్రథమంగా పుట్టిన హాలాహలాన్నే అమృతంగా భావించేను' అదొకరకమైన ఉన్మాదంలో చెప్పింది. అప్పుడుకూడా నిన్ను గౌరవించింది ఆమె.

పందొమ్మిదివందల నలభైఎనిమిది జనవరి ముప్పయ్యవ తేదీసాయంత్రం దేశమంతా ఒక్కమారు విషాదంలో మునిగి పోయింది కదూ. జాతిపిత మహాత్ముని పొట్టబెట్టుకున్నాడొక క్రూరాత్ముడు. ఆనాడు మన దేశంలో విచారించని ప్రాణి ఉండి ఉండదు. నువ్వుకూడా హృదయాన్ని కరగించే ఉపన్యాసం ఇచ్చి ఉంటావు మహాత్ముని హత్యా స్మరణంగురించి వాడు ఆ విషాద సంఘటనతోపాటు నేను మరొక విషాద ఘటనను కళ్ళారాచూచేను. దానినిగురించి అనుకున్న వాళ్ళం ఈ ప్రపంచంలో నేనూ నాభార్య మాత్రమే.

అసలు విషయం : నాటిసాయంత్రమే జానకి మగశిశువును ప్రసవించి మరణించింది. అమృతమనుకుని ఆమె గ్రహించిన హాలాహలం ఆమెనే మింగివేసింది. చేసిన ఉపకారానికి మాకు దక్కినప్రతిఫలం దిక్కులేని ఆపసికందు.

ఇంతకుముందే వ్రాశానుకదూ నీవంటి విదేశీ భక్తుడూ చెయ్యలేని త్యాగం నాభార్య చేసిందని ఊహించుకో.

బ్యాంకులో చేరినతరువాత కాకినాడఏజెంటుగా ట్రాన్స్‌ఫర్ ఐంది. తనపుట్టుకకుహేతువైనప్రదేశంతో వాడికీవిధంగా అనుబంధం తెగవలసివస్తుందని నేనెప్పుడూ అనుకోలేదు. వాడు నీకొడుకుకాదు అన్నభావం నా హృదయాంతరాళంలో స్థిరపడిపోయింది నాకు. అంత ఉదాత్తతను మనస్ఫూర్తిగా ఏనాడూ ప్రకటించలేకపోయేను.

....

'నాన్నా నాఅమ్మ ఎవరు, నాన్న ఎవరు, ఎక్కడున్నారు?' ఒకరోజు సాయంత్రం వచ్చి నన్ను గంభీరంగా నిలవేసి అడిగాడు. ఏది కాకూడదనుకున్నానో అది జరిగిపోయింది. నీకూ నాకే కాక ఈవిషయం పరాయి వాళ్ళకు కూడా తెలుసునని ఆనాటివరకూ నాకు తెలియదు.

నేనేమని సమాధానం చెప్పగలను? నావద్ద పెరిగినందుకు నా హృదయాన్నీ, నీకు పుట్టినందుకు నీ గుణాల్నీ పుణికి పుచ్చుకున్నాడు వాడు.

నాటినుండి వాడు తిన్నగా ఒక్కరోజు భోజనం చెయ్యలేదు. బడికి వెళ్ళలేదు. ఇంటిపట్టున ఉండలేదు. నాకే మొహం చూపించడానికి భయపడేవాడు. బలవత్తరమైన విధి వాడిని దేశద్రిమ్మరిగా, దొంగగా రూపొందించింది. వాడు నాకు కీర్తి తెచ్చినపుడెంత నిర్లిప్తత వహించేనో వాడు నాకు అపఖ్యాతి తెచ్చినప్పుడు కూడా అంత నిర్లిప్తతతోనే గ్రహించేను.

నిప్పుకోడి ఇసుకలో తలదూర్చి తన్నెవరూ చూడటం లేదని అనుకుంటుందట. గతాన్ని మరచి హాయిగా జీవితాన్ని గడుపుతున్న నీ జీవితంలో ఆ 'ప్రమాదం' జరగడం ఈ సత్యం నిరూపించబడడంకోసమే.

ఇట్లు,
రాజు.

టెలిఫోన్ గణగణమ్రోగింది.

'హలో ! రఘునాథ్ గారూ అబ్బాయికి 'సంధి' కమ్మిందండీ. వెంటనే రావాలి 'సీరియస్' నర్స్ చెప్పింది.

త్వరత్వరగా బట్ట వేసుకుని కారుని కే. జి. హాస్పిటల్‌కు పోనిచ్చేడు రఘునాథ్. వార్డ్‌లో అడుగుపెడుతూంటే మోహన్ తల మీదనుండి తెల్లటిముసుగు కప్పింది నర్స్. ★

రోగి:-ఒక్క పన్ను పీకడానికి అయిదు రూపాయిల ఫీజా? రెండు సెకనులపనిగదా!

దంతవైద్యుడు:-ఫీజుమాత్రం తగ్గదు కాని నెమ్మదిగా అరగంటసేపు పీకుతాన్లే.

ఎ. వి. సుబ్బారావు (కడప)



[illegible]

ఆర్. వి. జి. కృష్ణమూర్తి

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

ప్రేమించి చూడంగానే ఆమెను తనే చేసుకుంటానన్నాడు. ఆమె నళిని! రావు కంటికి రెప్ప! రావు పెంచే గులాబిమొక్క! రావు హృదయం! రావు మనస్సు! రావు సర్వస్వమూ!!

నళిని లేందే రావు లేడు! రావు వుండకుంటే నళిని గైర్ హాజర్! ఆమె చూపు అతన్ని మరో ప్రపంచంలోకి తీసుకుపోగలదు. ఆమె స్పర్శ అతన్ని యీలోకంలోని సుఖదుఃఖాలకూ, కష్టనిష్ఠూరాలకూ, అన్నిటికీ అతీతుణ్ణిగా చేయగలదు.

అందుకే కాబోలు నళిని రావును పట్టుకు కూర్చోవడంతోనే జీపు స్పీడు తగ్గిపోయి నెమ్మదిగా అలా మందగమనలా వెళ్తోంది. ఇక అలాంటి సమయంలో రావుని పలకరించి లాభం లేదు.

రాధ ఏమీ మాట్లాడకుండా కూర్చుంది. ఆమెను ఒట్టి "అందమైన అమ్మాయి" అంటే అది అన్యాయమే అవుతుంది. ఆమె కళ్ళు ఎప్పుడూ నవ్వుతుంటాయి. ఏవేవో మాట్లాడుతుంటాయి. ఎదటివాళ్ళని చిలిపిగా పలకరిస్తాయి. ఒకనాడు సృష్టికర్త తీరిగ్గా తనని కూర్చుని సరస్వతీదేవి హుషారుగా పసందైన కబుర్లు చెబుతూంటే వింటూ రాధ అవయవాలన్నీ తీర్చిదిద్దాడేమో!

శ్రీహరికి స్త్రీ అంటే యింతవరకూ ఓ అభిప్రాయం కుదిరినట్టు లేదు. కేవలం తిండ, నిద్రా మనిషికి ఎలా అవసరమో అలాగే భార్యానూ! అంతే! అతగాడికి ఆవిడ సాన్నిధ్యంలో నందనవనాల్లో హుషారుగా షికార్లు కొట్టాలనీ జీవితంలో ఎవరూ కనీవినీ ఎరుగని మధుర ఆనందాలని అనుభవించాలనీ, స్త్రీ కురిపించే ప్రేమామృతాన్ని జుర్రుకోవాలనీ లేనే లేదు.

ఆఫీసునుంచి ఇంటికి రావడంతోటే అలా విశ్రాంతిగా కూర్చోడానికి ఓ సోఫా అందంగా అనుకూలంగా వుండాలి. అలాగే ఓ స్త్రీ కూడా సున్నితమయిన శరీరం గలదిగా, విశాలమయిన వక్షం గలదిగా, తీగలా సన్నగా, ఆరోగ్యంగా వుండాలని కోరుకుంటాడు శ్రీహరి. శ్రీహరి హృదయంలో స్త్రీ అంటే అంతకన్న ఉన్నతమయిన అభిలాష లేనే లేదు.

జీపు తిన్నగా వెళ్తోంది. రోడ్డు వారనే చెరువువిగాంచి వీచే చల్లటి గాలి శరీరాల్ని చక్కిలిగిలి పెడుతోంది. కొంగలు బాగులు తీర్చి ఆకాశంలో ఎగిరిపోతున్నాయి. అక్కడక్కడా కుందేళ్ళు రోడ్డుమీద అటూ ఇటూ పరుగెత్తుతూ పొదల్లోకి దూరుతున్నాయి.

నళినీ రావులకి పెళ్ళయి ఆరుమాసాలయింది. అప్పట్నుంచీ రాధ అక్కయ్య వద్దే వుంటూంది. రావుకి, శ్రీహరికి, నాకూ ఏలాంటి బంధుత్వమూ లేదు. కాని యీ బంధుత్వాలకతీతమయినట్టి పవిత్రమయిన మైత్రి మా ముగ్గుర్నీ అట్టే బంధించి వేసింది. మావి విభిన్న ప్రకృతులు. ఏ విషయంలోనూ మా ముగ్గురికీ ఏకాభిప్రాయం కుదరదు. ఓ అందమయిన ఉద్యానవనం చూడగానే రావు దాన్లోకి ప్రవేశించకుండా బయటే కారులో కూర్చుని ఆ వుద్యానవనంలోకి వచ్చే పోయే యువకజంటల్ని చూస్తూ సిగరెట్లు కాల్చేస్తూ కాలం గడిపేస్తాడు. నామట్టుకు మాత్రం ఆ తోటలోకి పోయి తిరగాలనీ, ఆ పుష్పాలు మా వాటికి వుచితంగా సమర్పించే సౌరభాన్ని తనివిదీర అనుభవించాలనీ వుంటుంది.

శ్రీహరి మా ఇద్దరికంటే విభిన్నుడు. "అసలీ వుద్యానవనమే నిరుపయోగం. ఇంత స్థలంలో యిలాంటి పూలమొక్కల్ని నాటి కాపాడ్డం శుద్ధ వేస్టు! అంతకంటే ఫలవృక్షాలను పెంచి వుంటే దేశ ఆర్థికోన్నతికయినా సాయపడి వుండేవి" అని ఘంటాపథముగా చెప్పేస్తాడు. ప్రతి విషయాన్నీ మేము పరిశీలించే కోణాలు వేరు! అలాంటి వాళ్ళకు ఎలా యీ మైత్రి స్థిరపడిందో ఆ భగవంతుడికే తెలియాలి!

జీపు ఎన్నో మలుపులు తిరుగుతోంది. మరి కొంతసేపట్లో సంజచీకట్లు వ్యాపిస్తాయి. జీపు పోయిపోయి ఓ చిన్న గేటుముందు ఆగిపోయింది. అది పల్లె కాదు. అక్కడేవీ ఇళ్ళు లేవు. రోడ్డు ప్రక్కనే పాడుపడ్డాకంచె. కంచె



స్వీకారం

లోపల మామిడిచెట్లు గుబురుగా వున్నాయి.

రావు జీపు దిగుతూ 'దిగండి' అన్నాడు.

చిన్న గేటు తలుపు తెరుచుకు లోపలికి పోయాం. ఆ తోటలో ఓ కాటేజిముందు ఏవేవో తీగలు అల్లుకున్నాయి. రావు బాగా పరిచయమున్నవాడికి మల్లే నడిచాడు కాటేజ్‌లోకి. లోపల ఎవరూ వున్న అలికిడి లేదు.

"మళ్ళీ చీకటి పడిపోతుంది. అలా తోటంతా తిరిగివస్తాం పదండి" అన్నాడు రావు. రాధ గంతులువేసింది. నళిని గలగల నవ్వింది.

తోటంతా తిప్పాడు రావు. బావిదగ్గరకు తీసుకెళ్లారు. బావిచుట్టూ రకరకాల చెట్లు ఏపుగా పెరిగివున్నాయి. కీచురాళ్ల ధ్వని అప్పుడే ప్రారంభమైంది. ఆ మసకసంజలో మలిన హస్తాల కడుక్కుంటూ కనిపించాడు ఓ మనిషి. ప్రక్కనే సోపు చేతిలో పట్టుకు నిల్చునివుంది ఓ అమ్మాయి.

"నమస్కారమండీ-ఈసారి చాలామంది చుట్టాల్ని తీసుకొచ్చాను" అని గట్టిగా అన్నాడు రావు.

"ఓహో నువ్వా రావూ! ఇంతకీ యీసారైనా అమ్మాయినితీసుకొచ్చావా?" అన్నారు ఆయన.

"అవును లేకుంటే మీరు నన్ను అడుగెట్ట నివ్వనన్నారుగా" అన్నాడు రావు.

అందరం కాటేజ్ వైపు నడిచాం. లోపల దీపాలు వెలిగాయి. నాకాశ్చర్యం వేసింది. ఈ అడివికికూడా విద్యుచ్ఛక్తి సరఫరా చేసేంత అభివృద్ధిలోకి పోయిందా మన దేశం!

రావు మాతో చెప్పాడు. "ఈయనే భానుప్రసాద్ గారు. నన్ను ఆదరించి ప్రేమించగల మిత్రుడు. మా యిరువురికీ వయోభేదమున్నా ఆయనకు నా యందుండే ప్రీతియత అపారము."

"ఈ మేనండీ నళిని నా భార్య. ఈమెను పరించిన పూర్తి వివరాలు మీకు ముందే చెప్పేశాను. ఈ అమ్మాయి రాధ. నా మరదలు. చాలా కొంటెపిల్ల. ప్రకృతంతా సౌందర్యమయం అంటుంది. వీడు-శ్రీహరి. నా యిద్దరు మిత్రుల్లో ఒకడు. సిసలైన ప్రభుత్వోద్యోగి. ప్రస్తుతం వీడిఅభిమాన విషయం పంచవర్ష ప్రణాళికలు" అన్నాడు రావు శ్రీహరిని చూపుతూ.

"వీడు రమణ. పూర్తిపేరు రమణమూర్తిలెండి. వీడూ ప్రభుత్వోద్యోగే, జీవితాన్ని ఆడంబరంగా గడపాలని కలలు గంటాడు. అమ్మా అబ్బా చూపిన పిల్లలందర్నీ పెళ్ళాడనని మొండికేశాడు. మంచి రచయితగా పేరు

పొందాడు. శుద్ధ బ్రహ్మచారి."

పరిచయాలు ముగించాడు రావు. కాని యిదంతా వింటూ అలా గోడవైపు నిలబడి వున్న మరో బొమ్మనుమాత్రం మా రావు పరిచయం చెయ్యలేదు. మా అందరి తలపులు ఆమెమీదే వున్నాయి. నేను ఆమెవైపే చూస్తూ అలా నిల్చుండిపోయాను. తెల్లటి శరీరచ్ఛాయ ఆమెది. "అసలు ఆ గదిలో యింత వెలుగుంటేందుకు కారణం ఒక్క ట్యూబులైటే కాదు—ఆ అమ్మాయి కూడా"—అన్నా అది అతిశయోక్తి కాబోదు. నీలిరంగు పావడామీద ఆకుపచ్చ పైట ధరించింది. రక్తవర్ణము మీద సన్నటి సరిగ గీరలు గల జాకెట్టు వేసుకుంది. వదులుగా వేసుకున్న జడ పిరుదులు తాకుతూ వ్రేలాడుతూంది. నొసట దిద్దుకున్న సింధూర వర్ణపుబొట్టు ఎంతో శోభనిస్తూంది. అక్కడ వేరే మనుషులున్నారన్న విషయాన్ని కూడా విస్మరించి అలాగే చూస్తూ వుండిపోయాను. ఇదంతా రావు చూచాడేమో!

"ఈ అమ్మాయి మన భానుప్రసాద్ గారి ఏకైకపుత్రిక—సంధ్య. అమ్మాయ్ సంధ్యా! వీళ్ళంతా కొత్తవాళ్ళు గాదమ్మా! నేను నా సంభాషణల్లో అప్పుడప్పుడూ వీళ్ళ సందర్ని గూర్చి నీకు చెప్తే వున్నాను. నీవు ఎంత అభిమానించే రచయిత ఇదుగో రమణ!

ఆమె నావంక చూచింది. ఆమె నేత్రాలు మిలమిల మెరిసాయి. పెదవులు కొద్దిగా విప్పుతున్నాయి. ముత్యాల సరాల్లాంటి పలువరుస నాక్కనుపించింది. నా హృదయంలో వెయి విద్యుద్దీపాలు ఒకదాని తర్వాతే మరొకటి వెలుగుతూ వుండిపోయినయి.

నమస్తే అంది సంధ్య తన సుకుమార హస్తాలు జోడించి.

* * *

సంధ్య లోపలికెళ్ళి వంటమనిషికి పనులు పురమాయిస్తోంది. భానుప్రసాద్ గారితో శ్రీవారి తోటపెంపకాన్ని గూర్చీ, మూడో పంచవర్ష ప్రణాళికనుగూర్చీ చర్చిస్తున్నాడు. రావు, నళిని, రాధ కబుర్లలోపడిపోయారు. కాసేపటికి సంధ్యగూడా వచ్చి వాళ్ళతో కలిసింది.

కుర్చీలోంచి తిన్నగా ప్రక్కగదిలోకి వెళ్ళాను. ఆగదిలో ఆరు బీరువాలున్నాయి. వాటినిండా పుస్తకాలు చక్కగా అమర్చి వున్నాయి. నాలుగుబీరువాలు ఆంగ్ల వాఙ్మయంతో నిండిపోయాయి. ఒక పుస్తకం తీశాను. అది చాలా పాతది. పేజీలన్నీ గోధుమవర్ణంలోకి తిరిగిపోయాయి. మొదటి పేజిపైన "భానుప్రసాద్ ఎం. ఎ." అని వ్రాసివుంది. పుస్తకంలో అక్కడక్కడా పెట్టిన పెన్సిల్ గుర్తులు, ఏవేవో వ్రాతలూ, ఆయన వాటిని ఎంత క్షుణ్ణంగా చదివాడో తెలుపుతున్నాయి.

గది తలుపులు తెరచుకుని భానుప్రసాద్ గారు లోపలికివచ్చారు. బాగా బట్టతల ఏర్పడింది. నోట్లో పళ్ళుగూడా చాలవరకు రాలిపోయాయి. క్రింది పలువరుసలో మధ్యగా ఓపన్ను పెద్దదిగావుండి పైకివచ్చి వుంది. ఆయన మాట్లాడుతూంటే ఆపన్ను బాగా కదులుతూంది. ఆపన్నును చూస్తుంటే ఎవరికైనా దాన్ని ఏ క్షణానైనా పట్టి లాగివేయాలనిపించక మానదు.

"ఏవిటీ! పుస్తకాలు చూస్తున్నావా నాయనా! అవి యీనాటివి కావు. మీరు కోరే ఆధునిక వాఙ్మయం నావద్ద లేదు." అన్నారాయన.

"అయితేమాత్రమేమండీ ఏ గ్రంథాలయంలోనూ దొరకనివి మీవద్ద వున్నాయి." అన్నాను యింకా పుస్తకాలు చూస్తూ.

"ఏమిటో-నాకీ పిచ్చి ఎక్కువ. అన్నీ వేదాంత గ్రంథాలే!"

"మీరేమైనా వ్రాశారా?"

"ఇంకా ఏమీ లేదు. కాని ఓ ఉద్గ్రంథం రచించాలని ఎన్నో రోజులనుంచీ అనుకుంటున్నాను. దానికి కావలసిన విషయాలన్నీ సేకరించాను. దీన్ని రచించేందుకు ఓ ముఖ్యకారణం వుంది. ఈతోటా, యీ ఆస్తి అంతా నాదికాదు. నాభార్య చనిపోతూ ఓ కోరిక కోరింది. దాని ప్రకారం యీ తోటలో ఓ క్షయ ఆసుపత్రి కట్టించాలి. నాసర్వ ఆస్తులూ ఆ ఆసుపత్రికి యిచ్చివేయాలి. కాని నా భార్య చనిపోతూ ఓ బంధాన్ని మిగిల్చిపోయింది. ఆ బంధమే సంధ్య. బ్రతుకుమీద రోసి ప్రపంచానికి దూరంగా యిలా వట్టడవిలో నిలబడిపోయాను. ఇన్నాళ్ళూ నా రక్తమాంసాలు ధారవోసి సంధ్యనూ, యీ తోటనూ పెంచాను. అమ్మాయికి యుక్తవయస్సు వచ్చింది. ఆమె వోయింటి దాన్ని చెయ్యాలి. ఈగ్రంథం రచించి దాన్లో వచ్చే ప్రతిపైసాను ఆమెకే యిస్తాను. నాలాంటి తండ్రికి పుత్రికయినందుకు ఆమె గర్వించేలా చేస్తాను. నాకొచ్చే కీర్తి ప్రతిష్ఠలను ఆ మాతృవిహీనకు వరకట్నంగా యిస్తాను" ఆవేశంగా చెప్పుకుపోతున్నారు భానుప్రసాద్ గారు. ఆయన ముఖం ఎర్రగా అయిపోయింది. కళ్ళు ఏదో లోకంలో సంచరిస్తున్నట్టున్నాయి. అనుకోకుండా నా కళ్లలో నీళ్లు తిరిగినయి.

నన్ను చూడంగానే భానుప్రసాద్ గారు తలవంచుకుని "పోదాం రా నాయనా. వాళ్ళంతా కాచుకూర్చున్నారేమో" అంటూ నా చెయ్యి పట్టుకు తీసికెడుతూ మీదితువ్వాలతో కళ్ళు తుడుచుకున్నాడు.

భోజనాల కూర్చున్నాం. భోజనం చేస్తూన్నంతసేపూ భానుప్రసాద్ గారి మాటలే నాచెవుల్లో మారుమ్రోగుతున్నాయి. ఈ దేశంలో ఓ పుస్తకంమీద వచ్చే ఆదా

యంతో కూతురికి పెళ్ళిచేయాలని భావించిన భానూ ప్రసాద్ గారు ఎంత అమాయకుడో గదా అనిపించింది!

భోజనాలయింతర్వాత నేనూ, రావ్పూ, శ్రీహరీ అలా రోడ్డుమీది కెళ్ళాం సిగరెట్లు కాల్చుకునేందుకు. ఆ నాటి పూర్ణచంద్రుడు తనశక్తినంతా కూడ దీసుకుని ప్రపంచానికి చల్లని వెన్నెల ప్రసాదిస్తున్నాడు. రోడ్డువారన గుబురుగా పెరిగిన చెట్లు సంతోషంతో తలలు వూపుతున్నాయి. వాటి ఆకులసందున మిణుగురు పురుగులు దాగుడుమూత లాడుకుంటున్నాయి. వీటికి నేపథ్య సంగీతంలా కీచురాళ్ళు రొద చేస్తున్నాయి.

సిగరెట్టు ముట్టించాడు రావు. "వినండ్రా - బ్రదర్స్ - ఈ భానూ ప్రసాద్ గారి కుటుంబానికి సంబంధించిన గాథ ఒకటుంది. ఈయన భార్య రెండేళ్ళు దుర్భరమైన క్షయ వ్యాధితో బాధపడింది. కొన్నాళ్ళకి ఆ ఇల్లాలి క్షయవ్యాధి నిర్మూలమై పోయింది. అయితే దానికి మందు ఆమె ప్రాణం! ఆమె జ్ఞాపకార్థం సంధ్య అనే ఓ పసిగుడ్డు భానూప్రసాద్ గారి చేతులలో మిగిలిపోయింది. ఆవిడ తల్లి గూడా క్షయ వ్యాధితోనే పోయిందట. ఆమె చనిపోయేప్పుడు భర్తని ఓ కోరిక కోరింది. ఈ తోటలో ఒక క్షయాసుపత్రిని కట్టించి తన సర్వ ఆస్తులనీ ఆ ఆసుపత్రిపరం చేసేయాలి. ఇదీ కోరిక. అంతిమ ఘడియలలో ఆ ఇల్లాలు పడ్డ వేదన ఆమె నిలా కోరేట్టు చేసింది. ఆ బాధలో ఆమె ఒక్కగా నొక్క బిడ్డను గూర్చి గూడా ఆలోచించకుండా యిలాంటి కోరిక కోరింది అంతే భానూ ప్రసాద్ గారు ఆజీవి కోరిక నెరవేర్చడానికి తాను అహరహమూ కృషి చేస్తానని మాటిచ్చేశాడు— ఇప్పుడు సంధ్యకు యుక్తవయస్సు వచ్చింది. ఆమె తల్లి లేనిపిల్ల, ఆస్తి పాస్తులులేనిపిల్ల మాత్రమే అయితే పరవాలేదు. ఆమె వివాహానికి మరో అడ్డంకి వచ్చింది. అమ్మ, అమ్మమ్మ క్షయవ్యాధికే బలై పోయారు. ఇక యీ అమ్మాయి మాత్రం ఆ వ్యాధితోనే మరణించదని గ్యారంటీ ఏమిటి? పిల్లను చూచుకోడానికి వచ్చినవాళ్ళు పెదవి విరచి వెళ్లేవారు ఇప్పుడు భానూ ప్రసాద్ గారికి మనశ్శాంతి లేదు. సంధ్య హృదయభారం తగ్గించడానికి ఎవరికి శక్యంగాదు. సంధ్య అభాగ్యజీవి!

"శ్రీహరీ! నీవు నామిత్రుడివి. బుద్ధిమంతుడివి. ఎందుకో మొట్టమొదటిసారి నేను సంధ్యను చూడంగానే ఆమె ప్రక్కన నీవుంటే బాగుంటుందనిపించింది. ఇది నా కోరిక. నీవు నామాట కాదనవని నాకు తెలుసు. అయినా నీ అభిప్రాయం కనుక్కునిగాని వాళ్ళకి మాటివ్వదలచుకోలేదు." — రావు సిగరెట్టు రోడ్డువార గుంటలోకి విసరి మరొకటి ముట్టించాడు.

స్వీకారం

పుచ్చపువ్వులాంటి వెన్నెట్లో శ్రీహరి ముఖం చూస్తుంటే నాకెందుకో భయం వేసింది. వాడెందుకో కొద్దిగా వణుకుతున్నాడు. కళ్లు కాంతివంతంగా లేవు. ఎవరో ఆప్తుని మరణవార్త విన్నవాడిలా అయిపోతున్నాడు. ఒక్కసారి పెదిమలు బిగించాడు. కుడి పిడికిలిబిగించాడు. మరోసారి గట్టిగా నిట్టూర్చాడు. కాని రావు యివేవీ గమనించే స్థితిలో ఎప్పుడూ వుండడు!

"ఇది నీ స్వవిషయం. నానిర్బంధం ఏమీ వుండదు. సంధ్య కాలేజీలో చదవకున్నా ఒక పట్టభద్రురాలిని మించిన విజ్ఞానమూ, సంస్కారమూ గల యువతి ఆమెను ఓ పరిపూర్ణయువతిగా తీర్చిదిద్దారు వాళ్ళ నాన్న- నీ అభిప్రాయం నాకు యిప్పుడే చెప్పక్కర్లేదు. రాత్రి అంతా ఆలోచించుకో - ఇక వెడదాం పదండి" అంటూ లోపలికి దారి తీశాడు.

ఆ తర్వాత ఎవరితోనూ శ్రీహరి మాట్లాడలేదు. ఏవో ఆలోచనల్లో మునిగి పోయాడు. పనివాడు అందరికీ పక్కలు పరిచాడు. నళినీ, రావు ముందుగదిలో పడుకున్నారు. నేనూ, శ్రీహరీ వరండాలో పడుకున్నాము. రాధ సంధ్యతో లోపలపడుకుంది. వరాండా ముందు మల్లెపందిరిమీంచి వచ్చే సువాసనలు బాగా మత్తెక్కిస్తున్నాయి.

శ్రీహరి దిగ్గున లేచాడు. "ఒరేయ్ ఇంటికెళ్దాంరా" అన్నాడు.

"ఇప్పుడా-యీ అర్ధరాత్రిలోనా?"

"ఇప్పుడే-యీ అర్ధరాత్రిలోనే!"

కొడుకు:-నాన్నా! నాకొక రూపాయి కావాలి!

తండ్రి:-ఎందుకురా? సినీమాకేమిటి!

కొడుకు:-అవును నాన్న! నేను సినిమా అంటే పడి చస్తాను!

తండ్రి:-అమ్మో; అంతపని చేయకు, నేను ఇంకెప్పుడు 'సినిమా' అని అననులే!

లంకా అప్పారావు (విశాఖపట్నం)

"సరే-రావుతో చెప్పు."

రావు లేచివచ్చాడు. "ఇప్పుడు ప్రయాణమేమిటిరా? పడుకోక" అన్నాడు విసుగ్గా.

"లేదు. వెళ్ళాలి నాకేం యీ పరిసరాలు నచ్చలేదు. ఈ క్షణంలో బయల్దేరాలి."

"అదేమిట్రా. ఇలావున్నపళాన బయల్దేరితే ఆయనేమనుకుంటారు? బుద్ధుండొద్దూ!"

"సరే. మీ రుండండి. నేను జీపు తీసుకెడతాను. తెల్లారే టప్పటికి మళ్ళీ డ్రైవరుతో జీపు పంపుతాను." అన్నాడు శ్రీహరి.

"సరే వెళ్లు. కానీ ఓ విషయం. ఇప్పుడు నీవు వెళ్ళడం మా కెవ్వరికీ యిష్టం లేదు. ఈ ట్రిప్పును సుఖాంతం చేయడం నీకు యిష్టం లేదల్లేవుంది."

అప్పటికే శ్రీహరి జీపులో కూర్చున్నాడు. జీపు స్టార్టయింది.

అది తన అరవై వేలమంది భార్యలమధ్య నిల్చుని నృత్యమాడే శ్రీకృష్ణుడిలా రోడ్డు రెండంచుల్నీ ముద్దెట్టుకుంటూ వంకర టింకరగా కదలిపోయింది! ఆ సమయంలో వెనకాల కిటికీలోంచి ఓ స్త్రీ ఆకారం చీకటిలో కదిలి జీపు వెళ్ళే దిశకేసి ఆత్రుతగా చూట్టం నాకు గోచరించింది. ఆ తర్వాత సన్నని నిట్టూర్పు వినిపించింది. శరవేగంతో వెళ్ళిపోయింది జీపు!

నా కారాత్రి నిద్రపట్టలేదు. గోడగడియారం రెండు కొట్టింది. బయట భూమాత మీద మల్లెపూలు పరచుకొని నిద్రపోతున్నట్టు వెన్నెల కాస్తోంది. సిగరెట్టుముట్టించుకుని అలా మామిడి చెట్లవేపు వెళ్ళాను. నిండుగా కాయలు వ్రేలాడుతున్న ఓ గున్న మామిడిచెట్టు గుంభనంగా గర్భిణీస్త్రీలా వుంది. ఆ చెట్టు ప్రక్కనే వున్న రాతి బండపై కూర్చొని వుంది ఓ స్త్రీమూర్తి. నాకాశ్చర్యమేసింది. ఆ వెన్నెల వెలుగులో ఆమె ఆ బండమీద కూర్చొని కుడికాలి బొటనవ్రేలితో నేలమీద గీతలు గీస్తోంది. ఆమె నేత్రాల్లోనుంచి కన్నీటిబొట్లు రాలుతున్నట్టు నేను పసిగట్టాను. ఆమె సంధ్య!

"ఏమిటండీ-ఏడుస్తున్నారా?"

"అబ్బే లేదండీ" అంది తడబడుతూ.

"మీరు చెప్పకున్నా మీ కన్నీళ్ళు నాకనిపించాయి లెండి. అయినా పిట్టలన్నీ గూళ్ళలో సర్దుకున్న యీ అర్ధరాత్రివేళ ఒంటరిగా కూర్చొని దుఃఖించాల్సిన అవసరం ఏమొచ్చింది చెప్పండి నేను మీకేమీ సహాయభూతుణ్ణి కాలేకపోయినా కనీసం నా సానుభూతినైనా మీపై చూపే అదృష్టం నాకు దక్కించండి." అన్నాను.

ఆమె మౌనంగా తలవంచు కూర్చుంది.

"అంత చెప్పగూడని విషయమా?"

"చెప్పకూడని విషయాలేమున్నాయండీ నాకు! నేను మా నాన్నకు భారమైపోతున్నాను. ఆయననన్ను ఇన్నాళ్ళూ గుండెల్లో

పెట్టుకు కాపాడాడు. దానికి ప్రతిఫలంగా నేను యిప్పుడు ఆయన హృదయంలో ములులా అయిపోతున్నానేమో అనిపిస్తోంది.

"అలా ఎందుకనుకుంటున్నారు?"

"ఒక్కోరోజు ఆయన కలవరింతలు వింటూంటే నాకు గట్టిగా ఏడ్వేయాలని పిస్తుంది. అలాంటప్పుడు యిలా యీ బండ మీద కూర్చుని ఏడుస్తాను."

"ఆయన ఏమని కలవరిస్తారు?"

ఆమె భారంగా నిట్టూర్చింది—

"మనవడ్ని చేతుల్లోకి తీసుకుని ఆడిస్తున్నట్టు, ముద్దాడుతున్నట్టు కలవరిస్తారు" అంది ఆవేదనగా. మరుక్షణంలో—పిల్ల తెమ్మెరపోకి చంచలించే చిగురుటాకులా సిగ్గుపడిపోయింది.

చిగునవ్వు నా పెదిమలవరకూ ప్రాకి కూయమైంది.

నా మనస్సులో ఏవేవో వూహాలు తీగల్లా సాగినయి. నేనూ మా తలిదండ్రులకు ఏకైక సంతానాన్ని! మా నాన్న నన్ను పెళ్ళి చేసుకోమని పోరుపెట్టని నిమిషం వుండదు. ఆయనకు ఓ మనవణ్ణి ఎత్తుకోవాలన్న ఆశ బలంగా వుంది. అయితే మా నాన్న మనవడూ, భవానీ ప్రసాద్ గారి మనవడూ ఒక్కడే ఎందుక్కాగూడదూ! అన్న వూహా నా మదిలో మెదిలింది.

తక్షణం మూర్తీభవించిన శోకదేవతలా వున్న సంధ్యను నా చేతుల్లోకి తీసుకుని

స్వైరం

గాఢంగా ఓదార్చాలనిపించి అటుచూచాను. కాని అక్కడ సంధ్య లేదు. తెల్లగా, నున్నగా వున్న బండ వెలవెలబోతూ కనిపించింది.

ఓ నిట్టూర్పు విడిచి కాళ్ళీడ్చుకుంటూ పడక చేరి శేషరాత్రిని గడిపేందు కుపక్రమించాను. ఎంత ప్రయత్నించినా నిద్ర రావడం లేదు. శ్రీహరి ఎందుకు వెళ్ళిపోయినట్టు? బహుశా సంధ్యను పెళ్ళాట్టం వాడికిష్టం లేదు కాబోలు! కాబోలేమిటి! నిజమే! కుయ వ్యాధంటే చేతీతులా ఆహ్వానించగల ధైర్యమెవరికుంది? అసలు శ్రీహరి విషయం నాకు బాగా తెలుసు. ఆదర్శాల పేరుతో కష్టాలను కొనితెచ్చుకు నేవ్యక్తి గాడు అతడు. అలాంటి వాడిమీద రావు ఎందుకు కొండంత ఆశపెట్టుకున్నాడో అర్ధం గాకుండా వుంది. ఇంతకీ సంధ్య జీవితం ఎలాంటి మలుపులు తిరగబోతోందో!!

రాత్రంతా నిద్రలేకపోవడంతో ప్రొద్దున్నే మెలుకువ రాలేదు. బయట ఏదో గోలగా వుంది. ఎవరో భవానీ ప్రసాద్ గారిని గొంతెత్తి అరుస్తున్నారు. నేను లేచి కూర్చున్నాను. భవానీ ప్రసాద్ గారు గబగబా వెళ్ళి గేటు తీశారు. బయట రెండెద్దుల బండి

వుంది. నలుగురు మనుష్యులు గేటువద్ద నిల్చున్నారు.

"బాబయ్యా! ఈడినుంచి రెండో మైల్లో రాత్రి ఎప్పుడో ఓ కారు బోల్తాకొట్టేసిందండి. ఓ మనిషి రోడ్డువార గుంటలో పడి వుండినాడండి. ప్రాణం యింకా పోలా! అయితే తెలివిలేదు. అందుకని యీడ కేసుకొచ్చాం." అన్నాడు ఒకడు.

బండిలోంచి ఓ శరీరాన్ని దించుకొచ్చారు. ముఖం కనిపించకుండా పైన దుప్పటి కప్పారు. దుప్పటినిండా రక్తపు మరకలున్నాయి. ఆ శరీరాన్ని మంచంమీదకి చేరవేసేప్పటికి రావూ, నళినీ, రాధ, సంధ్య—అందరూ పరుగెత్తుకొచ్చారు.

దుప్పటి తొలగించబడింది!

అతనెవ్వరో కాదు. శ్రీహరి!

"శ్రీ హరీ"—గట్టిగా అరిచి మీద వాలాడు రావు. నుదుగు, వీపు, చేతులు, మోకాళ్ళు రక్తసిక్తాలయ్యాయి. వంటి మీద అక్కడక్కడా ముళ్ళు గుచ్చుకున్నాయి. నళినీ, భవానీప్రసాద్ అతనికి పరిచర్యలు చేస్తున్నారు. శ్రీహరికి తలవైపున నిలబడ్డ రాధ వైపు చూచాను. ఆమె తదేకంగా శ్రీ హరి ముఖం కేసి చూస్తూ చెమర్చిన కళ్ళను పైట కొంగుతో తుడుచుకుంటూంది.

"జీపు ఎలావుందో చూచి వస్తాను. సరైన కండిషన్లో వుంటే వీడ్ని యిప్పుడు హాస్పిటలుకు వేసుకుపోతాం." అని రావు బయ

శ్రీరాడు. అది నడక గాదు. పందెపు పరుగు లాంటిదే!

అరగంటలో జీపు శబ్దం వినిపించింది. పై భాగాలన్నీ వికృతంగా మారినా జీపు ప్రయాణానికి ఉపయుక్తంగానే వుంది. శ్రీహరిని జీపులో పడుకోబెట్టాం.

బయలుదేరేముందు నాకు ఒక్కసారి సంధ్యను చూడాలనిపించింది. ఆమె లైబ్రరీ గదిలో కూర్చునివుంది.

"వెళ్ళొస్తానండీ" అన్నాను.

ఆమె కుర్చీలోంచి లేస్తూ "జ్ఞాపకం వుంచండి. తరచూ కనిపిస్తూంటారుగా?..." అంటూ నమస్కరించింది.

"భగవంతుడు చల్లగా చూస్తే—నిత్యం మీ కళ్ళ ఎదుటే వుంటాను..." అంటూ అక్కణ్ణుంచి కదలి, చివాలున వెనుదిరిగాను.

"వెళ్ళేముందు మిమ్మల్ని ఒక్కమాట అడిగేందుకు సాహసిస్తున్నాను, క్షమిస్తారా."

"అడగండి."

"ఇంతవరకూ మీ రెవ్వరినైనా ప్రేమిస్తున్నారా?"

"అంటే."

"ఎప్పుడూ మీ సాన్నిధ్యంలో ఓ వ్యక్తి వుండాలని కోరుకుంటున్నారా?"

"అవు."

"ఆ వ్యక్తి ఎవరో..."

"మా నాన్న."

రాబోయే నవ్వును ఆపుకోగలిగాను.

"మీ నాన్నగాక మరో వ్యక్తి! మిమ్మల్ని చేరదీసి, లాలించి, నవ్వించి, కవ్వించి, సుఖదుఃఖాలను మీతో పంచుకుంటూ, మిమ్మల్ని ఆనందంలో ముంచెత్తగల వ్యక్తి మీకు ఎదురుగా వుండాలని మీ కెప్పుడూ అనిపించలేదూ?"

"ఈ క్షణం వరకూ లేదు. ఇప్పుడిప్పుడే అలాంటి అభిప్రాయం కలుగుతూ వుందేమో నేను చెప్పలేను."

"సరే. అయితే వెళ్ళొస్తాను సంధ్యగారూ" బరువుగా అడుగులు వేసుకొంటూ వెళ్ళాను. నా వెనకాల్నుంచి ఓ వేడి నిట్టూర్పు నాకు వినిపించకపోలేదు.

*　　*　　*

పదిహేను రోజుల తర్వాత శ్రీహరిని హాస్పిటలునుంచి యింటికి తీసుకు వచ్చారు. దూరానవుండే ముసలి తలిదండ్రులు బెంబేలు పడిపోతారేమోనని వాళ్ళకి విషయం తెలుపనే లేదు. ఆ పదిహేనురోజులూ రాధ శ్రీహరిని కంటికి రెప్పలా కాపాడింది. ఆమె చేసిన సేవతోనే శ్రీహరి కోలుకున్నాడనీ, తను చేసిన ఇంజక్షన్లూ, వాడిన మందులూ ఆమె సేవతో సమానంగావని డాక్టరు చెబుతుంటే రాధ సిగ్గుతో తల వాల్చేసింది.

ఆ మర్నాడు మా కందరికీ రావు యింట్లో విందు. ప్రత్యేకంగా అతిథు లెవ్వరూ లేరు నేనూ శ్రీహరీ తప్ప! ఆ విందుకుచేసిన ప్రతి పదార్థం పైనా శ్రీహరి దండయాత్ర చేశాడు. స్పెషల్‌గా తయారైన వంటకాలన్నీ తెగ మెచ్చుకుంటూ అరగించసాగాడు. పదిహేను రోజులుగా హాస్పిటల్లో తన జిహ్వ చచ్చిపోయిందన్నాడు. "ఈ స్పెషల్ వంటలేమిట్రా — మీ మొహం. ఆవకాయ వడ్డించనేలేదే! గోంగూర ఏదీ! పులిహోర చెయ్యనేలేదానలిని గారూ!" అంటూ వాడు వేరే లోకాల్ని పూర్తిగా విస్మరించాడు. రాధ చిరునవ్వుతో తృప్తిగా అతను కోరినవన్నీ వడ్డించసాగింది. నేను యిన్నాళ్ళూ శ్రీహరి యింతటి భోజన ప్రియుడన్న విషయం గమనించనేలేదు.

"ఏవిట్రోయ్! ఘటోత్కచా! కడుపులో కాస్త స్థలం వుండనీరా! తర్వాత అరటిపళ్ళుగూడా తినాలిట" అన్నాడు రావు.

"ఆహా! దానికేం లోటులేరా! అసలు నాది పాము కడుపు. నీకు తెలుసో లేదో!" అంటూ గట్టిగా నవ్వసాగాడు.

*　　*　　*

ఓ ఉదయాన నా గదిలో కిటికీలోంచి పులకరించే ప్రకృతిని చూస్తూ కూర్చుని, ఓవో మధురోహాల్లో మునిగి తేలుతున్నాను... ఇక కొన్నాళ్ళలో నా జీవితం పరిమళించబోతోంది... భవానీ ప్రసాద్ గారు చాలా కాలంగా ఓ పూలతోటను పెంచుతున్నారు. అయినా అతనికి దక్కే ఫలిత మేముంది—పాపం?......ఆ తోట నంటిపెట్టుకున్న సుగంధమంతా యెగిరి వచ్చి నన్ను కౌగలించుకున్నదంటే - అతనికి మిగిలేదేముంటుంది? వాసనలేని పూల తోట!...

నా వూహాలకు అంతరాయంగా మా ఇంటి ముందు ఓ కారు ఆగింది. దానిలో రావు దంపతులు, శ్రీహరి, రాధ వున్నారు.

శ్రీహరి "ఒరేయ్, రమణా!" అంటూ కేకలేయసాగాడు.

"ఏవిట్రా పొలికేకలు పెడుతున్నావ్? ఎక్కడికీ ప్రయాణం?" అన్నాను.

"త్వరగా తెముల్చుకు రారా! ఇవాళ భవానీ ప్రసాద్ గారింట్లో విందు" అన్నాడు హుషారుగా శ్రీహరి. వాడిలోని భోజన ప్రియత్వం దాచుకుందామనుకున్నా దాచుకునేదిగా కనుపించటం లేదు.

*　　*　　*

ఒక్క శ్రీహరే కాదు భోజనప్రియుడు. ఇంకా యీ ప్రపంచంమీద భోజనప్రియులు చాలమంది వున్నారన్న విషయం తర్వాత ఓ వారం రోజులకుగానీ నాకు తెలిసి రాలేదు.

ఆ రోజు నేనూ శ్రీహరీ చేతుల్లో శుభలేఖల కట్టలతో క్లబ్బులో ప్రవేశించాము. ఓ ఐదు నిమిషాల్లో మా యిద్దరి చేతుల్లోని శుభలేఖలన్నీ అయిపోయాయి.

ప్రతి మనిషికీ రెండు చేతులున్నాయి గదా! ఆ క్లబ్బులో వున్న వాళ్ళ ప్రతి చేతిలోనూ ఒకోక్క శుభలేఖ వుంది. అడ్డగీరల అమెరికన్ షర్టు వేసుకున్న మిత్రుడు కుడి చేతిలోని శుభలేఖ చూస్తూ "రమణమూర్తి-సంధ్య" అన్నాడు. ఎడంచేతిలోని శుభలేఖ చూస్తూ "శ్రీహరి-రాధ" అన్నాడు.

మరో ఖాదీసిల్కు లాల్చీవాలా చూస్తూ "ఓ చిన్న విషయం గమనించారా మీరు?" అన్నాడు.


"ఏమిటీ?" అన్నారు మిగిలినవారు.

"రెండు పెళ్ళిళ్ళు ఒకే లగ్నంలో జరిగితే రెంటికీ మేమెలా హాజరు కాగలమండీ?" అన్నాడు.

"రెండు పెళ్ళిళ్లూ ఒకే లగ్నంలో, ఒకే స్థలంలో జరుగుతాయి చూడండి - తిరుపతి కొండమీదేగా పెళ్ళి" విడమర్చి చెప్పాడు శ్రీహరి.

మరో భారీ మీసాల గాబర్డిన్ సూట్‌వాలా శుభలేఖను పరిశీలిస్తూ అన్నాడు—"అయితే ఒకే లగ్నంలో రెండు పెళ్ళిళ్ళు జరుగుతాయి గదా! ఒకే పూట రెండు విందు భోజనాలు చేయడం కొంచెం కష్టమేనే!" అంటూ డిగాలుగా సిగరెట్ పొగ వదలడం ప్రారంభించాడు.

క్లబ్బు నవ్వులతో ప్రతిధ్వనించింది. ★



జూల్స్ వెర్న్ నవల

80 రోజులలో భూప్రదక్షిణం

పదిమంది దృష్టిని ఆకర్షించాలని పాకులాడే మనిషి కాకపోయినా, లండన్ రిఫారం క్లబ్ సభ్యులలో ఫిలియాస్ ఫాగ్ ఒక విశిష్టత గడించుకున్నాడు. పదిమందీ పని గట్టుకు మరీ గమనించేటంత ప్రత్యేకతగల వారిలో ఫాగ్ అగ్రగణ్యుడు.

అందరూ అతన్ని ఎరిగినవారే అయినా అతనిగురించి ఎవరికీ ఏమీ తెలియదు. తెలిసిందల్లా అతడు చాలా మంచివాడనీ, నెమ్మదయినవాడనీ, పెద్దమనుషులలోకల్లా పెద్దమనిషనీను. ఇంకా తెలిసింగేమైనా ఉంటే, అది, ఫాగ్ నివసించే ఇల్లో— బార్లింగ్‌టన్ గార్డెన్స్‌లోని శావిల్ రోలో 7వ నంబరుది-ఒకప్పుడు షెరిడాన్ ఉండేవాడని. 63 ఏళ్ల నాడు, 1814 లో షెరిడాన్ అక్కడే చనిపోయాడు. నాటకకర్తగానే కాక గొప్ప వక్తగా షెరిడాన్‌కు పేరుంది. ఇంగ్లాండ్‌కు గర్వకారణులయిన వారిలో ఒకడు. (పార్లమెంటులో ఆయన ప్రసంగాలు వినేముందు, విన్న తరువాత ప్రతిపక్షాలవారు కూడా కరతాళధ్వనులు చేసేవారు). అంతటి వక్త, సందడిఅయిన మనిషి నివసించిన ఇంట్లో, అమిత మితభాషి, చిక్కుప్రశ్న లాంటి మనిషి ఫిలియాస్ ఫాగ్ ఉంటున్నాడు.

ఫిలియాస్ ఫాగ్ అచ్చంగా ఆంగ్లేయుడు అనడానికేమీ సందేహం లేదుగాని, 'లండనర్' అన్న బిరుదుమాత్రం అతనికి పూర్తిగా నప్పుతుందని తోచదు. అందుకు కావలసిన లక్షణాలేవీ కొట్టొచ్చినట్టు కనబడవు. స్టాక్ ఎక్స్చేంజిలోగాని, బాంకులలోగాని, భారీ పెట్టుబళ్లు తిరిగే 'రహదారుల'లో గాని ఫాగ్ ఎవరికీ కనబడ్డ పాపానపోలేదు. లండన్ రేవులోకి ఫిలియాస్ ఫాగ్ పేరిట ఓడలేవీ రాలేదు, పోలేదు. పెద్ద మనుషులలో ఒకడైనా, ప్రజాహితసంస్థలలోనూ, సభల్లోను హడావుడిగా తిరుగుతూండగా ఎవరూ అతన్ని చూడలేదు. లింకన్స్ ఇన్, గ్రేస్ ఇన్ వంటి హోటళ్ళలో ఫిలియాస్ ఫాగ్ పేరు చర్చకెక్కలేదు. అతడెన్నడూ రచ్చకెక్కి మాటాడలేదు. ఛాన్సరీ, క్వీన్స్ బెంచి వగైరా న్యాయస్థానాలలో ఎక్కడా అతడు అనర్గళంగా వాదించినట్టు ఎవరూ చెప్పుకోలేదు. పెద్ద పారిశ్రామికుడూ కాదు; వణిజుడూ కాదు; చిన్న వర్తకుడూ కాదు, భూస్వామి అనిందికి దాఖలాలు తెలీవు. రాయల్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ గ్రేట్ బ్రిటన్‌లో ఫిలియాస్ ఫాగ్ సభ్యుడు కాడు. ఆ బాపతు సంస్థలలోగాని రాజకీయ సాంస్కృతిక సంఘాలలోగాని, మహారాణి 'మహారాజ పోషకురాలు'గా ఉన్న లలిత కళాసమితిలోగాని సభ్యుడుగా చేరలేదు. ఒక్క ముక్కలో చెప్పాలంటే, హార్మోనిక్ సొసైటీ దగ్గర్నించి, విషకీటకవధయే ముఖ్యోద్యోగంగా పెట్టుకున్న ఎంటమలాజికల్ సొసైటీవరకూ - రాజధానిలో కోకొల్లలుగా ఉన్న అడ్డమైన సంఘాలలో ఏ ఒక్కదాంట్లోను అతడు సభ్యుడు కాడు.

ఫిలియాస్ ఫాగ్, ఒక్క రిఫారం క్లబ్బులో మాత్రం సభ్యుడు. అంతే.

తన కథా కమామిషూ బొత్తిగా ఎవరికీ అంతుపట్టనంత గుట్టుగా ఉంటున్న ఈ ఆసామిని, మాన్యమైన ఈ సంఘంలో ఎలా చేర్చుకున్నట్టు? అంటే, అందుకు సంజాయిషీ బారింగ్ బ్రదర్స్ వారి సిఫారసు. బారింగ్ బ్రదర్స్ ఖాతాదారులలో ఫాగ్ చాలా పెద్దవాడు. అతని సంతకం ఉన్న చెక్కుకి, చూసీ చూడగానే డబ్బు ఇచ్చేసేటంత విలువ వుంది. అతని ఖాతా ఎప్పుడూ

నాడూ

ఫిలియాస్ ఫాగ్‌లాగే మనము
రైళ్ళూ ఎక్కివెళ్తే భూప్రదక్షిణానికి
నాటికి నేటికి తేడా 22 రోజులన్న
వచ్చింది ఎక్కువగా నౌకాయానాలలో
ఉన్నాయి ఆ కాలంలో ఫాగ్ ...
రాకపోవడం ఒకవిశేషం.

ఈ క్రింది పట్టికలో ఈనాటి ...
నిర్వాహకసంస్థ ఇటీవల లెక్కకట్టి ఇ...

ప్రయాణం

లండన్‌నుండి బ్రిండిసీమీదుగా
సూయజ్‌కు (రైలుఓడ)
సూయజ్ నుండి బొంబాయికి (ఓడ)
బొంబాయినుండి కలకత్తా
కలకత్తానుండి హాంకాంగ్
హాంకాంగ్‌నుండి యొకొహామా
యొకొహామానుండి శాన్‌ఫ్రాన్సిస్కో
శాన్‌ఫ్రాన్సిస్కోనుండి న్యూయార్క్
న్యూయార్క్‌నుండి లండన్

నవలా, రచయితా:

"80 రోజులలో భూప్రదక్షిణం" అనేది 1872లో గొప్ప విడ్డూరం అయితే, అది విడ్డూరంగా చెప్పుకోవడం ఈ రోజున విడ్డూరం.



ఇవాళ భూప్రదక్షిణం అనేది ఏమీ విశేషం కాదు. తిరిగి రావడానికి 80 కాదుగదా, ఎనిమిది రోజులుకూడా అక్కరలేదు. అయినా, విడ్డూరాల విలువలు మారిపోతున్నా, నేటికీ లక్షలాది పాఠకులు ఈ కథను చదువుతునే ఉన్నారు; చెప్పుకుంటునే ఉన్నారు.

సైన్సు ఫిక్షన్‌లో ప్రపంచఖ్యాతి గాంచిన ఫ్రెంచి రచయిత జోల్స్‌వెర్న్‌కి ఇండియా అంటే చాలా మోజు; ఈ దేశం చూడాలన్న ఆసక్తి చిన్నప్పటినుండీ ఉండేది. పసితనంలో ఒకసారి ఇండియాకి వెళ్ళే ఓడ 'కోరాలీ' ఎక్కి బయల్దేరాడు. కాని అంతలోనే తండ్రి వచ్చి పట్టుకుపోవడం జరిగింది. '20 తౌజండ్ లీగ్స్ అండర్ ది సీ' (సాగరగర్భంలో సాహసయాత్ర పేరిట ఆంధ్రపత్రికలో వచ్చింది) నవలలో కెప్టెన్ నీమో భారతీయుడు. ఈ 'భూప్రదక్షిణం' కథలో ముఖ్యఘట్టాలు మనదేశంలోనే జరుగుతాయి. కథానాయిక శ్రీ యూదాభారతీయ వనిత.

ఫాగ్ అక్టోబరు 2-వ తేదీన భూప్రదక్షిణానికి ఉపక్రమించాడు. గాంధీజీ జన్మించినరోజుకూడా అదే. ఇలా ఈ రెండు సంఘటనలు విచిత్రంగా ఒకేతేదీన సంభవించాయి. గాంధీజీ మరో 80 సంవత్సరాలకు జన్మిస్తాడనగా వెర్న్ ఇండియాకు పారిపోవాలని ప్రయత్నించాడు. మహాత్ముడు పుట్టిన మూడు సంవత్సరాలకు ఫాగ్ ఇంగ్లాండ్‌నుంచి బయలుదేరాడు.!

అనువాదం: ఎస్. పార్థసారథి

నిండుగా ఉంటుంది. ఎన్నడూ నిండుకో లేదు.

అయితే ఇతగాడు బాగా ఉన్నవాడన్న

— నేడూ

., ఈరోజున అదేమార్గంలో ఓడలూ, ఎన్నాళ్ళు పడుతుంది? 58 రోజులు. మాట. భేరీజు వేసిచూస్తే, కాలం తలిని ునే. రైళ్ళు నాటికి నేటికి ఒక్కలాగే ు కోర్ల మీద ప్రయాణం చర్చకు

పయాణకాలాలు, ఒక ప్రముఖప్రయాణ ్చనవి.

1872లో	ఈనాడు
రోజులు	రోజులు
7 } 18 }	15
8	8
18	12
6 } 22 }	18
7	5
9	5
80	58

మాటే? అన్న మాటే. అందుకేమీ సందేహంలేదు. కాని, అతడు ఆడబ్బు ఎలా సంపాదించినదీ, ఊరిమీద సంగతులన్నీ తెలిసున్నవారికి కూడా తెలీదు. ఈ వైనం రాబట్టుకుందికి వాకబు చేయాలనుకున్నవారు అదేదో అతిగాడినే అడిగేదాం అనుకోవడం కన్న పొరబాటు ఉండదు. ఫాగ్ దుబారా మనిషి అనడానికి వీల్లేదు. దురాశాపరుడూ కాడు. పిసినిగొట్టు ఘటం ఎంత మాత్రం కాడు. ఎందుకంటే ఏదైనా ఒక సత్కార్యానికి, నలుగురికీ పనికొచ్చే దానికి డబ్బు కావాలంటే వెంటనే ఇచ్చేవాడు. ఆ ఇవ్వడం కూడా గుట్టు చప్పుడు కాకుండా ఇచ్చేవాడు. ఎన్నో సందర్భాలలో పేరు కూడా తెలీకుండా గుప్తదానాలు చేశాడు. మనిషి మితభాషి. ముభావంగా ఉండి, సాధ్యమైనంత తక్కువ మాట్లాడే వాడు. ఆ ముభావం ముభావంలా కనబడేది కాదు. ఇతగాడు రహస్యాల వల్మీకంలో దూరి కూర్చున్నాడనిపించేది. కాని అతని జీవితంలో దాపరికం ఏమీ లేదు. ఎటొచ్చి ప్రతిరోజూ పొద్దస్తమానం అతడి కార్యక్రమాలు ఒక్కలాగే ఉండేవి. రాకపోకలు, నిద్రాహారాలు రెండురెళ్లు నాలుగన్నంత ఖచ్చితంగా వేళ ప్రకారం నడిచేవి. అందువల్ల ఇదంతా చూస్తున్నవారికి, తమకు అంతా తెలుసునన్న తృప్తిలేక ఇంకా ఏదో ఉంటుంది... ఊహ, అగమిగే అన్న జిజ్ఞాస కలిగేది.

ఫాగ్, దేశాటనాలు చేసిఉంటాడా అంటే కావచ్చుననిపిస్తుంది. దేశాంతరవిషయాల గురించి అతనికి తెలిసినన్ని సంగతులు మరెవరికీ తెలీవు. ఏ దూరదేశంలోనో ఏ మూలమూలవూరో కొండో గుట్టో చర్చకువచ్చినా దానిగురించి అతను చెప్పేది వింటే, అతను అక్కడికి వెళ్ళి ఉండాలనీ, దాని పుట్టుపూర్వోత్తరాలు సర్వం తెలుసుకొని ఉండాలని అనిపిస్తుంది. ఎక్కడో ఎవడో ప్రయాణికుడు గల్లంతయిపోయాడనీ, ఆ మాట తెలియలేదనీ వార్త వచ్చినపుడు క్లబ్బులు దాని గురించి సవాలక్షవిధాలుగా ఊహాగానాలు చేస్తూవుంటే, ఫిలియాస్ ఫాగ్ మధ్యలో కలుగజేసుకుని మూడే మూడు ముక్కల్లో టూకీగా వాటినికొట్టి పారేసి అసలు సంగతి చెప్పేవాడు. అతను చెప్పిన జోస్యం, అతని ఊహ అక్షరాలా నిజమయ్యేవి. అలాటివి చూసినపుడు ఈ మనిషికి దివ్యదృష్టిలాటిదేదో ఉందనిపించేది. ఇతగాడు నేల నాలుగు చెరగులా—భౌతికంగా కాకపోతే మానసికంగానైనా—పర్యటన చేసి ఉంటాడనిపించేది.

అయితే ఒక్క విషయం అందరికీ తెలుసు. ఫిలియాస్ ఫాగ్ కొన్ని ఏళ్ళతరబడి లండన్‌లోనే ఉంటున్నాడు. ఊరు విడిచి వెళ్ళగా ఎవరూ చూడలేదు. అతన్ని కొంచెం బాగా ఎరిగున్నవారు, అతను ప్రతినిత్యం క్లబ్బునించి ఇంటి దాకాపోయే దారి విడిచి ఎన్నడూ మరో దారి తొక్కనేలేదని ఒట్టేసి మరీ చెబుతారు. అతని కాలక్షేపమల్లా పత్రికలు చదువుకోవడం, పేకాడడమూను. విస్ట్ ఆడుతాడు. మాటా పలుకూ లేకుండా ఆడే ఈ ఆట ఫాగ్ తత్వానికి బాగా నప్పింది. తరుచు అతనే గెలిచేవాడు. గెలిచిన డబ్బు మాత్రం ఎన్నడూ జేబులో వేసుకుని ఎరగడు. దానధర్మాలకి కేటాయించిన డబ్బులో కలిపేసేవాడు. నిజానికి ఫాగ్

డబ్బుకోసం పేకాడడు. ఆట పట్టింపుగల మనిషి. ఆట అతనికి ఓ పెద్ద సమస్యతో సమరంలాంటిది. ఎటొచ్చీ ఆ సమరం కదలకుండా మెదలకుండా కూర్చుని సాగించేది శ్రమకు, అలసటకు ఆస్కారం లేనిది. అతనికి తగినది

ఫిలియాస్ ఫాగ్ కు భార్యాబిడ్డలూ ఉన్నట్టు లేరు. ఇదేం లోపం కాదు. సంఘంలో చాల మంది గొప్పవాళ్ళు ఇలా వుంటారు. కాని ఫాగ్ కు బంధువులూ మిత్రులూ కూడా లేరు. ఇది కొంచెం అరుదే. విడ్డూరం లాటిదే. శావిల్ రోలోవున్న ఇంట్లో అతను ఒంటరిగా ఉంటాడు. ఆ ఇంట్లోకి ఎప్పుడూ ఎవరూ వెళ్ళ లేదు. అతనికి పనిపాటులు చేసిపెట్టడానికి ఒక్క నౌకరు మాత్రం ఉంటాడు. అన్నపానాలన్నీ క్లబ్‌లోనే. ఉదయం ఏ వేళకి ఉపాహారం తింటాడో, మధ్యాహ్నం భోజనమెప్పుడో అన్నీ గంటలూ నిముషాల ప్రకారం నిర్ణయించి క్లబ్‌వాళ్ళకి చెప్పి వుంచుతాడు. రోజూ అదే హాలులో అదే టేబుల్ మీద సరిగ్గా అదే వేళకు కూర్చుని మితంగా అరగిస్తాడు. సాటివాళ్ళకి గాని తోటివాళ్ళకి గాని పార్టీలు ఇవ్వడం అదీ లేదు. అపరిచితుల్ని మొహమాటానికి కూడా సహపంక్తికి పిలవడు. అంచేత ఉదయం బయల్దేర క్లబ్బుకి వస్తే సరిగా అర్ధరాత్రి వేళ పన్నెండో గంట కొట్టేసరికి మళ్ళీ ఇల్లు చేరుకోవడం, నిద్రపోవడం అంతే. క్లబ్బు సభ్యులలో కొంచెం గొప్పవాళ్ళ కోసం పడక గదులు కూడా అమర్చి వుంటాయి గాని ఫాగ్ ఏనాడూ అక్కడ నిద్రచెయ్యలేదు. మొత్తంమీద రోజుకి ఇరవైనాలుగు గంటలలోను స్నానాదికాలూ ముస్తాబులకయితేనేం నిద్రకయితేనేం సరిగా పదిగంటలసేపు మాత్రం ఇంట్లో ఉండేవాడు. క్లబ్‌లో ప్రవేశిస్తున్నా, భోజనాల హాలులోకి వెళ్ళినా, వరండాలో నడుస్తున్నా అతని నడక ఎప్పుడు తూకం తప్పేదికాదు. తూచిచూచి మరీ వేసే అడుగులో అంగుళం మేరకాని అరక్షణం సేపుగాని తభావతు ఉండదు. ఫలహారానికి కూర్చుంటే, క్లబ్‌లో అతిశ్రేష్ఠమైన వన్నీ అతని బల్లమీదకు వచ్చేవి. అతనికి ప్రత్యేకమైన పళ్ళేరాలలో గిన్నెలలో తెచ్చి వడ్డించేవారు. అతను సేవించే పానీయాలన్నీ మేలురకానివి. ఎక్కడా దొరకనివి. అప్పుడు తయారుకావడం లేదుగా అనిపించుకునేవి. వాటిని పదిలపరచడానికి అమెరికా సరోవరాలనించి మంచిమంచు కోలెడుడబ్బు పోసి కొని తెప్పించేవారు.

ఇలాటి సదుపాయాలు ఏర్పాటు చేసుకుని హాయిగా ఉండడం విడ్డూరమే అయితే అలా విడ్డూరంగాఉండడంకన్న మంచిపని మరొకటి లేదు.

శావిల్ రోలోని భవనం మరీ రాజప్రాసాదం లాటిదికాదు. కాని చాలా



పాస్పార్టూ



ఫిలియాస్‌ఫాగ్

సదుపాయంగా ఉంటుంది. గృహస్థుల దైనందినీయాలు గడియారపు ముల్లులా సాగేవి కాబట్టి ఇంట్లో నౌకర్ల సంఖ్య కూడా తగ్గిపోయింది. ఒక్కడు సరిపోతున్నాడు. ఆ ఒక్కడినీ, ఫిలియాస్ ఫాగ్ తనకు అవసరమైన ప్రకారం, ఎప్పుడూ ఒక్కక్షణం కూడా వేళ తప్పకుండా పనులు చేసుకుపోయే పద్ధతులలో పెట్టి నడుపుతాడు. ఇవాళ–అక్టోబరు 2-వ తేదీన, ఫాగ్ తన నౌకరు జేమ్స్ ఫార్‌స్టర్‌ని బర్తరఫ్ చేశాడు. కారణం క్రమత్వంలో పొరబాటుజరగడమే. గడ్డం చేసుకుందికి తేవలసిన వేడినీళ్ళ ఉష్ణోగ్రత 86 డిగ్రీలు ఫారన్‌హీట్ ఉండవలసి ఉండగా అతను తెచ్చినవి 84 డిగ్రీలే ఉన్నాయి. ఫార్‌స్టర్ స్థానే ఇవాళ కొత్త నౌకరు వస్తున్నాడు. పదకొండు పదకొండున్నరమధ్య రావలసిందని చెప్పాడు ఫాగ్... ఆమనిషి రావలసినవేళ అయింది.

ఫిలియాస్ ఫాగ్ తనవాలు కుర్చీలో నిటారుగా కూర్చున్నాడు. కవాతులో సైనికుడిలా కాళ్ళు రెండు దగ్గరగాపెట్టి, చేతులు మోకాళ్ళమీద పెట్టి, వెన్ను తిన్నగా తల నిటారుగా కూర్చుని కన్నార్పకుండా గోడ గడియారం ముల్లు కేసి చూస్తున్నాడు. గడియారం సామాన్యమైందికాదు. లోపల మరలెన్ని ఉంటాయో బయట ముళ్ళుఅన్నీ ఉన్నట్టున్నాయి—గంటలు, నిముషాలు, సెకండ్లు చూపించేవీ, వారం పేరూ, ఆ నెలలో తేదీ సంవత్సరం ఏదీ తెలియజెప్పేవన్నీ ఉన్నాయి. సరిగ్గా పదకొండు తరవాత అరగంట కొట్టగానే ఫిలియాస్ ఫాగ్ రివాజు ప్రకారం లేచి బయల్దేరి క్లబ్బుకి వెళ్ళిపోతాడు.

అంతలో గది తలుపుమీద చప్పుడు వినబడింది.

బర్తరఫు అయిన నౌకరు జేమ్స్‌ఫార్‌స్టర్ లోపలికి వచ్చాడు. "కొత్త నౌకరువచ్చాడు" అన్నాడు.

30 ఏళ్ళ వయసుగల ఆసామి ముందుకు వచ్చి, వంగి వందనం చేశాడు.

"నువ్వు ఫ్రెంచివాడివికదూ? నీ పేరు జాన్. అవునా?" అన్నాడు ఫిలియాస్ ఫాగ్.

"తమరు మరోలా అనుకోపోతే చెబుతాను. జాన్ కాదు జీన్." అన్నాడు కొత్త అతను.

అతని పేరు జీన్ పాస్పార్టూ.

"ఈ యింటి పేరొకటి నన్ను పట్టుకు వెళ్ళాడుతోందండి. ఆమధ్య వ్యాపారం చేస్తూ ఉండగా మానుకోవాలని బుద్ధి పుట్టింది. అందుకు తగ్గట్టే ఈ పేరూ ఆ బుద్ధికి మద్దతిచ్చింది. అయ్యా, జామటుకు నేను, నేనుచాలామంచి వాణ్ణనీ మర్యాదస్తుణ్ణనీ అనుకుంటాను. ఉన్నమాట చెప్పాలంటే చాలారకాలఉద్యోగాలు చేశాను. ఊళ్ళవెంట గానసభలు చేస్తూ తిరిగాను. సర్కస్‌లో గుర్రాలెక్కి సవారి చేశాను. తాడుమీద నడిచాను. డాన్సు కూడా చేశాను. తాడుమీద లెండి. తరవాత కొన్నాళ్ళు కసరత్తు మేష్టరుగా ఉండి నా విద్యను పలుగురికి నేర్పాను. చిట్టచివరి ఉద్యోగం పారిస్‌లో, సర్జంట్ ఫైర్‌మన్‌గా. ఫ్రాంసు వదిలేసివచ్చి ఏడేళ్ళయిందండి ఏదో

మీ కుటుంబం చాటున నీడపట్టున కుదురుగా ఉండాలనిపించింది. ఈ దేశంలోనే వాలెట్‌గా పనిచేశాను. ఈ మధ్య ఉద్యోగం లేక వెతుకుతూఉంటే మీ పేరువినబడింది. ఈ దేశం మొత్తంమీద తమరు చాలా కరెక్టయిన వారని గొప్పగా చెప్పుకుంటారు. మీ నీడన ఉంటే మీతోబాటే జీవితం చాలా సాఫీగా ప్రశాంతంగా సాగుతుందని, ఇంగ్లాండు మొత్తంమీద తమరిలా స్థిరపడ్డవారు బహు అరుదనీ తెలిసి తమరి చాటున తాపీగా బతుకు వెళ్ళబుచ్చుకోవచ్చునన్న ఆశతో, ఆఖరికి మా యింటి పేరు పాస్పార్తూ కూడా మెల్లిగా మర్చిపోవచ్చునన్న ఊహతో తమ దర్శనానికి వచ్చానండి" అన్నాడు జీన్ పాస్పార్తూ.

"పాస్పార్తూ పేరు బాగానే ఉంది. శ్లోకం పేచీ లేదు. నీ గురించి నాకు సిఫార్సులు వచ్చాయి. మంచివాడివనే చెబుతున్నారు. నా దగ్గిరుండడానికి షరతులు తెలుసుగా?" అన్నాడు ఫాగ్.

"చిత్తం."

"మంచిది. నీ గడియారంలో టైమెంత?"

"పదకొండుగంటల ఇరవై రెండు నిముషాలండి" అన్నాడు పాస్పార్తూ—లోతైన కోటుజేబులోంచి ఒక పెద్ద వెండి వాచి తీసి చూచి.

"నీ టైము వెనకబడింది." అన్నాడు ఫాగ్.

"మన్నించండి. అలా ఎప్పుడూ జరగదు."

"నాలుగు నిమిషాలు స్లో. ఫరవాలేదు. నా టైముకీ నీ టైముకీ తేడా ఎంతో తెలిస్తే చాలు. సరే, ఈ క్షణంనించి—1872వ సంవత్సరం అక్టోబరు 2 బుధవారం ఉదయం పదకొండు గంటల మీద ఇరవై తొమ్మిదో నిముషంనించి నువ్వు పనిలో చేరినట్టే."

ఈ ముక్క చెప్పేసి, వెంటనే లేచి నిలబడి ఎడంచేత్తో టోపీ అందుకుని యాంత్రికంగా తలకి పెట్టుకుని మారుమాట లేకుండా బయల్దేరి క్లబ్బుకి వెళ్లిపోయాడు ఫిలియాస్ ఫాగ్.

పాస్పార్తూ కదలకుండా నిలబడ్డాడు. వీధి తలుపు మూసుకున్న చప్పుడు వినబడింది. యజమాని బయటికి వెళ్తున్నాడన్నమాట. ఇంకోక్షణం ఆగి తలుపు మళ్లీ మూసుకున్నట్టయింది. పాతనౌకరు వెళ్లిపోతున్నాడన్నమాట. ఆ తరవాత ఆ యింట్లో పాస్పార్తూ ఒక్కడూ మిగిలిపోయాడు.

2

"సెహబాస్! మన కొత్త యజమానిగారంత చెలాకీగా హుషారుగా ఉండే పెద్ద మనుషుల్ని మళ్ళీ చూడాలంటే మడాం టుసాడ్ భవనంలోనే చూడాలి." అనుకున్నాడు పాస్పార్తూ.


ఆ పెద్ద మనుషుల్ని చూడ్డానికి రోజూ

తండలకొద్దీ జనం వెళ్తు ఉంటారు. ఆ పెద్ద మనుషులు ఎటొచ్చీ మనుషులు కారు. మైనపు బొమ్మలు. పోలికకేమీ తక్కువలేదు. మాట మటుకే లోటు.

తను ఉద్యోగం అడిగిన రెండు మూడు నిముషాలలోనూ పాస్పార్తూ తన కొత్త యజమానిని పరీక్షగా చూసుకున్నాడు. వ్యవధి తక్కువైనా జాగ్రత్తగానే పరిశీలించాడు.

80 రోజులలో భూ ప్రదక్షిణం

యజమానికి 40 ఏళ్ళు ఉండవచ్చు. కొద్దిగా బొద్దుగా ఉన్నట్టున్నా పొడుగైన విగ్రహమే. చక్కని ముఖం. అందంగా తిరుగా ఉంది. జుట్టు, మీసాలూ కూడా పల్చనే. నుదురు విదురుగా ఉంది. కణతల దగ్గిర గాని కళ్ళ పక్క గాని ముడతలేవీ లేవు. మొహంలో ఎరుపుదాలు తక్కువ. తెల్లగా ఉంది. పలువరుస మనోహరంగా ఉంది. శ్రమిస్తున్నా విశ్రమిస్తున్నట్టుండే తరహా, తాహాతు ఈ మనిషిలో పుష్కలంగా కనిపిస్తున్నాయి.



మాటకన్న చేత ముఖ్యమని ఎంచి పనిచేసుకు పోయేవారిలో ఈ లక్షణం కనిపిస్తుందని శరీర శాస్త్రజ్ఞులు అంటారు. ఈ మనిషి నెమ్మదస్తుడు. నిదానం బాగా ఉంది. చూపు సూటిగా ఉంది. రెప్పలల్లార్చడు. కళ్ళు చికిలించడు. ఎక్కడా తొణుకూ బెణుకూ లేకుండా నిండుగా నిదానంగా తీర్చి దిద్దినట్టుంటే ఈ కోవ ఆంగ్లేయులు బ్రిటన్‌లో తగుచు తటసపడుతు నేఉంటారు. అంగాంగం తూకంగా లయబద్ధంగా వెంబ్రుకవాసికూడా తప్పని క్రొనోమీటర్ లా క్రమబద్ధంగా నడుస్తుంది. ఫిలియాస్ ఫాగ్ అంటే, క్రమబద్ధత మూర్తీభవించినట్టుంటాడు. అతని కాళ్ళు చేతులు కదలడంలో కదలకపోవడంలో ఈ విషయం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. జంతువులకి లాగే మనుష్యులక్కీ ఈ అంగవిన్యాసాలే వాళ్ళ వాళ్ళ ప్రవృత్తులను భావాలను ప్రకటిస్తారు.

ఫిలియాస్ ఫాగ్ ఎప్పుడూ రెండు రెట్లు నాలుగు అయితీరుతుందని తెలిసినవాడిలా ధీమాగా నడుస్తాడు. ఎన్నడూ కంగారు పడడు. ఎప్పుడూ సర్వసంసిద్ధుడుగా ఉంటాడు. అడుగుతీసి అడుగు వెయ్యడానికి వెయ్యకపోవడానికీ కారణం ఉంటుంది: పొదుపరితనం ఉంటుంది. కావలసినదానికన్న ఒక్క అడుగు ఎక్కువ పడదు. ఎప్పుడూ, అన్నిటికన్న దగ్గరదారిలోనే వెళ్తాడు. అనవసరంగా ఎటూ చూడడు. పనిలేందే పన్నెత్తి పలకడు, కన్నెత్తి చూడడు. కంగారు, భయం, బాధ, జాలి, దైన్యంవంటి మనోభావాలు ఎన్నడూ అతని ముఖంలో కనబడవు. కాసకూడా తొందరపడకుండా నిదానంగా వెళ్ళినా, వెళ్ళవలసిన చోటుకి వేళకి చేరుకుంటాడు. అయితే ఇది అతనికి చెల్లిందీ అంటే అందుకు కారణం ఉంది. అతనికి సంసారం బెడదలులేవు ఉద్యోగ వ్యాపారాల గొడవలు లేవు. సమాజంలో సభ్యుడిగా సాటివారితో తోటివారితో ఇచ్చిపుచ్చుకోడాలూ, వెళ్ళి రావడాలూ లేవు. జీవితంలో ప్రతివాడికీ కాస్తోకూస్తో మరొకడితో ఒరిపిడి తప్పదని అతనికి తెలుసు. అందుకే అతను ఎవరికీ ఢీకొట్టడు. పూసుకు తిరగడు. రాపిడికి అస్కారం ఇవ్వడు.

జీన్ పాస్పార్టూ. పారిస్ వాసి. నిసలైన పారిస్ పౌరుడు. ఇంగ్లాండు వచ్చి, ఐదేళ్లుగా వెతుకుతున్నాడు కాస్త స్థిరపడ్డ గృహస్థు దొరికితే అంటిపెట్టుకు పడుందామని. కొన్నాళ్లు వాలెట్ గా పనిచేశాడు. అయితే రొమ్ము విరుచుకుని, తల గీరగా పైకెత్తి తేరిపార చూస్తూ ధీమాగా గర్వంగా తిరిగే సజ్జులోవాడు కాదు. అలాటివాళ్లు చాలమంది ఉత్తి తెలివితక్కువ జనం అయుంటారు. పాస్పార్టూ మంచివాడు. ఒద్దిక, వినయం ఉట్టిపడే విగ్రహం. పెదిమలు చూసేవాడికంటికి ఎదగాగా కనిపిస్తాయి. మధురమైన దాన్ని ఆస్వాదించడానికి మధురాధరాలను ఉపలాలించడానికి సిద్ధంగా ఉన్నట్టుంటాయి. మనిషి, చెప్పినట్టు విని చెప్పినపని చేసుకుపోగలవాడిలా కనిపిస్తాడు. సాధువు. తలతీరుగా గుండ్రంగా ఉంటుంది. మనకి కావలసినవాడి మొహంలా ఉంటుంది. అతని కళ్లు - నీలంగా ఉంటాయి. మొహం కొంచెం బొద్దుగా, తనబుగ్గలు తనకి కనబడే పాటి ఉంటుంది. మనిషి గులాబీచాయలో ఉంటాడు. విశాలమైన ఛాతీ, నిండైన విగ్రహం. కండలు బలంగా బలంగా ఉంటాయి. చిన్నినాడు కసరత్తుచేసిన శాల్తీ కాబట్టి అందులో భీమబలం ఇమిడి ఉంది. జుట్టు కొద్దిగా వంపులు తిరిగే ఉంటుంది. మినర్వా కురులు ముడువడంలో ప్రాచీన శిల్పులు పదెనిమిది పద్ధతుల్లో పోకడలు పోతే పాస్పార్టుకు మాత్రం ఒకటే చిట్కా ఉంది; ఒక పెద్ద పళ్లదువ్వెన తీసుకొని మూడేంటే మూడుసార్లుదువ్వుకోవడం. అంతే వేణీసంహారం సమాప్తం.

ఎప్పుడూ ఉత్సాహం ఉప్పొంగే ఈ మనిషికీ ఫిలియాస్ ఫాగ్ కి పొసగుతుందని అతిశయోక్తులు మాటాడే మనిషికూడా అనలేడు. ఈ యజమానికి కావలసిన లక్షణాలూ అలవాట్లూ నూటికి నూరుపాళ్లూ ఈ బంటులో ఉంటాయా? ఏమో, చూడాలి. కొన్నాళ్లు నౌకరీ సాగినమీదట అది తేలాలి. పాస్పార్టుకూడా పూర్వపు మనిషి కాడు. తిరిగినన్నాళ్లు తిరిగాడు. ఇపుడు స్థిమితంగా ఒకచోట ఉందామనుకుంటున్నాడు. ఇంగ్లీషువాళ్లు చాలా ఖచితమైన మనుషులనీ, క్రమశిక్షణ, నిదానం వారిలో పుష్కలంగా ఉన్నాయనీ అంతా మెచ్చుకోగా విని ఈ దేశంలో తనకితగిన పంచ దొరుకుతుందని ఆశపడివచ్చాడు. వచ్చింది లగాయతు నేటివరకూ అతనికి మంచిగోజు కుదరలేదు. అదృష్టం అపేక్షతో ఆదరించలేదు. అవస్థలు పడ్డాడు. ఈ ఐదేళ్లలోను పాస్పార్టూ చాలా ఇళ్ళలో నౌకరీచేశాడు. ఏ ఒక్కచోట స్థిరపడలేక పోయాడు. ప్రతిచోటా యజమానులు తిక్కమనుషులే దొరికారు.

> స్నేహితుడు:- డబ్బు చేసుకోటానికి చాలా మార్గాలున్నాయి. కాని వాటిలో న్యాయమైన మార్గం ఒక్కటే.
>
> ధనికుడు:- ఏమిటది?
>
> స్నేహితుడు:- చూశావా? నీకది తెలియదనినాకు ముందే తెలుసు!
>
> కె. వెంకటరెడ్డి (సర్వేపల్లి)

వేళపట్టున తినడం తిరగడం లేదు. ఏదో ఒక ఓఘాయిత్యంలో దిగబడడం లేదా ఊళ్ళ వెంట అదేపనిగా తిరగడం. ఇవన్నీ పాస్పార్టూకు సరిపడలేదు. ఇక్కడికివచ్చే ముందు, ఒక పార్లమెంటు సభ్యుడి దగ్గర పనిచేశాడు. లార్డ్ లాంగ్స్ ఫెరీ. చిన్నవాడే, చిన్నవాడు కాబట్టే నేమో నిశాచరుడై పోయాడు. రాత్రి తెల్లవార్లూ ఎక్కడో - హేమార్కెట్ ప్రాంతాల్లో తిరిగేవాడు. వచ్చేటప్పుడు సాధారణంగా ఒంటరిగా వచ్చేవాడు కాడు. స్పృహలేనందువల్ల పోలీసులు మోసుకువచ్చి పడేసేవారు. పాస్పార్టూకి ఈ వరస నచ్చలేదు. యజమానిని గౌరవించవలెను అనేతత్వం అతనిది. తనకి ఆయన పట్ల గౌరవం పోతుందన్న భయం చొప్పున సాహసించి ఒకటి రెండుసార్లు మృదువుగానే తన అభిప్రాయాలు ప్రకటించాడు. అవి విన్న యజమాని ఆనందంతో పొంగిపోలేదు. కృతజ్ఞత ప్రకటించలేదు. ఆమాట కాస్తే ఆగ్రహించాడు. చివరకి పాస్పార్టూ అక్కడనించి తప్పుకున్నాడు. ఈ లోపలే ఫిలియాస్ ఫాగ్ అనే పెద్దమనిషి ఒక నౌకరు కోసం ప్రయత్నిస్తున్నాడని తెలిసింది. ఆయన గురించి ఇతడు వాకబుచేశాడు. దైనందనీయాలు గంటలూ నిముషాల ప్రకారం నడిపేవాడూ, ఆరునూరయినా వేళకి ఇల్లు చేరేవాడు, ఇంట్లోతప్ప మరెక్కడా పక్క వెయ్యనివాడు, ఎన్నడూ ఊరు వదిలి వెళ్లనివాడూ, ఎప్పుడూ, ఒక్క గోజుకూడా హాజరు కావలసిన చోట గైరుహాజరు కానివాడూ అంటూ చెప్పుకొచ్చారు శ్రీ ఫాగ్ గురించి. ఇంతకన్నా తగిన మనిషి ఇంకెక్కడా దొరకడని వెంటనే బయల్దేరివచ్చి ఇక్కడ కొలువుకి కుదిరాడు పాస్పార్టూ.

* * *

పదకొండున్నరకి యజమానీ పాతనౌకరూ వెళ్ళిపోగానే ఇల్లూ వాకిలీ ఓసారి చూసుకుందికి సావకాశం కొలు తెలుసుకుందికీ బయలేరాడు పాస్పార్టూ నేలమాడిగ దగ్గిర్నించి పొగగొట్టందాకా అన్నిగదులూ చూశాడు. ఇల్లు శుభ్రంగావుంది. వసతులుబాగున్నాయి. నౌకర్ల బసకి సదుపాయాలు పాస్పార్టూకి బాగా నచ్చాయి. మొత్తంమీద ఇల్లంతా చక్కని నత్తగుల్లలా పొందికగా ఉంది. దీపాలకూ, ఇల్లు వెచ్చగా ఉండడానికీ హైడ్రోజన్ గాస్ గొట్టాలు చక్కగా అమర్చి ఉన్నాయి. రెండో అంతస్తులో, తనకోసం కేటాయించి ఉన్న గదిని సులువుగానే కనుక్కున్నాడు పాస్పార్టూ. తనకు నచ్చింది. ఎలక్ట్రిక్ గంటలూ, క్రిందిగదుల్లో వాళ్లతో మాట్లాడడానికి ఉత్తర్వులు వినడానికి గొట్టాలూ అన్నీ అమరికగా ఉన్నాయి. గదిలో ఒక ఎలెక్ట్రిక్ గడియారం వుంది. దానికీ యజమానిగదిలో గడియారానికీ జంట. ఆ రెండు ఏకగ్రీవంగా గంటలు కొడతాయి.

కండ్లు కొడతాయి. "భేష్! భేష్!" అనుకున్నాడు పాస్పార్టు.

ఆగడియారం పైనే ఒక నోటీసు అతికించి ఉంది. ప్రతిరోజూ తను చేయాల్సిన పనులన్నీ విపులంగా రాసి ఉన్నాయి. సేవా కార్యక్రమం సరిగ్గా ఎనిమిదిగంటలకి అంటే యజమాని నిద్రలేచే వేళకి—ఆరంభం అవుతుంది; పదకొండున్నరకల్లా—అంటే ఫిలియాస్ ఫాగ్ క్లబ్బుకు బయల్దేరి వెళ్లిపోయే నిముషంతో పూర్తిఅవుతుంది. ఈ నాలుగున్నర గంటలలోనూ నౌకరు చేయవలసిన పనులు వివరంగా ఉన్నాయి. సరిగ్గా ఎనిమిది గంటల ఇరవై మూడునిముషాలకి కాల్చిన రొట్టె, టీనీరుఇవ్వడం. తొమ్మిదీ ముప్ఫై

80 రోజులలో భూప్రదక్షిణం

ఏడుకల్లా గడ్డం చేసుకుందికి నీళ్లుఅందించడం. పదిగంటలకి 20నిముషా లుందనగా స్నానాదికాలకు ఏర్పాట్లు. ఇదీ వరస. ఫాగ్ పదకొండున్నరకి వెళ్లిపోతే రాత్రిసరిగ్గాపన్నెండింటికి తిరిగివస్తాడు. అంతవరకూ ఏమేమి జరగాలో అవి. జరగవలసిన పనులు, రాగల చిక్కులు, మార్గాంతరాలూ అన్నీ సమగ్రంగా ఊహించి, క్రమబద్ధంఅయిన పద్ధతులుసహా స్పష్టంగా వివరంగా రాసి ఉన్నాయి. ఈ కార్యక్రమం యావత్తూ క్షుణ్ణంగాచదువుకుని పాస్పార్టూ పుష్పాంగిపోయాడు. ఉత్సాహంగా మళ్లీమళ్లీ చూసుకుని అన్నీ కూలంకషంగా అర్థం చేసుకుని కంఠపట్టించుకున్నాడు.

తరువాత ఫిలియాస్ ఫాగ్ దుస్తులగది చూచాడు. అద్భుతంగావుంది. మంచి అభిరుచి కనిపించింది బట్టల ఎన్నికలో. అన్ని రకాలవీ సమృద్ధిగా ఎక్కడా లోటు లేకుండా ఉన్నాయి. పాంటు, కోటు, వెస్టు అన్నిటికీ నెంబర్లు వేసిఉన్నాయి.

ఒక రిజిస్టరులో నెంబర్లవారీగా ఏయే దుస్తులు ఏయే తేదీలలో వేసుకోవాలో—ఆయా ఋతువులను వాతావరణాన్ని బట్టి నిర్ణయించి, వ్రాసిఉంది. అలాగే బూట్లకికూడా,

మొత్తంమీద, ఒకప్పుడు—ప్రసిద్ధుడైనా ఆర్థికంగా చితికిపోయిన—షెరిడాన్ నివసించినకాలంలో బహుశా గంద్రగోళంగా, చిందరవందరగా చీకాకుగా ఉండి ఉంటుందనిపించే ఈ ఇల్లు—ఈరోజున చాలా శుభ్రంగా పొందికగా అమర్చిన హంగులూ చేసిన వసతులూ చూస్తే ప్రాణానికి హాయిగా ఉంటుంది. ఈ యింట్లో ఇప్పుడు పఠన మందిరం అనేదేదీలేదు. పఠించడానికి పుస్తకాలూ లేవు. ఉన్నా ఫిలియాస్ ఫాగ్ కి అవి ఎలాగా పనికిరావు. ఆయన చదువుకుందికి క్లబ్బులో రెండు పుస్తక భాండాగారాలున్నాయి. ఒకదాంట్లో అన్నీ సాహిత్య గ్రంథాలు. రెండో దాంట్లోవన్నీ న్యాయ శాస్త్రానికీ రాజకీయాలకీ సంబంధించినవి.

ఫాగ్ పడకగదిలో ఏమంత పెద్దదీ బొత్తిగా చిన్నదీకాని ఇనపపెట్టె ఉంది. దొంగలకి లొంగకుండా, అన్ని ప్రమాదాలకీ గురికాకుండా ఉండేలా కట్టుదిట్టంగా నిర్మించినది. ఇంట్లో ఆయుధాలలాటివి—తరిమి కొట్టడానికిగాని, పోట్లాటకు పనికొచ్చేవిగాని, ఏవీలేవు. అక్కడున్నవి ఏవిచూసినా, ఈ ఇంట్లో వాళ్లు చాలా ప్రశాంతంగా సాఫీగా జీవించే వాళ్లనిపిస్తుంది.

ఇల్లంతా నలుమూలలా శ్రద్ధగా పరిశీలించడం పూర్తి అయేసరికి పాస్పార్టూ సంతోషంతో చిందులు తొక్కాడు. "బ్రహ్మాండంగా ఉంది! సరిగా నాకు తగ్గ చోటు. ఈ యజమానికీ నాకూ మాటా మనసు అద్భుతంగా కలిసిపోతాయి. నిసలైన గూటిచిలక దొరికింది. అంతా నియమం ప్రకారం నడుచుకునేమనిషి! మనిషేనిటి. నికార్సయిన మరమనిషి. ఇలాటి మరమనిషికి చాకిరీ చెయ్యడానికి ఏమంతకూడా చింతక్కరలేదు" అనుకున్నాడు హుషారుగా.

3

పదకొండున్నరకి ఇంటిదగ్గిర బయల్దేరిన ఫిలియాస్ ఫాగ్, సరిగ్గా తన ఎడమపాదం ముందు 575 సార్లు కుడికాలూ, కుడిపాదం ముందు 576 సార్లు ఎడమపాదం పెట్టేసరికి రిఫారంక్లబ్ చేరుకున్నాడు. పాల్ మాల్ లో ఉన్న ఆ క్లబ్బుభవనం బ్రహ్మాండమైనది. విశాలంగా ఎత్తుగా ఠీవిగా ఉంటుంది. నిర్మాణానికి 30 లక్షలు పైమాటగానే ఖర్చయింది.

లోపలికివెళ్లగానే ఫాగ్ తిన్నగా భోజనాలగదికి చేరుకున్నాడు. విశాలంగాఉంది. తొమ్మిది పెద్ద కిటికీలలోంచి గాలి వెల్తురూ ధారాళంగా వస్తున్నాయి. అవతల తోట. హేమంతం ఆరంభమై మెల్లగా చెట్లను దులిపేస్తోంది. ఫాగ్ తనది రోజూ రివాజైన చోట, అదే బల్లదగ్గిర కూర్చున్నాడు. అలవాటుప్రకారం వరసవారీగా బ్రెక్ ఫాస్ట్ ఆరగింపు కానిచ్చాడు.

పన్నెండూ నలభైయేడు నిముషాలకు లేచి హాలువేపు అడుగులువేశాడు. హాలు చాలా విశాలంగా ఉంటుంది. మంచి వర్ణ చిత్రాలు చక్కని చట్రాలలో బిగించి అలంకరించిఉన్నాయి. అక్కడ ఒక నౌకరు వచ్చి ఫాగ్ కు టైమ్స్ పత్రిక, మడత కొయ్యనిది అందించాడు. ఆ పత్రిక మడతలువిప్పి పుటలు సరిగ్గా కొయ్యడం చాలా కష్టమైన పని. ఓర్పూ నేర్పూ కావాలి. అందులో చెయి తిరిగినమనిషి ఫాగ్. నెమ్మదిగా ఆ పని చేసి చదువుకోవడం ఆరంభించాడు. మధ్యాహ్నం మూడుమ్ముప్పావుదాకా పత్రికాపఠనం జరిగింది. ఆ తరవాత స్టాండర్డ్ పత్రిక చేతబట్టాడు. భోజనాల వేళదాకా కాలక్షేపం.

తిరిగి ఐదూనలభై నిముషాలకు మళ్లీ హాలులోకివచ్చి కూర్చుని మార్నింగ్ క్రానికల్ పత్రికలో మునిగిపోయాడు.

ఇంకో అరగంట జరిగేసరికి క్లబ్బుసభ్యులు ఒక్కొక్కరే రాసాగారు. గదిలో నెగడు దగ్గరచేరి కూర్చున్నారు. వాళ్లు ఫిలియాస్ తో రోజూ రివాజుగా పేక ఆడేమిత్రులు. అతనికిలాగే వాళ్లకీ విస్ట్ అంటే మహామోజు. ఒకాయన ఆండ్రూ స్టువర్-ఇంజనీరు. ఇద్దరు బాంకర్లు-జాన్ సలివాన్, శామ్యూల్ ఫాలెన్టిన్; మరొక అతను వైన్ విస్కీల ఉత్పత్తిదారుడు థామస్ ఫ్లానగన్; ఐదో మిత్రుడు గాతియర్ రాల్ఫ్. బాంక్ ఆఫ్ ఇంగ్లండ్ డైరెక్టర్లలో ఒకడు. వీరంతా గొప్పవారు. గౌరవనీయులు, అంతేక్లబ్ సభ్యులలో ఎంచినా గొప్పవారే. ఫిలియాస్ఫాగ్ వర్గంలో ఆర్థిక వాణిజ్యరంగాలకు చెందిన అగ్రగణ్యులు.

"ఆయితే ఆ దొంగతనం సంగతేమిటంటావు?" అన్నాడు థామస్ ఫ్లానగన్, రాల్ఫ్ కేసిచూసి.

"అయేందు కేముంది. బాంకుకి ఆడబ్బునష్టమన్నమాటే." అన్నాడు ఆండ్రూ స్టువర్ట్.

గాతియర్ రాల్ఫ్ ఒప్పుకోలేదు.

"బాంకు నష్టపోదు సరిగదా దొంగనిపట్టి తీరుతామని నా నమ్మకం. డిటెక్టివుల్ని, మంచిగట్టివాళ్ళని అప్పుడే అమెరికా, యూరపులకు పంపించారు. జనం ఓడలు ఎక్కేదిగే రేవులన్నిటికీ ఒక్కొక్కళ్లని పంపి ఆరాలు తీయిస్తున్నారు" అన్నాడు.

"కాని, మరి మీకా దొంగ ఎలావుంటాడో ఏవిటో తెలుసా?" అని అడిగాడు స్టువర్ట్.



చిత్రకారుడు: ఎస్. ప్రకాశరావు
(అనకాపల్లి)

"అసలతను దొంగకాడు. ఆ మాట గుర్తుంచుకోండి" అన్నాడు రాల్ఫ్ కొంచెం తీవ్రంగా.

"బావుంది. 55 వేల పౌండ్లు బాంకునోట్లను ఎత్తుకుపోయిన పెద్దమనిషి దొంగకాకపోవడం ఏమిటి?"

"కాడు" అన్నాడు రాల్ఫ్.

"అయితే అతనేమన్నా పారిశ్రామికుడా?" అన్నాడు సలివాన్.

"అతను పెద్దమనిషి అని మార్నింగ్ క్రానికల్ ధాటీగా చెబుతోంది."

ఈ ముక్క అన్నది మరెవరూ కాదు. ఫిలియాస్ ఫాగ్ తన చుట్టూరా కుప్పలుగా ఉన్న పత్రికల గుట్టలోంచి తల పైకెత్తి ఈ మాట చెబుతూనే మిత్రులందరికీ అభివాదం చేశాడు ఫాగ్. బ్రిటిష్ పత్రికలన్నీ ఆరోజున తీవ్రాతితీవ్రంగా చర్చిస్తున్న సంఘటన-ఇపుడు వీరు వాదించుకుంటున్నది—మూడురోజులక్రితం, సెప్టెంబరు 26 న సంభవించింది. ఆరోజున. బాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ ఛీఫ్ కాషియర్ కౌంటర్ లోంచి, ఏకంగా 55 వేల పౌండ్ల బాంకునోట్ల కట్ట ఒకటి కాషియర్ కి తెలియకుండా చోటుమారి మాయమైపోయింది. ఇంత పెద్ద దొంగతనం అంత సులువుగా గుట్టుచప్పుడు కాకుండా, పట్టపగలు ఎలా జరిగిందని విస్తుపోయి, ఎలా జరిగిందీ అని తరిచి తరిచి అడిగే వాళ్ళకు మాత్రమే, బాంకు అండర్-గవర్నర్ గాతియర్ రాల్ఫ్ సంజాయిషీ చెబుతున్నాడు ముక్తసరిగా - ఆ సమయానికి కాషియర్ మూడు షిల్లింగుల ఆరు పెన్నీలు జమకట్టుకుని ఆవైనం పద్దురాసుకుంటున్నాడుట. ఆ

(59-వ పేజీ చూడండి)



వనితాలోకం

మాటా మంచీ:

అమ్మాయి తప్పిందీ...!!

జి. త్రినాథకుమారి

"విన్నారా, సుందరమ్మగారూ! వాళ్ళ రాధ తప్పిందట! ఎందుకొచ్చిన చదువులమ్మా! అంతడబ్బు తగలేసి ఆడపిల్లలను మొగపిల్లలతో సమానంగా చదివించడమే తప్పు. అయినా మగపిల్లలాగా వీళ్ళు చదవగలరా? అయినా మన కెందుకు లెండి, వాళ్ళ తల్లిదండ్రులకు తెలియాలిగాని" అంటూ వున్న పక్కింటి రమణమ్మగారి మాటలు అప్పుడే ఏదో పనిమీద బయటకు వచ్చిన రాధ చెవిన బడ్డాయి.


పాపం! రాధ, తప్పినందుకు సిగ్గుతో బాధతో వీధిముఖం చూడ్డం మానేసింది. కాని ఆరోజు వాకిట్లోకి వచ్చిందో లేదో, ఈ ములుకుల్లాంటి మాటలామెకు వినిపించేసరికి అసలే సగం చచ్చివున్న రాధ మరీ క్రుంగిపోయింది. అంతవరకు మంచి మార్కులతో పాసయ్యే రాధకు నిజంగా ఆ సంవత్సరం కనిపట్టింది. పోనీ ఎట్లాగైనా సెప్టెంబరుకు పూర్తిచేసుకుందా మనుకొని తృప్తిపడదామనుకుంటే ఈ లోకులసలు రాధను బ్రతకనిచ్చేటట్లు లేరు. రాధ బయట కనిపించినప్పుడల్లా, అందరూ రాధపై సానుభూతి చూపుతున్నట్లు నటిస్తున్నా వాళ్ళ మాటలు రాధను పరిహసిస్తూనే వున్నాయి. కాని అదే మగవాళ్ళయితే వాళ్ళను ఎవరూ ఏమీ అనరు, ఒకవేళ అన్నా వాళ్ళు వాటిని లెక్కచేయరు. అంతెందుకు, రాధను పరిహసించిన రమణమ్మగారి అబ్బాయి ఇప్పటికి రెండుసార్లు తప్పాడు. మరి అప్పుడు రమణమ్మగారు కొడుకుని సమర్థించలా! ఈసారి పాసవుదు గానిలే నాయనా అని!

అసలింతకీ ఈ విషయం ఎందుకు వచ్చిందంటే, మనలో కొందరు తప్పిన అమ్మాయిలను చాలా హీనంగా చూస్తారు. ఒక అమ్మాయి తప్పింది అంటే, ఆమె నొక తెలివితక్కువదానికింద పనికిరానివాని క్రింద జమకట్టి, ఆమెను చిన్నచూపు చూసి మాటమాటికీ తప్పినవిషయం గుర్తుచేయడం కొందరికి సరదా. కాని అదే మగవాళ్ళయితే ఏమంటే యే అఘాయిత్యం చేస్తారో అని వాళ్ళు కోరిందిస్తూ వాళ్ళను ప్రోత్సహిస్తూ, వాళ్ళా పరీక్షను గట్టెక్కడానికి కావలసిన సహాయం చేస్తారు. ఈ ఆదరలోపంవల్ల ఆడపిల్లలు కొందరు నాశనం కావడానికి అవకాశాలున్నాయి.


ఒకవేళ తప్పిన అమ్మాయి, పాసయిన వాళ్ళకంటె తెలివిగలదయి, పరిస్థితుల ప్రభావంవల్ల ఆమె తప్పవచ్చు. అంతమాత్రాన ఆమె నొక పురుగును చూచినట్లు చూడడం మాత్రం విచారించదగ్గ విషయం.

రాధ నిజంగా తెలివిగలదే. మామూలుగా క్లాసులో కూడా మార్కులు బాగా వచ్చేయి. కాని ఆమె తప్పిందీ అంటే కారణం వాళ్ళయింటిపరిస్థితులే. రాధ వాళ్ళింట్లో జనాభా ఎక్కువ. అందులో చంటిపిల్లలు, 5, 6 సంవత్సరాల వాళ్ళు కూడా వున్నారు. వీళ్ళకూ రాధ చదువుకూ ఏమిటి సంబంధం, అంటారేమో కాని వచ్చిన చిక్కల్లా వీళ్ళతోనే. రాధ పరీక్షలు జరిగే రోజుల్లోనే పిల్లలలో ఇద్దరకు జబ్బుచేయడం, ఆ సమయంలోనే పనిమనిషి మానివేయడం పిల్లల ఏడుపులు, పెద్దవాళ్ళ కేకలు దానికితోడు రేడియో ఇల్లంతా రణగొణధ్వనితో నిండిపోయేది. ఒకరోజు రాధను చూడడానికి వెళ్ళిన నేను, ఈ ధాటికి తట్టుకోలేక రాధనడిగాను నీ చదువెట్లా సాగుతుందని. అందుకు సమాధానంగా రాధ నిట్టూర్చి చెప్పింది, తను ఆ యింట్లో ఎవరిని ఏమనడానికి వీలు లేదట. పోనీ పరీక్షలన్నాళ్ళూ ఎవరన్నా స్నేహితుల ఇంట్లో వుండి చదువు

చీర అంచులకు



చిత్రకారిణి: ఎస్. ప్రేమ (గుంటూరు)



కుంటానంటే వాళ్ల నాన్నగారు ఒప్పుకో లేదట. అట్లా రాధ చదువు నాశనమవడమే గాక ఇంటా బయటా చెప్పరాని పోరుపులకు సహించలేని రాధ, విధవ బ్రతుకనుకొని ఒక రోజున ఏదో అఘాయిత్యం చేయబోయింది. అది జరుగలేదనుకోండి!

ఆడపిల్లలను కాలేజీలో జాయిన్ చేసి, చేతులు దులుపుకుంటూ, గొప్పగా వాళ్లతో వీళ్లతో మా అమ్మాయి కాలేజీలో చదువుతుందని చెప్పుకొనే తల్లిదండ్రులు, మరి కొందరు పెద్దలు అంతటితోనే తమ బాధ్యత తీరిందని మురిసిపోక వాళ్ళకి ఇంట్లో సరిగ్గా చదువు సాగుతున్నదా అనే విషయాన్ని కూడ గమనించి, వారికి అనుకూల పరిస్థితుల నేర్పరచినానే, రాధలాంటివారికి తమ తెలివితేటల నుపయోగించుకొనుటకు తగిన అవకాశం లభిస్తుంది.

ఆరోజే కెమిస్ట్రి లాబ్‌కు క్రొత్తగా డెమాన్‌స్ట్రేటర్లు వచ్చారు. కెమిస్ట్రి లెక్చరర్ విద్యార్థులను పరిచయం చేస్తూ కొందర్ని చూపించి "వీళ్ళింకా పార్టు I కంప్లీట్ చెయ్యాల్లేండి" అంటూ క్రొత్తగా వచ్చినాయనతో ఎగతాళిగా చెప్తూవున్నారు. ఈ మాటలు విన్న నాకు, బాగా కోపంవచ్చింది. "ఈయన కిదొక జబ్బు, వచ్చినప్రతివాళ్లతో తప్పినవాళ్లనుగురించి డప్పు వేసుకొందే నిద్రపట్టదు గాబోలు" అంటూ కమలవైపు చూసేసరికి కమలకళ్లు నీళ్ళతో నిండిపోయాయి (కమలకూడా పార్టు I పోయింది) పాపం! కమల ఆరోజు ప్రాక్టికల్సు చేయలేక ఇంటికి వెళ్ళిపోయింది. కొందరు విద్యార్థులు ఇటువంటి మాటలను లెక్క చేయరు. అటువంటి వాళ్ళకు ఇటువంటి సంఘటనలు జరిగినా అంత ప్రమాదముండదు. కాని కమలలాంటి సున్నితహృదయులకు ఇటువంటి మాటల ప్రభావం ఎక్కువగా వుంటుంది. నిజంగా కమల ఆరోజునుండి అదోరకంగా తయారయింది.

ఏమీ చదువని సుందరమ్మ రమణమ్మలు వాగినట్టే గొప్ప విద్యావేత్తలమనుకొని డిగ్రీలు పుచ్చుకొన్న లెక్చరర్లు కూడా తప్పిన విద్యార్థులను విమర్శించడం నిజంగా విచారించదగిన విషయం.

ముఖ్యంగా విద్యార్థులు తప్పడానికి అనేక కారణాలు వుండవచ్చును. కొందరు, అశ్రద్ధ వల్ల, మరి కొందరు దురదృష్టంవల్ల – ఇంకా కొందరు ఇతర కారణాలవల్ల తప్పవచ్చును. అంత మాత్రాన వారిఅసమర్థతను నిర్ణయించి, చదువుకొని మూర్ఖులు, చదువుకున్న మూర్ఖులు తమ అతి తెలివితో పాతాళానికి కృంగదీసే కంటే ఆలోచనాపరులు తమ సహృదయంతో వారిని ఉత్సాహవరచడం చాల అవసరం.

అందరికి వర్తించకపోయినప్పటికి, చాల మటుకు ఆడపిల్లలు తప్పడానికి కారణం గృహపరిస్థితులు. అక్కడక్కడ మగవారికి కూడ ఇలాంటి పరిస్థితులు సంభవించవచ్చును. అందుకని సోదర, సోదరీమణులు, గురువులు, పై విషయంలో సత్యంలేకపోలేదని గుర్తించి, తప్పిన వారి పురోభివృద్ధికి సహాయపడ్తారని వారి పతనకారకులు కాకుందురని ఆశిస్తూ ఈ వ్యాసం ముగిస్తున్నాను. ★





సర్దుబాటు

శ్రీమతి సత్యనారాయణ గారూ: మీరు వ్రాసిన ఉత్తరం వనితావాణిలో చూశాక, నేనుపంపిన కోటు అల్లికవ్యాసం తిరిగి పరిశీలించాను: అచ్చు పొరపాటో, నా పొరపాటో తెలియదుకాని, ఆ వరుసలో ఉండవలసిన దానిలో సగంమాత్రమే ఉంది. ఉత్తరం వ్రాసి, ఈ పొరపాటును సరిదిద్దే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు.

మీ సూదిపైకి 249 కుట్లువచ్చి, మొదటి వరుస సీదా వైపుకి ఉందికదా ? ఆపైని ఈ క్రిందని ఇచ్చినవిధంగా అల్లండి.

ని 2, పే 1, ని. టుగెదర్, (ని 1, ని. టుగెదర్) 12 సార్లు; (ని. టుగెదర్) 4 సార్లు. ఇప్పటికి కోటు ముందరిభాగం కుట్లు 48 పూర్తవుతాయి. అల్లికని అల్లాగే పొడిగిస్తూ తిరిగి ఈవిధంగా అల్లండి :

ని 39; (ని. టుగెదర్) 4 సార్లు; (ని1. ని. టుగెదర్) 5 సార్లు ని 13, ని. టుగెదర్; ని 14 (ని 1, ని. టుగెదర్) 5 సార్లు (ని. టుగెదర్) 4 సార్లు. ఈ సరికి, ఒక ముందరిభాగం, చెయ్యి, కోటు వెనుక భాగంయొక్క కుట్లు పూర్తిగా రెండవపుల్ల మీదికి వస్తాయి.

ని, 39, (ని. టుగెదర్) 4 సార్లు, (ని 1. ని. టుగెదర్) 12 సార్లు ని; 4. ఇంతటితో ఈ వరుస సరి. ఈ సరికి మీ పుల్లపై 198 కుట్లు ఉంటాయి. ఆపై అల్లిక ఇదివరలో ఇచ్చిన విధంగానే అల్లండి. మీ కోటు చక్కగా తయారవుతుంది.

మిగతా సోదరీమణులుకూడా ఈ సవరణని గమనించ ప్రార్థన.

డి. విశాలాక్షి రావు (మసూరి)

* * *

మొటిమలకు మందు

23-11-60వ తేదీ పత్రికలోని 'వనితావాణి'లో పి. లలితకుమారిగారు వ్రాసిన మొటిమలకు మందు చదివాను. దుంపపసుపుకొమ్ము, శొంఠికొమ్ము అరగతీసి రాత్రిపూట రాసుకుంటే తెల్లవారేసరికి చాలావరకు తగ్గుతాయికాని, దుంపపసుపుకొమ్ము రాస్తే నిద్రపోయేటప్పుడు ఆ గంధము అంటుకుని బెడ్ షీట్సు పచ్చగా అవుతాయి. అదీగాక తెల్లవారిన తరువాత ముఖము కడిగినాకూడా ఇంకా పచ్చగా కన్పిస్తుంటుంది.

కస్తూరి పసుపుకొమ్ము అరగతీసి రాచుకుంటే ఎక్కడైనా అంటుకున్నా పచ్చగా కాదు. ఇది రాచుకుని కడిగిన తరువాత ముఖము పచ్చగా కన్పించదు. ఇలా రాచుకున్నప్పుడు ముఖము కడిగేందుకు సోపు వాడకూడదు. కస్తూరి పసుపుకొమ్ము మంచి సువాసనగలది. మామూలు పసుపుకొమ్ము కంటె ఘాటయినది. మొటిమలు మరీ పెద్దవిగా వున్నప్పుడు కస్తూరిపసుపుకొమ్ము గంధములో శొంఠిగంధము కలిపి రాయాలి. చిన్నవిగా వున్నప్పుడు శొంఠిగంధము కలపకుండా ఒక్క కస్తూరి పసుపుకొమ్ముగంధము రాస్తే చాలు. మొటిమలు లేనప్పుడుకూడా నాలుగు రోజులకొకసారి కస్తూరిపసుపుకొమ్ము అరగతీసి రాచుకుంటే ముఖకాంతికి మంచిది.

విజయలక్ష్మి (ఇంకొల్లు)

* * *

వ్యాసాలు బాగా లేవు

కొంతకాలంగా వనితాలోకం అనుకున్నంతగా రాణించుటలేదని చెప్పుటకు విచారించుచున్నాను. అనేక రంగాల్లో ముందుకు రావడానికి వనితలకు తెలియవలసిన విషయాలేమీ అందుటలేదు. ఎంతసేపు 'అత్త, కోడలు' అనే ధ్వనే ప్రతిధ్వనిస్తోంది. ఈవిషయాలను ఇకనైనా ఆపుజేసి, వనితాలోకానికి వన్నె తెచ్చే విషయాలు, విజ్ఞానం వెల్లివిరిసే వ్యాసాలు ప్రచురిస్తారని ఆశిస్తున్నాము. ప్రతిస్త్రీ ఒక ఇంటి కోడలు, ఒకనాటికి అత్త అవుతుందన్న విషయం గ్రహించటానికి అసలు ఇన్ని వ్యాసాలవసరంలేదు. పరిమితి దాటిన ఈ వ్యాసాలు చదవడానికి పాఠకులకు బాధగావుంది. కనుక ఈ వ్యాసాల నాపుజేస్తారని ఆశిస్తున్నాను.

కుమారి మస్నం శారద (దర్శి)

* * *

లోపాలు చూపరాదా !

'ఆడపెత్తనం అఘాయిత్యం' అన్న వ్యాసము "స్త్రీజాతికే తలవంపులు" అని పోతరాజు విజయలక్ష్మి చల్లగా నుడివారు. వీరికి స్త్రీజాతిలోని కుళ్ళు రచ్చకీడ్చుట బహుశః ఇష్టంలేదు కాబోలు. స్త్రీజాతిని పొగిడితే నేగాని 'వనితాలోకం'గంగాజలంలో మునిగి పవిత్రంగాదా! పైపై మెరుగులను వాంఛించే వారికి ఈ వ్యాసము తలవంపులుగానే ఉండవచ్చు. మనకు ఇష్టము కాని మాట చెప్పినంతమాత్రాన ఆ వ్యాసమును దుయ్యబట్టుట అవివేకము. తప్పులను చూపించినంత మాత్రాన వనితాలోకము అపవిత్రమైనదా!

కరుణ (గుంటూరు)

* * *

ఈ మధ్య సోదరీమణులు ఎంత చెప్పినా వ్రాసిన వ్యాసాల లాంటివే మక్కికిమక్కి కాపీ వ్యాసాలు అందజేస్తున్నారు. ఈవారం వ్యాసం "గృహాలంకరణ" ఇంతకు ముందు కొన్ని వ్యాసాలకు మక్కికి మక్కి కాపీయే. చేతనవుతే మంచి వ్యాసాలు వ్రాయండి. అంతేగానీ వ్రాసినవే వ్రాసి, చెప్పినవే చెప్పి, అనవసరంగా సోదరీమణులకు విసుగు కలిగించకండి. ఇకనైనా సోదరీమణులు ఈ సంగతి గుర్తించి, క్రొత్త అనుభవాలతో కొత్త రీతులతో కొత్త వ్యాసాలు ప్రచురించాలని కోరుచున్నాను. 7-12-60 తేదీ పత్రికలోని వ్యాసం "గృహాంకరణ" ఏమీ బాగాలేదు అని చెప్పడానికి విచారిస్తున్నాను.

బి. ముంతాజ్ యూసుఫ్ (కాకినాడ)

* * *

ఈవారం సరళ సలహా చాలా బాగుంది. స్వానుభవంతో రాసినమాట లనిపిస్తున్నవి. అల్లరిగా తిరిగేపాపను ఆప్యాయతతో దగ్గరకు పిలిచి ముద్దుపెట్టుకునేలా వుంటాయి ఆ మెసుద్దులు. అత్తమీదకోడలు పడ్డది, కోడలు మీద అత్తపడ్డది, అని చెప్పే ఎందుకూ పనికిరాని వనితాలోకం వ్యాసాలకంటె, సరళ సలహా వనితాలోకానికివన్నె తెస్తున్నది. ఈ వ్యాసాలు చదువుతున్నందువల్ల వనితల సమస్యలు పరిష్కారమయ్యే మార్గం ఉన్నదా అంటే ఏమీలేదు. నిరుద్యోగ సమస్యే తీసుకుందాం. మగవారికి వచ్చే జీతాలు చాలవు. ఆడవారు బయటవెళ్లి సంపాదించటానికి అవకాశం వుండదు. ఇంట్లో కూర్చుని పరువుగా నాలుగు డబ్బులు సంపాదించుకో డానికి చేతిపనులు ఉపకరిస్తాయి. ప్రైవేటుగా పరీక్షలకు చదువవచ్చు. ఇటువంటి పనికి వచ్చే విషయాలను గూర్చి ఇకనుంచి అయినా రాస్తారని తలుస్తాను.

పి. భానుమతి (ఖమ్మంమెట్టు) ★



21-12-60 బుధవారం మొదలు

27-12-60 మంగళవారంవరకు.

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ముఖ్యంగా వృత్తి ఉద్యోగాలలో పేరు ప్రతిష్ఠలు, ధనయోగము బాగుంటవి. ఇతరులకు చెప్పినమాటను నిలబెట్టుకోగలుగుతారు. అయితే పట్టుదలలు మాని లౌక్యంతో మెలగటం అవసరం. ఆదాయం బాగుంటుంది. ఆత్మీయులు అని అనుకోతగినవారే మీ మాటకు, కార్యక్రమాలకు ఆటంకాలు కలిగిస్తారు. ప్రతి విషయంలోను అప్పటికప్పుడు ఆలోచించి రంగంలో దిగవలసివస్తూ ఉంటుంది. ఒకటి రెండుసందర్భాలలో అపకారం జరుగవచ్చునని భావంతో చవచ్చు. అయితే పర్యవసానంలో అనుకూలత కనుపిస్తుంది. వినోద కార్యక్రమాలకు ఆటంకం కలుగుతుంది. అధిక శ్రమ, అకాలభోజనము ఉంటవి. 21,22లలో శుభకార్యాలు, అధికారుల స్నేహం, లాభం.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

గడచిన వారంలో చికాకును పెంచుకోకుండా నిబ్బరంతో మీ కార్యక్రమాలను సాగించుకోనటం అవసరం. ఇతరులవద్దనుంచి రావలసిన ధనం సకాలంలో లభిస్తుంది. మీకు సంబంధంలేని పనులలో తలదూర్చి అవస్థపడతారు. పనుల తొందరవల్ల జ్ఞాపకశక్తి, దేహ పటుత్వము లోపించగల అవకాశాలున్నవి. వృత్తిలో తలవని తలంపుగా ఉన్నతమైన మార్పులు వస్తవి. సుఖసంతోషాల నిమిత్తం ఖర్చులు పెరుగుతవి. ప్రయాణాలు అనుకూలంగా జరుగుతవి. అన్నిరకాల మనుష్యులతోను సమానంగా వ్యవహరించి మంచితనాన్ని కాపాడుకోగలుగుతారు. కుటుంబంలో స్వల్పవిషయాలలో మనస్పర్థలు రావచ్చు. 22, 23 లలో ఆలోచనలకు విఘ్నము, గౌరవప్రాప్తి.

మిథునం :

(మృగశిర 3, 4 పా., ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

మీరు ఎవరి నిమిత్తం శ్రమపడతారో వారివల్లనే నిష్ఠురాలు పడవలసివస్తుంది. పెద్ద మనుష్యుల స్నేహం లభిస్తుంది. శుభ సంతోషాలలో పాల్గొంటారు. కొన్ని సమయాలలో మీ ఆలోచనలు దారి తప్పిపోయే అవకాశాలున్నవి. అకస్మాత్తుగా ధనలాభం కనిపిస్తుంది. సంఘకార్యాలలో మీమాట అబద్ధం కాకుండా చూచుకోవలసిన బాధ్యత పైన పడుతుంది. విలువగల వస్తువులు దొంగతనం పోయే సూచనలున్నవి. చాలావరకు ఋణ బాధలు తొలగిపోతవి. సాహసకార్యాల యందు భయసంకోచాలు ఏర్పడటంవల్ల ముందుకుపోలేకపోతారు. బంధువులవద్దనుంచి శుభవార్తలు వస్తవి. 24, 25 లలో భాగ్య వృద్ధి, ధర్మకార్యాలు.

> **గ్రహస్థితి**
>
> మిథునంలో అంగారకుడు, సింహంలో రాహువు, వృశ్చిక ధనుస్సులలో బుధుడు, ధనుస్సులో సూర్యుడు గురు శనులు, మకరంలో శుక్రుడు, కుంభంలో కేతువు, మకర కుంభ మీన మేషాలలో చంద్రుడు.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)

సుఖసంతోషాలతో కాలం ప్రశాంతంగా జరుగుతుంది. బంధుమిత్రులు మీ మాటను, మీ పనులను సమర్థించగలుగుతారు. మీ మాటయందు ఎదటివారికి అమితమైన గౌరవం ఏర్పడుతుంది. స్వశక్తితో వ్యవహార విషయాలలో చిక్కులను తొలగించుకోగలుగుతారు. రోజువారీ కార్యక్రమాలలో శ్రద్ధ, పట్టుదల బాగుంటవి. మీ ప్రతిపత్తికి భంగం కలిగేటట్లు చేస్తున్నటువంటి మీ విరోధుల ఎత్తుగడలు భంగం అవుతవి. విలువగల వస్తువాహనాలు కొనవలసి వస్తుంది. ఈవారం అంతా నిరాడంబరంతోనే గొప్పతనాన్ని పొందగలుగుతారు. వారాంతంలో సంకటం కలిగే వార్తలు వింటారు. 25,26 లలో అకస్మాద్ధనలాభం. ప్రయాణం.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఒక విధంగా భారం తగ్గించుకోబోతారు, కాని మరొకవిధంగా శ్రమను కల్పించుకోనటమే అవుతుంది. సంబంధంలేని పనులు అధికం. ఏది ఏమయినా వృత్తిలో ప్రతిబంధకాలు క్రమంగా తొలగిపోయి నిలబడగలుగుతారు. అధికారులతో సమావేశం లభిస్తుంది. మిత్రకోటిలోనివారు మీ అంతరంగి విషయాలలో కల్పించుకొని మీ మనస్సును నొప్పిస్తారు. మీ బుద్ధిబలంతో ఖర్చులు తగ్గించుకుని ముందు ముందు అన్నివిధాలా అనుకూలించగల పనులలో ప్రవేశించగలుగుతారు. ఆదాయంబాగుంటుంది. ఇతరుల మాటను నమ్మి అశ్రద్ధగా ఉండటంవల్ల సమయంలో చిక్కుపడే అవకాశాలున్నవి. 24, 25 లలో సంతోష వార్తలు, సంచారం.

* * *

కన్య :

(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

మనోబలం వృద్ధి అవుతుంది. కుటుంబంలో సుఖశాంతులు లభిస్తవి. వృత్తి ఉద్యోగాలలో సుఖము, అభివృద్ధి కనుపిస్తవి. పుణ్యస్థలాలకు ప్రయాణాలు చేస్తారు. స్నేహితులతో చెప్పిన మాటను కాపాడుకోనటం నిమిత్తం ఖర్చులను భరించవలసివస్తుంది. కోపం తెప్పించే వార్తలు వస్తవి. వారం రెండవ భాగంలో మీ ఆలోచనలను మార్చుకుని కార్యం సాధించుకోవలసిన అవసరం కలుగుతుంది. సాధ్యమైనంతవరకు మితంగా మాట్లాడుతు చురుకుగా పనులు సాగించుకోనటం అవసరం. కుటుంబంలో వాతావరణం ప్రశాంతంగాను, మీ మాటకు అనుకూలంగాను ఉంటుంది. బంధుమిత్రుల రాకపోకలు అధికంగా ఉండవచ్చు. 23,24 లలో అనారోగ్యం, ఖర్చులు.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఇంతకుముందు మీరు చేసిన ధనవ్యయం వల్ల ఈ సమయంలో ఎంతవచ్చినా అసంతృప్తిగానే తోస్తుంది. మీరు ఒప్పుకున్న పనులు సకాలంలో నెరవేర్చటం నిమిత్తం

రాశిఫలాలు

శ్రమపడవలసివస్తుంది. అక్రమమైన పనులకు స్నేహితులు ప్రోత్సహిస్తారు. జాగ్రత్తగా ఉండటం అవసరం. నౌకరులవల్ల దండుగ ఖర్చులు కనుపించినా సమయంలో సంతృప్తికరంగా పనులు జరుగుతవి. క్రొత్త మనుష్యుల పరిచయం లభిస్తుంది. ఇంతకుముందు చేయకూడదనుకున్న పనులలో తిరిగి ప్రవేశిస్తారు. అయితే అందువల్ల ధనలాభము, గౌరవము లభిస్తవి. ప్రయాణ కార్యక్రమాలు ఫలించకపోవచ్చు. ఉపయోగకరమైన విలువగల వస్తువులు కొంటారు. లెక్కలు, వ్యవహార పత్రాలు మొదలయిన వాటిలో పొరపాట్లు రావచ్చు, జాగ్రత్త. 21, 22 లలో ఆదాయవృద్ధి, శుభవార్తలు.

వృశ్చికం:

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

* * *

ప్రస్తుతం మనస్సు పరిపరివిధాల పోతూ ఉంటుంది. కొన్ని సమయాలలో మీ కార్యక్రమాలనే మరచిపోతారు. బంధువర్గంలో గౌరవం పొందగలుగుతారు. ఆదాయం కూడా బాగానే ఉంటుంది. కాని ముఖ్య బంధువర్గంలో ఒకరిద్దరు మీ మనస్సును చికాకు పరుస్తారు. ఆరోగ్యంకూడా బాగుండదు. వృత్తి వ్యాపారాలలో జరిగే మార్పులవల్ల మీరు కోరుకున్నంత అనుకూలతను సాధించలేకపోతారు. సాధ్యమైనంతవరకు ఎవ్వరినీ విశిష్టమైన సహాయము కోరకుండా జరుపుకొనటం మంచిది. పిల్లలమూలంగా ఆనందం లభిస్తుంది. వారాంతంలో శుభవార్తలు తెలుస్తవి. మీవద్ద నుంచి ధనసహాయం కోరే మిత్రులు అధికమౌతారు. 21,22 లలో విలాస ఖర్చులు, గౌరవప్రాప్తి.

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ ప్రథమ పాదం)

ఎవరు ఎన్ని చిక్కులు కల్పించినా న్యాయము, ధర్మము జయిస్తవనే విషయం అనుభవంలో తెలుస్తుంది. సంఘంలో మీ మాట విలువ, స్థానము బాగుంటవి. అనేక విషయాలలో మీ యోచనలు కార్యరూపంలోకి వస్తవి. ఈ సమయంలో పెట్టుబడి పెట్టటంవల్ల ముందుముందు బాగా ఫలితం పొందగలుగుతారు. మీ సందేహాలు తీరిపోయి వ్యవహారరంగంలో విజయం సాధిస్తారు. పిల్లలమూలంగా సుఖము, ఆనందము లభిస్తవి. ఈ సమయంలో క్రొత్తవారి స్నేహం లభిస్తుంది. కాని, అజాగ్రత్తగా ఉండవద్దు, ఆదాయాన్ని బట్టి ఖర్చు చేయటం అవసరం. ఆహారవిహారాలలో జాగ్రత్తగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకొనండి. 24, 25, లలో ఆస్తివృద్ధి, శుభవార్త.

* * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం ధనిష్ఠ 1, 2 పా)

కొన్ని విషయాలలో ఇంతకుముందుకన్నా మేలుగా యున్నామనే సంతృప్తి లభిస్తుంది. ధనసంబంధమైన లావాదేవీలు చురుకుగా జరిగి సకాలంలో కార్యసిద్ధి, ఆదాయము పొందగలుగుతారు. మీ విరోధులనే నమ్మి కొన్ని పనులు చేయవలసివస్తుంది. దైవబలంవల్ల అపకారం జరుగదు. కుటుంబంలో అందరి ఆదరాభిమానాలను పొందగలుగుతారు. శుభకార్య విశేషాలనుగురించిన ఆలోచనలు చేస్తారు. సుఖసంతోషాలనిమిత్తం ఖర్చులు పెరుగుతవి. ఎదురుచూస్తున్న వార్తలు సకాలంలో అందనంతమాత్రాన అదుర్దా చెందవద్దు. మీ ఆరోగ్యం ఇంతకు ముందుకన్నా బాగుంటుంది. ప్రయాణాలు చేద్దామనుకుంటారు. కాని జరుగవు. 25, 26 లలో భాగస్తులవల్ల అనుకూలత, ధనలాభం.

* * *

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ఏ పని ఆరంభించినా అసంపూర్తిగా నిలుపవలసివస్తూ ఉంటుంది. ఖర్చులు మితిమీరుతవి. మనస్సులో ఆందోళన, సందేహాలు పెరుగుతూ ఉండటంవల్ల ఏ ఒక్కరినీ నమ్మలేకపోతారు. నరములయందు బలహీనత, నిరుత్సాహము, రక్తదోషంవల్ల అనారోగ్య సూచనలు కనుపిస్తవి. బంధుమిత్రులవల్ల ఆదరము, సహాయము లభిస్తవి. స్వల్పఫలితం మాత్రమేనని భావించకుండా కృషిచేయటం అవసరం. కలహప్రసంగాలు రాకుండా చూచుకొనండి. వృత్తిలో చెప్పుకోతగిన మార్పులు ఏమీ ఉండవు. దూరమందున్న మిత్రులవద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి. స్థిరాస్తులవల్ల ఆదాయం లభిస్తుంది. 21, 22 లలో ప్రయాణసూచనలు వ్యవహార అనుకూలత.

* * *

మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

గౌరవం నిమిత్తం పాటుపడి మాటదక్కించుకోలేకపోతారు. మీయందు బంధుమిత్రులకు ఈర్ష్యాభావం కలిగే సమయం. ఓర్పుతో మీకార్యక్రమాలను సాగించుకోగలుగుతారు. పిల్లలమూలంగా ఆనందం లభిస్తుంది. లోగడ ఎప్పుడో జరిగిన సంఘటనలు ప్రస్తుతం మీమనస్సును కుంగదీస్తవి. ఎప్పటికప్పుడు ఉన్న స్థితికి పోగలమని అనుకుంటారు. కాని విఘ్నాలు తప్పవు. ఇతరుల వద్దనుంచి ఎదురుచూస్తున్న డబ్బుకు ఆటంకాలు వచ్చినా, నిదానంగా లభిస్తుంది. బాధ్యతలు పైన పెట్టుకోకుండా నిబ్బరంలో ముందుకు పోవటం అవసరం. ఆదాయం కొద్దిగా పెరుగుతుంది. పుణ్యకార్యాలు జరుగుతవి. 25, 26 తేదులలో విలువగల వస్తువులు కొంటారు. కార్యసిద్ధి. ★

ఈ వారము ధరలు

బంగారం ధర క్రమక్రమంగా తేజీ వస్తుంది. వెండిధరలో నిలకడ కనుపించదు. తరచు హెచ్చుతగ్గు వస్తూ ఉంటుంది. విశేషంగా తగ్గదు.

వేరుశెనగపప్పుధర ఆరంభంలో మందీవచ్చి వారం మధ్యలో బాగా తేజీ వస్తుంది. వేరుశెనగనూనె ధర నిలకడగా ఉంటుంది. నూవులనూనె ధర కొద్దిగా పెరుగుతుంది.

నూలు, నూలువస్త్రాలకు ధర తేజీ అవుతుంది. మిర్చి ధర మందీ వస్తుంది. గోధుమలధరలో పెద్దమార్పులు కనుపించవు.

మినుముల ధర మందీ వచ్చి తిరిగి వారం రెండవ భాగంలో పెరుగుతుంది. కందులకు గిరాకీ వస్తుంది. బెల్లంధరలో కొద్ది మందీ వస్తుంది.

హరి వంశము

మధురాపర్వము — 13

త్వయిమే హృదయం దేవి
త్వయిచిత్తం మనస్త్వయి
రక్షమాం సర్వపాపేభ్యః
ప్రసాదం కర్తుమర్హసి॥

—హరివంశము

కంసుడు ఇప్పుడు ఏమి చేస్తాడు? ఆ మహాసమాజంలో ఎవ్వరూ ఊహించలేకపోయినారు. ఎవరికి వారికే అతణ్ణి అప్పుడు చూడగా భయమైపోయింది. ఒక్క కంసునిమాత అనుకుంది. 'ఈకంసుడు ఇప్పుడు సాక్షాత్తు బ్రమిళుణ్ణి పోలివున్నాడు. ఇప్పుడు ఈకంసుని మానవరూపం మరుగునపడి రాక్షసరూపం బయలుపడు తున్నది. వీడు నా పుత్రుడు. భగవంతుడా! వీణ్ణి నువ్వు ఏమి చేస్తావు?' భగవంతుడు అప్పుడు కంసుని ఆ కోపాన్ని దర్శించడము లేదు. తాను మహాదుర్మదులైన మల్లురను వధించి, అన్నతోగూడి రంగమధ్యంలో వల్లు నృత్యాలు చేస్తున్నాడు. సమవయస్కులయిన గోపకులు గూడా కొందరు వచ్చి, వారితో కలిసి నాట్యంలో పాల్గొంటున్నారు. రామకృష్ణులు చాణూరముష్టికులను, శలతోసలులను సంహారించగా వారికి, ఆ సమానవయస్కులకు, గోపకుమారులకు హర్షం ప్రకృష్టమైంది. ఆ హర్షంచేత వారు, ఎక్కడో మంచముల మీదవున్నవారు, బలవంతముగా రంగమధ్యమునకు ఆకర్షింపబడినట్లు వచ్చి, రామకృష్ణులలో చేరినారు. వారికి అప్పుడు అది రంగదేశంగా కన్పించలేదు. కంసుని సమాజవాటం కంసుని సమాజవాటంగా కన్పించలేదు. బృందావనంలో ఎక్కడో రామకృష్ణులు ఒక మహా వీరకృత్యాన్ని నెరపగా, దానిని దర్శించి వారు హర్షప్రముదితులై నట్లు ప్రవర్తిస్తున్నారు. కంసునకు వారిని చూడగా కోపముద్రగ్రమై పోయింది. అతని అంతర్గతం మానసాగ్ని చేత దీప్తమైపోయింది. అలికతలం స్విన్నమైపోయింది. ఓష్ఠపుటం ప్రస్ఫురితమైంది. రోషం చేత ముఖం ఎఱ్ఱబడి అతని సర్వశరీరాన్ని రక్తసూర్యయుతమైనట్లు చేస్తున్నది. లోపలవున్న క్రోధంచేత ముఖం బాలసూర్యోపమం అయిపోగా, లోపలవున్న భయంవలన ఉదయించిన స్వేదబిందు సందోహం రవికరస్పృష్టమై, వృక్షపత్రగతములైన అవశ్యాయబిందువులు అవభాసించినట్లు రకోపమమై అవభాసించింది. ప్రతిభట నిపాతంవల్ల పుట్టిన అత్యుత్సాహంతో ఆహావదోహలులైన రామకృష్ణులు ఉక్కుమీరి మాగులేక రంగమధ్యంలో విలయకాల శిఖి శిఖాసంకాశంగా ఆనంద తాండవ కేళీరతులు కాగా, కంసునకు ఆగ్రహము, ఆగ్రహముతోడి భయము, భయముతోడి ఏదో చెప్పరాని అంతస్సంతోషణము కల్గినాయి. ఆగ్రహమునకు, భయమునకు హేతువులు వున్నాయి. కాని ఈ సంతోషమునకు హేతువేమో కంసునకు అర్థం కాలేదు. ఒక మహావీరుడు, మరియొక మహావీరుని వీరకృత్యాన్ని దర్శించగా, ఆ మహావీరుడు తనకు ప్రతిస్పర్ధి అయినాడని కలిగే ఆనందంయొక్క పిశునం ఈ సంతోషమా! అనుకున్నాడు కంసుడు. కాని ఆ సంతోషం ఇదమిద్ధమని నిర్ణయించరాని హేతువుకలదై, అతనిలో విచిత్రసంచార ప్రసారణంగా దారికలు పోతున్నది. ఈ సంతోషమునకు, ఈభయమునకు, ఈ క్రోధరోషములకు ఏమిటి సంబంధము? అనుకున్నంతలో కంసుడు విధురధూనకంగా తన ఉన్నత తమగంమీదినుండి లేచినాడు. ఎందుకో తన్ను చూచుకొనగా తనకే నవ్వువచ్చింది. వికటంగా, విచిత్రంగా నవ్వినాడు. అతడు ఆ లేచిన వైఖరి ఒకపర్వతము, వేయికొమ్ములతోడిది, లేచినట్లువుంది. అతని ఆ నవ్విన వైఖరి వేయి సెలయేళ్లను గిలకొట్టినట్లు వున్నది. అతని కన్నుల రుచులు లోహితములుగా రంగ ప్రవేశాన్నంతా ప్రదీప్తంచేస్తున్నాయి. కంసుడు రంగం నాల్గుదిక్కులు కలయచూచినాడు. సమాజవాటంలో ఒక్కరిని అనికాదు అందరిని కలయచూచినాడు. తుదకు అతని కన్నులు నిజకింకరవర్గంమీద నిల్చినవి. వారు భయముతో భక్తితో లేచి నిలబడినారు. అప్పుడు కంసుడు వారిని ఇట్లా ఆజ్ఞాపించాడు:

"ఈ గొల్లపడుచుల నిద్దరను తిగిచికొనిపోయి నగరంలోంచి వెడలద్రొయ్యండి. వీళ్లు వనచరులు. సమాజంలో వీరి ఉనికి అసహ్యప్రదంగావుంది. వీరిరూపాలు ఎట్లావున్నాయి! ఛీ! పరమవికృతంగా ఉన్నాయి. వీళ్లనుచూడడమే పాపంగావుంది. వీళ్లను నేను చూడలేకుండావున్నాను. ఈ గోపకులలో ఒక్కడు నా రాజ్యపుసరిహద్దులలో వుండేందుకు వీలులేదు. ఏడీ! ఆ నందగోపుడు. వాడు పరమదుర్మతి. పరమ దుర్మేధుడు. నాయందు అనిశం వాడు పాపం చేస్తూవచ్చాడు. వాడు పాపంలో అభిగమిస్తూవచ్చాడు. ఈ దుష్టవల్లకుమారులను పెంచి నాయందు కపటంపూనినాడు. వాణ్ణి పట్టుకోండి. బెట్టిదంగా పెక్కు సంకెలలువేసి వాణ్ణి బంధించండి. వట్టి సంకెళ్లు కాదు వేయవలసింది. ఇనుప సంకెళ్లు. నిగడాకారములయినవి, లోహపాశములను పోలివున్నవి వేసి కట్టివేయండి. ఒక్క గొల్లడు నా ఏలు నేలలో కన్పించకూడదు. వీళ్లను దొంగలను చూచినట్లు చూచి గారియపెట్టండి. ముచ్చులు పడేపాట్లు పెట్టండి. వీరికి ఆస్తులెందుకు? ఆవులెందుకు? ఈ గొల్లలకుగల సొమ్ములన్నీ పుచ్చుకోండి. ఈ వసుదేవుడు పరమనీచుడు. కుటిలస్వభావుడు. నాయందు ఎప్పుడు ద్వేషంతోనే ప్రవర్తిస్తూ వచ్చాడు. వీడు పరమ దుష్టబుద్ధి. వీనిని ముదుసలలకు తగని ఘోరక్రూరదండనములచేత దండితుణ్ణి చేయండి. శ్రీకృష్ణపరాయణుడయిన గోపకుడు ఒక్కడు సుఖంగా వుండేందుకు వీలులేదు. ఈప్రాకృతులను హింసించండి. వారి ఆస్తులను దోచుకోండి."

ఇట్లా ఆజ్ఞాపించి కంసుడు శ్రీకృష్ణునిదిక్కు చూచినాడు. శ్రీరామకృష్ణులు నాట్యములు ఆడినారు. కంసుని ఆజ్ఞలను సావధానముగా విని మందహాసం చేశారు. వారి ఆ మందహాససుందరములైన ముఖాలను చూచి కంసుడు అనుకున్నాడు: నా ఆజ్ఞ ఆజ్ఞవలె లేదువలెవుంది. వీరు మందహాసం చేస్తున్నారు;అనుకొని కంసుడు దేవకి వున్నవైపు తిలకించాడు. ఆవిడ తిరిగిమూర్ఛావిధేయ అయిపోయింది. పాపం! ఆ యశోద గూడా మూర్ఛనుపొందింది. రోహిణి ఒక్కర్తుక, తనతల్లి ఒక్కర్తుక వారికి ఉపచారాలుచేస్తూ, తాను అటుచూడగా, తన్ను చూచి మందహాసంచేశారు. తిరిగి కంసుడు రామకృష్ణుల దిక్కు వారిని తిలకించినాడు. ఆ రామకృష్ణులు కలగుతున్న బంధువర్గాన్ని చూస్తున్నారు. అంతలో గారియపొందుతున్న తల్లిదం

హరిత శివశర్మ

ద్రులను చూసుకుంటున్నారు. సభాజనులు సొలయగా, వారిని తిలకిస్తున్నారు. ఆ కన్నులతో తన్ను తిలకిస్తున్నారు. ఆ చూపు విపక్షి అయినవానిని చూస్తున్నట్లు వున్నదా? క్రోధ దేవతకు విపక్షు పశూపహారసంకలనము గ్రక్కున వేయతలంచినట్లు వున్నదా"? ఆ అన్నదమ్ములలో శ్రీకృష్ణుడు, గర్వలసితబాహు దుస్సహుడై తనకు కన్పిస్తున్నాడు. వైరిని సమాప్తి పొందించే తెంపు అతనిలో కన్పిస్తున్నది. అప్పటి ఆ మూర్తిని చూచి తన కింకరులెవ్వరు కదలలేనివారై స్వస్థానాలలో నిలబడిపోయినారు. కంసునకు, మహావీరునకు ఆ రూపాన్ని చూడగా భయంవేసింది. క్రోధం హెచ్చింది. ఆరూపాన్ని తాను ఎప్పుడో వెనుకటిజన్మలో చూచినట్లు అతనికి అవభాసించింది. అవభాసించినంతలో కంసుడు మనసా కాలనేమియైపోయినాడు. వికటమైన అట్టహాసం చేసినాడు. వేయి కంఠములుగా గల్గిన నవ్వాడు. అంతలో ఆ నవ్వు ఆగిపోయింది. కంసుడు నిస్తబ్ధుడైపోయినాడు. ఈతనకు విన్పిస్తున్నది తన అట్టహాసంయొక్క ప్రతిధ్వనియా? అట్లా అనిపించడంలేదు. తనకు విన్పిస్తున్న ఈ నూతనాట్టహాసం ఘోరంగా వుంది. దారుణంగా వుంది. లోకభీకరంగా వుంది. మధురంగా వుంది. తన విరోధియేమో తనమీదకు సింహాన్ని పోలి ఉరుకుతున్నాడు. కరిపతివున్న శైలకటకంమీదకు పటువేగచండంగా హరిపతి దాటుతున్నట్లు తన వున్న ఉదగ్రసౌధ మందిర వలభితటంబునకు ఉప్పరవీథిలో తీవ్రతనువై దాటుతున్నాడు. నిర్భరపవనప్రకంపవిసరన్నవనీల వలాహకాకృతియై మనోహరంగా తన మీదకు వస్తున్నాడు. తాను వీరుడా! తాను కంసుడా! సర్వలోకాలు తన పరాక్రమంముందు నిల్వలేకపోయిన స్థితి వున్నదా! కంసునకు అంతయు ఏమిటిగానో వున్నది. తనకు విన్పిస్తున్న వికటమధురాట్టహాసం ఈ సమాజవాటంలో తక్కిన రెవ్వరకు విన్పించడములేదువలె వుంది. వారు శ్రీకృష్ణునియందే బద్ధదృష్టులై వున్నారు. అతడు తన మీదకు విక్రమించడమును తిలకిస్తున్నారు. తాను ఏమియు చేయలేకపోతున్నాడు. కదలలేకపోతున్నాడు. ఆ విన్పిస్తున్న నవ్వులు, కహ కహాట్టహాసాలు, సంకెలలై తన్ను బంధిస్తున్నట్లు వున్నాయి. అందువలన తనకు బాధ అనిపించడము లేదు. ఆత్మ తేలికపడుతున్నట్లు వుంది. వికటమైన ఆ అట్టహాసం మధురమై ఉద్గీథాన్ని పోలి తనకు మధురంగా సర్వజీవితపరమార్థంగా ఆనందాన్ని చేకూరుస్తున్నది. అంతలో ఆనవ్వులు తాండవకేళీరమ్యపద సంఘట్టనములుగా పరివర్తనంచెందాయి. ఆ పదసంఘట్టనమునకు తన హృదయక్షేత్రం రంగం అవుతున్నట్లు వుంది. ఆ పదసంఘట్టనం తనకు బాధగా వున్నదా! చక్కిలిగింతలుపెడుతూ, ఆనందాన్ని సంపాదించిపెడుతున్నదా! కంసుడు అనుకున్నాడు: ఇప్పుడు నాకు ఈ నా మీదకు వస్తున్న కృష్ణునియందు వైరం జనించడం లేదు. ఆ కృష్ణుడు తనకు కృష్ణుడుగా కన్పించడంలేదు. గరుడుని మూపుమీద పదయుగాన్ని ఘటిల్లచేసి, శంఖచక్రవర్మరుచిర శార్ఙ్గఖడ్గశరరాజితపాశగదాది సాధనోత్కరనికరములు ఆత్మకరకంజములలో ధరించి, భూతిసంభరిత మహాష్టబాహుడైన పురుషుడు, ఎవ్వడో, కృపామతియై తన్ను కావడంకోసం వస్తున్నవాడువలె కన్పిస్తున్నాడు. ఆ వస్తున్న అతని ఆ ఆకారం తనకు విచిత్రంగా కన్పిస్తున్నది. బలిప్రబలశోభనప్రతిఘటనోద్భటుడు, వటుడు, మాయానటుడు, ఒక్కడు త్రివిక్రముడై భూనభోంతరాళాలు నిండుతున్నట్లు కన్పిస్తున్నది. సురశత్రుయూథపవధోగ్రుడు, విస్ఫురితాట్టహాసవక్త్రుడు, ఘనదంష్ట్రాపావకవిధూతదిగంతరుడు, నృసింహుడు విజృంభిస్తున్నట్లు వుంది. సర్వలోకములు అంకిలి పొందగా మహార్ణవంలో ఒరగి నిమగ్నమైపోయిన ధరణీతలాన్ని, ఉద్ధతిమెయి కొమ్మున ఎత్తడంకోసం వస్తున్న ఆదివరాహమూర్తిని పోలి వుంది. ప్రకట మకరవరుణపాశములనుండి, జలములనుండి, ఎంగును పాలియకుండా తన్ను పరాయణంగా భజించేవారిని రక్షించే మత్స్యమూర్తియొక్క విద్యమానకీర్తివలె వుంది. రాముడు, రాజకులైకవిరాముడు, భృగుసత్కులాబ్ధిసోముడు, సుగుణస్తోముడు, విలయకాలఖండపరశ్వధ ప్రథమావతారాన్ని పోని పరశ్వధరాముని విశంకట విక్రమావతారాన్ని పోలివుంది. తాటక ప్రాణములను



"త్వరగాతియ్యి ... కారువోనరొస్తున్నాడు."

చిత్రకారుడు: జి. కృష్ణవినోద్ (హైదరాబాదు)

హరించినవాడు, విశ్వామిత్రుని యజ్ఞాన్ని సంరక్షించినవాడు, శివధనుచ్ఛేత్త, మారీచ సుబాహులను, విరాధ కబంధులను, ఖరదూషణాదులను దండించినవాడు, సుగ్రీవుని కాపాడినవాడు, వాలిని వధించినవాడు, వారాశి గర్వాన్ని ప్రక్కలించినవాడు, సేతుబంధనశిల్పి, రావణవంశాటవీదావానలము, రామభద్రుడు ధనుష్పాణియై చెల్లరేగుతున్నట్లు వుంది. కంసుడు తన తమగంమీదకు హర్యక్షాన్ని పోలి దూకుతున్న భగవంతుణ్ణి మరిఇంత దీక్షగా చూచినాడు. ఆవస్తున్నది ఒక్కరా? ఇద్దరా? తనకు విన్పిస్తున్న ధ్వనులు ఒక్కటా? రెండా? తనలో నాట్యమర్యాదము పోతున్నట్లు అనిపిస్తున్న పాదములు ఎవ్వరివి? అవి తామరపూవులు తాకుతున్నట్లు తన హృదయాన్ని తాకుతున్నాయి. బాధను కల్గిస్తున్నాయి. తన్ను ఏమీ చేయలేని వానిని చేస్తున్నాయి. తన్ను మనసాస న్యాసిని చేస్తున్నవి. ఆ రూపం ఎవరిది? అది ఎక్కడనుంచి బాహిరిల్లింది? తనలో ఆ రూపం దహరంలో ఆడుతున్నది. బయట ఆ రూపం శ్రీకృష్ణునిలోనుండి ఉద్భవిస్తున్నది. ఆ రూపం ఎట్టిది? స్త్రీయా? పురుషుడా? అహో! అది స్త్రీమూర్తి! తాను శ్రీకృష్ణజన్మదినమునాడు, ఒక శ్రావణ బహుళ అష్టమినాడు, దేవకి ఒడిలో దర్శించిన మూర్తికాదా ఇది! అవును. ఆమె యోగమాయ. అవును. ఆమె భగవంతుని నిద్ర. ఆమె ఇప్పుడు తన్ను కప్పుతున్నది. నవ్వులతో, నాట్య హేలావికట విలాస మధురిమలతో తన్ను ముసురుతున్నది. ఆమె నారాయణి. నారాయణ భగిని. దేవి. త్రిభువనేశ్వరి. ఆమె కళ్లక్కుముందు కన్పించగా కంసుడు తన మనస్సులో అనుకున్నాడు: తల్లీ! నువ్వు సిద్ధివి. ధృతివి. శ్రీవిద్యవు. సన్నతివి. మతివి. సంధ్యవు, రాత్రివి. ప్రభవు. నిద్రవు. కాళరాత్రివి నువ్వు. ఆర్యా! కాత్యాయనీ! దేవీ! కౌశికీ! బ్రహ్మచారిణీ! నీకు నమస్కారం. నీవు ఉగ్రచారివి. మహాబలవు. జయవు. విజయవు. పుష్టివి, తుష్టివి, దయవు నీవు. తల్లీ! నువ్వు జ్యేష్ఠవు. నువ్వు యమభగినివి. నీలకౌశేయవాసినివి. బహురూపవు. విరూపవు. అనేకవిధచారిణివి. విరూపాక్షివి. విశాలాక్షివి. భక్తులను పరిరక్షించేదానివి. త్రిశూలీ! పట్టిసధరా! సూర్యచంద్ర పతాకినీ! నువ్వు కలహప్రియవు. బలదేవభగినీ! నీవు రజనివి. నీవు నందగోపుని బిడ్డవు. తల్లీ! నేను నిన్ను ఎరుగుదును. నీవు దేవతలకు జయాన్ని కోరేదానివి. సర్వభూతాలకు నిద్రవు. తల్లీ! ఇప్పుడు నేను ఆ భూతాలలో ఒకడిని. నన్ను దీర్ఘనిద్రలో ముంచడానికి వస్తున్నావా? లేక నిత్యజాగరితుణ్ణి చేస్తున్నావా? అదే అర్థంకావడంలేదు. నీవు ఎవ్వరవుకాదు? నీవు శకునివి. పూతనవు. సుదారుణవు. క్షత్రియులయందు మోహినివి. బ్రాహ్మణులలో విద్యవు. ఓంకారానివి. వషట్కారానివి. ఈ సర్వంలోను నీవు వ్యాపించి వున్నావు. స్థావర జంగమాత్మకమైన జగత్తు అంతా నువ్వు. నువ్వు నా హృదయంలో వున్నావు. నా కన్నులముందు వున్నావు. నా మనస్సులో వున్నావు. నాలో నీవు లేనిచోటు లేదు. త్వయిమే హృదయం దేవి; త్వయిచిత్తం మనస్త్వయి; రక్షమాం సర్వపాపేభ్యః; ప్రసాదం కర్తుమర్హసి. ★

భిషగ్గర్వ భంగం

తొయ్యేటి భానుమూర్తి



ఆశానగరాన్ని అనంగుడనే రాజు పాలిస్తున్నాడు. ఆ మహారాజు పాలనలో ప్రజల కేవిధమైన ఈతి బాధలు లేవు. దేశమంతా పాడి పంటలతో తులతూగుతూంది. ఆశా నగరాన్ని పాలించిన రాజు లందరి కంటె అనంగమహారాజే వెయ్యి రెట్లు గొప్పవాడని, ఉదారుడని దేశ దేశాల ప్రజలు చెప్పుకుంటున్నారు.

మానవులకు కష్టాలే లేకపోతే తమ ధనాన్ని శక్తిని కూడా సాధారణంగా సుఖసంతోషాలకే వినియోగిస్తారు. ఈ అనంగుడువిద్యావంతుడు, గుణవంతుడు, రూపవంతుడూను. అందువల్ల తన ఖజానాలోని ఐశ్వర్యాన్ని వినోదాలకు, పరాయి దేశాలనుండి వచ్చే పేదసాదలకు మాత్రమే ఖర్చు చేస్తున్నాడు. విద్యా వినోదాభిలాషి అయిన ఆ అనంగ మహారాజుకు ఒక కోరిక కలిగింది. ప్రపంచదేశాల్లో ఏ రాజాస్థానం లోను లేని అన్ని శాస్త్రములు తెలిసిన గొప్ప పండితులను తన ఆస్థానంలో నిలపాలనీ, సాక్షాత్తు సరస్వతిదేవినే తన కొలువులో కొలిచి ప్రపంచమంతా తన కీర్తిని వ్యాపింప చెయ్యాలని నిశ్చయించుకొన్నాడు. వెంటనే ఈ విషయాన్ని మంత్రికి చెప్పి వార్తాహారుల్ని దేశ దేశాలకు పంపించాడు.

మంత్రికూడా ఉత్సాహవంతుడు, బుద్ధిమంతుడు, గుణవంతుడు అయినందువలన మహారాజుతో ఒకరోజు ఇలా అన్నాడు: "మహాప్రభూ! మన రాజ్యంలో నివసించే పండితులే గాక ఇతర రాజ్యాల మహావిద్వాంసులు కూడా విజ్ఞప్తులు పంపుతున్నారు. ఆ విజ్ఞప్తులను బలపరుస్తూ మన

సామంతరాజులు పంపే లేఖలుకూడ చేరుతున్నాయి. ఏ రాజాస్థానంలోను లేని గొప్ప పండితులే మన ఆస్థానంలో వుండాలని మీ ఆశయం కాబట్టి వచ్చిన వారినందరినీ పరీక్షించి, గెలిచినవారినే మన ఆస్థానంలో నియమిద్దాం. అందుకు మన ప్రధానాస్థాన పండితుడు ఉద్దండుడే పరీక్షాధికారిగా తగినవాడు." అని సలహా ఇచ్చాడు. రాజు అందుకు అంగీకరించాడు.

రాజాజ్ఞ శిలాఫలకంపై వ్రాయించి సభాభవన ద్వారం వద్ద పెట్టించాడు మంత్రి. ఉద్దండ పండితుని సమక్షంలో పరీక్షింపబడి నెగ్గి, రాజాస్థానంలో స్థానం సంపాదించుకున్న పండితులు, కవులు, కళాకారులు, శాస్త్రజ్ఞులు అనంగమహారాజువల్ల అగ్రహారాలు, ఇతర బహుమానాలు, బిరుదులు పొంది తమ తమ విద్యలతో మహారాజును వినోదింప జేస్తున్నారు. మహారాజు సభాభవనం నిత్యకల్యాణం పచ్చతోరణంగా వుంది. ఈ వార్త దేశదేశాలు వ్యాపించి అనంగుడి కీర్తిప్రతిష్ఠలు పెరిగాయి.


అనంగమహారాజు పండిత సభ ఏర్పాటు చేశాడు. ఈ సభ విజయదశమినాడు ఏర్పాటుచేయడంలో ఏదో ప్రత్యేకత కలదని ఇరుగుపొరుగు రాజ్యాల ప్రజలు, సామంతరాజులు కూడా సభకు వచ్చారు.

మంత్రి లేచి రాజాజ్ఞ ఇలా చదవనారంభించాడు. "మహా పండితులకు మా నమస్కారములు. ఈ నాటి విజయదశమిసభ మహారాజావారి జన్మదినోత్సవ కారణంగా విశేషమయినది. ఈనాడు మీ మీ పాండిత్యాలను సంపూర్తిగా ప్రదర్శించే అవకాశం వచ్చింది. మా సామంతులు, ప్రజలు కూడ మహారాజులుంగారు చేసిన పండితుల ఎన్నికను చూసి సంతోషిస్తారు. ఏ శాస్త్రం ఎందువల్ల గొప్పదో, అన్ని శాస్త్రములకంటె, అన్ని కళలకంటె యే శాస్త్రం, యే కళ గొప్పదో నిరూపించ గోర్తాను. పండితులు, శాస్త్రజ్ఞులు, కళాకారులు తమ తమ వాదాన్ని ప్రారంభించ గలందులకు మనవి చేస్తున్నాను." అని ప్రకటన పూర్తి చేశాడు.

సభలోనివారంతా "ఈ ఒక్క ప్రశ్నతో ఏ పండితుడి పాండిత్యం ఎంతటిదో తేలిపోతుంది" అని గుసగుసలు పెట్టుకున్నారు. గంటమ్రోగటంతో సభ నిశ్శబ్దమయ్యింది.

"ఏ విద్యలు, శాస్త్రాలు చదువనవసరం లేకుండానే మానవులు చిత్రాలను శిల్పాలను చూసి బ్రహ్మానందం పొందుతారు. మనోహరాకారం చూసిన తరువాత మానవుడు ఆహారాన్ని కూడా మరిచిపోతాడు. శిల్పచిత్రలేఖనాల గొప్పతనం ఇంత





డబ్బు తీపి

ఒక కోమటి కొట్టు వద్ద
సరకులు కొని పల్లెకాపు
ఒక్క రూప్యమిచ్చి యింక
తక్కిన డబ్బిమ్మనియెను.

లెక్కకట్టి షావుకారు
ఒక్కఅణా వచ్చునంచు
పెట్టెలోనియణా తీసి
పెట్టె కాపుచేతిలోన.

పల్లెకాపు తాను కొన్న
సరుకులు సరిచూచుచుండ
జారిపోయె నణాకాసు!
యెంత సేపు వెదకిన నా
యణాకాసు దొరకలేదు...

"అణాకాసుకొఱ కింతటి
అలజడి యెందుల కయ్యా?
ఒక్క అణా పోయినచో
తక్కువేమి నీకు రైత!"
అని పలికెను షావుకారు.

అనిన విన్న పల్లెకాపు
యితనికొక్క గుణపాఠము
చెప్పగవలెనంచు తలచి

జేబులోని డబ్బుతీసి
శేరు పెసలరేటుకొక్క
అణాకాసు తక్కువిచ్చి
"శేరు పెసలనీయు" మనెను.

"శేరు పెసలరేటునకును
అణా ఒకటి తక్కువయ్యె
అది యిచ్చిన పెసల నిత్తు."
నని పలికెను షావుకారు

"అణా ఒకటి తక్కువైన
పెసల నీయనందురు కద!?
అణాకాసు తక్కువైన
ప్రాణములే పోవునండి?"
అని యడిగెను పల్లెకాపు

దీని విన్న షావుకారు
తపిమాటకు సిగ్గుపడెను
ఎవరిడబ్బు వారికి బహు
తీపియంచు తెలిసికొనెను.


పల్లెకాపు నవ్వుకొనుచు-
"అణాపోతె పోయెగాని
షావుకారు కొక్కనీతి
నేర్పితిన"ని గర్వించెను!

—మూనేపల్లి సత్యనారాయణ

కంటె వర్ణించ నవసరం లేదు." అని శిల్పకళ తెలిసిన చిత్రకారుడన్నాడు.

"పరమశివుడుకూడ నాట్యం చేసి ఆనందిస్తాడు. కాలిఅందెల ధ్వనులు, హావభావ విలాసచేష్టలు - విన్నా చూసినా మన శరీరమే ఉప్పొంగి పోతుంది. ప్రాణరహితము లయిన చిత్రములు, శిల్పములు మానవునికి నాట్యకళ ఇచ్చే ఆనందాన్ని ఎంత మాత్రం ఇవ్వలేవు. కనుక నాట్యకళకంటె గొప్పకళ, గొప్ప విద్య మఱొకటి లేనే లేదు" అని నాట్యాచార్యుడన్నాడు.

అది విని కవిచంద్రుడు లేచి "మహారాజా! నాట్యకళగాని, శిల్పకళగాని, చిత్రకళగాని మానవుల కిచ్చే ఆనందం తాత్కాలిక మైనది. శిల్పాలు, చిత్రాలు, కదలలేవు. కదిలే నాట్యకత్తె నోటిమాటాడదు. అప్పటికప్పుడు సంతోషాన్నిచ్చేవి



కళలు కానేకావు. శాశ్వతంగా ఆనందాన్నిచ్చే కవిత్వం కంటె గొప్ప కళ లేనేలేదు."

సంగీతశాస్త్రజ్ఞుడు లేచి "మహారాజా! కళ్లు కలవారు, జ్ఞానం కలవారు మాత్రమే చిత్రలేఖనం శిల్పం చూడగలరు. కవిత్వాన్ని అర్థం చేసికోగలరు. అంధులు సయితం విని సంతోషించగల కళ, విద్య సంగీతం ఒక్కటే! సంగీతం వింటే పాములు సయితం నాట్యం చేస్తాయి. కనుక సంగీతంఅన్ని కళలకంటె విద్యలకంటె గొప్పది." అని గంభీరంగా పలికాడు.

వ్యాకరణశాస్త్ర పండితుడు గొంతుకు సవరించుకొని లేచి "మహాప్రభూ, కళలు-శాస్త్రములతో తులతూగవు. క్షణకాలం సంతోషాన్నిచ్చి ప్రజలను దుర్వ్యసనాలకు సయితం అలవాటు చేస్తాయి. మానవుల్ని సన్మార్గంలో నడిపి ఇహలోక సుఖాలకు వశులు కాకుండా చేస్తాయి శాస్త్రాలు. జ్ఞానాన్నిచ్చి మానవుల్ని బుద్ధిమంతులనుగా చేయగలదే గొప్పవిద్య.

వ్యాకరణ శాస్త్రమే లేకపోతే ఏ విద్యలేవీ వుండేవికావు. అన్ని విద్యలకు మూలమైనది కనుక వ్యాకరణశాస్త్రమే అన్ని శాస్త్రముల కంటె, కళలకంటె గొప్పది" అన్నాడు.

ఆ తరువాత తర్కశాస్త్ర పండితుడు శాలువా సవరించుకొని తన వాదాన్నిలా ప్రారంభించాడు: "మహామంత్రీ! విద్యలెన్నో వుండవచ్చును. శబ్దము లెన్నో వుండవచ్చును. ప్రపంచములోని సమస్త వస్తువుల ఆద్యంతాలను తర్కించి సత్యాన్ని నిరూపించేది తర్కశాస్త్రం ఒక్కటే! బుద్ధిని వికసింపచేయని విద్య విద్య కాదు. తర్కశాస్త్రమే శాస్త్రములలో గొప్పది" అని గర్జించాడు.

వెంటనే ఒకపండితుడు లేచి "అందరూ మహారాజును సంబోధిస్తూ వాదించారు. మీరు మంత్రిని ఎందుకు సంబోధించారో సెలవిస్తారా?" అన్నాడు.

అందుకు తర్కపండితుడు "ఇదుగో! తర్కంయొక్క గొప్పతనమే అది. రాజ్యానికి రాజుకంటె మంత్రి ముఖ్యం. మహారాజు వంశపారంపర్యంగా సింహాసనాన్ని ఆక్రమిస్తాడు. ఆయన ఎలాంటి వాడయినా తెలివిగల మంత్రే రాజ్యాన్ని సక్రమంగా నడిపిస్తాడు. యౌగంధరాయణుని వంటి మంత్రులే దీనికి నిదర్శనము. అందుకే నేను మంత్రికి ప్రాధాన్యం ఇచ్చాను. ఇందువల్ల తర్కశాస్త్రప్రభావం ప్రత్యక్షంగా అందరికీ తెలిసే వుండవచ్చును" అన్నాడు. సభలోనివారు ఔనౌనని కరతాళ ధ్వనులు చేశారు. మహారాజు నవ్వుకున్నాడు.

వేదాంతపండితుడు చిరునవ్వు నవ్వుతూ "మహారాజా! గిన్నెలో నెయ్యి వుందా? నేతిలో గిన్నె వుందా?" అని తర్కించేందుకు తర్కశాస్త్రం పుట్టలేదు. అవన్నీ ప్రత్యక్షంగా చూసేవాడికే తెలుస్తాయి. వేదాంత శాస్త్రాన్ని నిరూపించడానికే తర్కశాస్త్రం ఉంది. తర్కశాస్త్రం చదివి వేదాంతం చదవకపోతే గాడిదై పుడతాడని ఆర్యోక్తి. వాదన ఎప్పుడూ సిద్ధాంతం కాజాలదు. సమస్త ప్రపంచము మాయయని అన్నిటికంటె గొప్పవాడయిన భగవంతుడొక్కడే నిత్యమైనవాడని, జ్ఞానోపదేశం చేసేది వేదాంతశాస్త్రం. ఇదిసత్యం" అని తన స్థానంలో కూర్చున్నాడు.

తరువాత జ్యోతిష శాస్త్రజ్ఞుడు తన వాదాన్నిలా ఆరంభించాడు:

"మహారాజా, మానవులు తాము చేసికొన్న కర్మం ననుసరించే ఈ లోకంలో జన్మించి సుఖదుఃఖా లను భవిస్తున్నారు. ప్రతిజీవి దుఃఖంలో ఉన్నప్పుడు వ్యాకరణంగాని, తర్కంగాని, కళలుగాని, వేదాంతంగాని

భిషగ్గర్వభంగం

ఏమీ సహాయం చేయలేవు. పావ కర్మల ప్రభావంవలన వచ్చే రోగాలను మందులు మాకులు నయితం నివారించ లేవు. ఆశతోనే మానవులు జీవిస్తున్నారు. మానవుని దుఃఖాన్ని పారద్రోలి భవిష్యత్తును తెలియ చేసేది జ్యోతిషం ఒక్కటే! ఈ శాస్త్రం లేకపోతే మానవుడు మంచి దారిలో ప్రయాణించలేడు. కనుకనే

జ్యోతిషం భగవంతుని నేత్రమన్నారు ఋషులు." అని వాదం ముగించాడు.

అది విని వైద్య శాస్త్రజ్ఞుడు ఆవేశంతో లేచి "మహాప్రభూ! ఇదంతా వట్టి బూటకం. ఆకాశంమీద వున్న నక్షత్రాలు-గ్రహాలు భూమిమీద వున్న మనలనేమి చెయ్యగలవు? భూమి పంటలు పండిస్తుంది. ఆహారాన్నిచ్చి మనల్ని పోషిస్తూంది. ఓషధుల్ని పుట్టించి మన రోగాల్ని పోగొడుతూంది. వైద్యశాస్త్రం గొప్పతనం వెయ్యి తలలున్న ఆ ఆదిశేషుడే వర్ణించాలి. ప్రాణం పోయేవాడికి జ్యోతిష్కుడు భవిష్యత్ఫలితాలెందుకు? ఎన్నో ఓషధులు సేకరించాలి. ఈ జ్యోతిష శాస్త్రం నిర్ణయించిన మారక యోగాల్ని వైద్య శాస్త్రం పటాపంచలు చేస్తూంది. అమాయకులైన వారిని మోసగించడానికి జ్యోతిషశాస్త్రం ఉపయోగపడుతుంది. ప్రజలను రక్షించడానికి మా వైద్య శాస్త్రం సహాయపడుతూంది. కనుక మా వైద్యశాస్త్రమే గొప్పది." అని గట్టిగా ఘోషించాడు.

"రాజా! ఈ వైద్యశాస్త్రజ్ఞుడు మమ్మల్ని మోసగాళ్ళంటున్నాడు. తిరిగి మా శాస్త్ర ప్రభావాన్ని నిరూపిస్తాను. తమరు అనుమతించగోర్తాను" అన్నాడు జ్యోతిషశాస్త్రజ్ఞుడు.

"ఓ జ్యోతిషాచార్యా; మీరు మీ శాస్త్రాన్ని ఒక్కసారే నిరూపించాలి. ఇతర శాస్త్రాలను ఒక్కసారే ఖండించాలి. ఈ విధంగా మధ్యలో లేచి వాదించరాదు." అన్నాడు మంత్రి.

"ఈ విషయాన్ని మొదట నిర్ణయించలేకపోయారా?" అని జ్యోతిష్కుడు ప్రశ్నించాడు.

"మేము శిలాఫలకంపై సభా నియమాలు వ్రాయించి సింహద్వారందగ్గరే ఉంచాం." అని జవాబిచ్చాడు మంత్రి.

ఇంతలో వైద్యశాస్త్రజ్ఞుడు కల్పించుకొని "జ్యోతిష్కులు ఎప్పుడూ ఆకాశాన్నేగాని భూమిని చూడరులెండి." అని పరిహాసించాడు. సభ ఒక్కసారి గొల్లుమన్నది.

వెంటనే మంత్రి కలుగజేసుకొని "మహామహులారా; మీలో మీరీవిధంగా గేలిచేసుకోవడం బాగుండలేదు. విషయమును విడచి సభలో ఎవ్వరూ మాట్లాడరాదు. మరొకరెవరైనా వాదాన్ని ప్రారంభించండి. లేకపోతే సభ ఇంతటితో పూర్తిచేద్దాం" అన్నాడు.

(ఇంకావుంది)

సినిమా

వార్తాభరణం

చేతనావారి 'గుళ్లో పెళ్ళి' పూర్తికావచ్చిందనీ, ఒకటి రెండు కాల్‌షీట్ల పని కాగానే తెలుగునాట కాపురానికి రాగలదనీ తెలుస్తున్నది. రమణమూర్తి, కృష్ణకుమారి, మిక్కిలినేని వగైరాలు నటించిన ఈ చిత్రానికి కోవెలమూడి ప్రకాశరావు దర్శకుడు. ఈ సాంఘిక చిత్రం చక్కని సమస్యలతో కూడిన చిక్కని వలపు కథ అనీ, 'డబ్బుకు లోకం దాసోహం' అనే సనీతత్వం వినిపిస్తుందనీ వార్తలు.

* * *

కె. పి. ఆర్ట్ ప్రొడక్షన్స్ 'కన్నకొడుకు' చిత్రం త్వరితగతిని పూర్తి కావచ్చింది. జగ్గయ్య, దేవిక ముఖ్యగువారు నటించే ఈ చిత్రానికి కృష్ణారావు(ఆలుమగలు)దర్శకుడు. పి. కోదండపాణి కట్టిన బాణీలు ఇందులో పసందుగా తొలిసారిగా వినిపిస్తాయి

* * *

శాంతికళావారి తొలిచిత్రం (నామకరణం ఇంకా జరగలేదు) హుటాహుటిని తయారవు తున్నది ఈ సాంఘికంలో రామారావు, అంజలి, రేలంగి, గిరిజ, కె. వి. యస్. శర్మ వగైరాలు నటిస్తున్నారు. మానాపురం అప్పారావు దర్శకుడు.

* * *

డి. బి. యస్. ప్రొడక్షన్స్‌వారి 'పెండ్లి పిలుపు' పన్నెండు రీళ్లు తయారైనవి. రామారావు, దేవిక, కన్నాంబ, గిరిజ, రేలంగి, సూర్యకాంతం, సి. యస్. ఆర్., కె వి యస్. శర్మ, హేమలత, బాలతార పీతి నటిస్తున్నారు. సంగీతం కూర్పు ప్రసాద రావు, దర్శకత్వం-వి. శేషగిరిరావు. రామారావు, దేవిక యుగళగీతం ఒకటి త్వరలో చిత్రిస్తారు. రచన ఆరుద్ర, ఆత్రేయ. కెమిరా బుల్ బుల్, నిర్మాత — దినవహి భాస్కర నారాయణ.

* * *

'భక్తశబరి' చిత్రంతో పేరుపొందిన సుఖీభవ ప్రొడక్షన్స్‌వారు 'సీమా' హిందీ చిత్రం ఆధారంగా ఒక సాంఘికం నిర్మిస్తున్నారు. ఇది కాక 'మూడు పూలు ఆరుకాయలు' 'భికారి రాముడు' అనే చిత్రాలు కూడా నిర్మిస్తున్నారు.

ఎం. ఎం. ప్రొడక్షన్స్‌వారి తొలి సాంఘిక చిత్రం విజయా స్టూడియోస్‌లో శరవేగంతో తయారవుతున్నది. పేరు ఇంకా పెట్టలేదు. అన్నదమ్ములు ఇద్దరూ పరస్పరం తెలియకుండా ఒకే యువతిని ప్రేమించిన గడ్డుసమస్య ఈ చిత్రకథకు ఆధారం. దర్శకుడు మధుసూదనరావు. జగ్గయ్య, రమణమూర్తి, రమణారెడ్డి, కె. వి. యస్. శర్మ, జమున, రాజసులోచన, హేమలత ముఖ్యగువారు పటేవటులు. మాటలు పాటలు సరసరాజు, చిరంజీవి వ్రాస్తున్నారు. సంగీతం బి. గోపాలం. ★



అంజలి పిక్చర్స్‌వారి 'ఋణానుబంధం'లో అంజలీదేవి.

కథకాళ్లకు బంధం
(ఋ)రుణానుబంధం

చిత్రనిర్మాణం కళ అనేరోజులుపోయి మోజులు పరిశ్రమలమీదికి మారగానే చిత్రలాభం అనేసినీతిచంద్రిక ప్రథమాధ్యాయం అంజలీపిక్చర్స్ వారి "ఋణానుబంధం"తో ప్రారంభమైంది. తలాతోకాలేని ఉదాహరణలనీ, మిథ్యావాదాన్ని బలపరచే కాలమాగణాలనీ తోరణాలుగా గర్వకారణాలుగా చెప్పుకు పొంగిపోయే చిత్రాలకోవకి చెందింది, రంజయిన మధు(మతి) గీతాలతో రంగైననాట్యాలతో కళ్లు జిగేల్‌మనే ఛాయామేయ కిరణమును హత్తుకుని అందంగా తయారయిన "ఋణానుబంధం" విజయోద్యానంలో కలుగురితో పాటు క్రొత్తకొవిశేఖరులకుకూడా ప్రదర్శించ ప్రయత్నించారు.

చూడగలిగినంతవరకు ఈ చిత్రం లక్ష్మి (అంజలి) అనే పల్లెపడుచు వ్యక్తిత్వాన్ని, విజాయితీని సూచించేకథ. పుట్టింపాడు జమీందారు (సి. యస్. ఆర్.) అతనిభార్య (నిర్మల) బంగారం భూస్థాపితంచేసి తమ ఒక్కగానొక్క కొడుకు భవితవ్యం భద్రంగా ఉంచామనే సంతోషంలో దీపావళినాడు అగ్నిప్రమాదంలో చిక్కుకుని మరణిస్తారు. జమీందారిణి, ఆమెకొడుకును, లక్ష్మి, సుబ్బన్న (గుమ్మడి) అనే కాడీయువకుడు మంటలలోంచి తప్పిస్తారు కాని జమీందారిణి తర్వాత చనిపోతూ తనకొడుకు పెంపకంభారం లక్ష్మికి అప్పగించిపెట్టి, డాక్టర్ చదివించమనిచెప్పి మాట తీసుకుని కన్నుమూస్తుంది.

లక్ష్మికి జీవితంలో మహత్తరమైన ధృతి యేర్పడుతుంది. 'బాబును పెంచి పెద్దచేసి డాక్టర్ చదివించాలి' అసలుకథ ఇక్కడనుంచి మొదలవుతుంది

లక్ష్మి పట్నం బయలుదేరి బాబుతోసహా ముందే కథానాయకుడు సూర్యం (నాగేశ్వరరావు)తో రైల్వే పరిచయం చేసుకుని విముఖురాలై, తర్వాత బాబును స్కూల్లో చేర్చే ప్రయత్నంలో ఆ స్కూల్లోనే సూర్యం మేష్టర్‌గా చేరినసంగతి కూడా గమనించి అతని సహాయంతో బాబును చేర్పించి అతనిపట్ల సుముఖురాలవుతుంది. ఆ స్కూలు హెడ్‌మాస్టర్, నరసింహం (రేలంగి) సూర్యం మేనమామ. కాబోయె మామ యింట్లో లక్ష్మి పనికత్తెగా చేరుతుంది ఆ హెడ్‌మాస్టర్, భార్య గజలక్ష్మి ఉరఫ్ మహంకాళి (సూర్యకాంతం) కూతురు రాధ (గిరిజ) అయింటిని ఒకకొలిక్కి తెస్తూఉంటారు కాబోయే అల్లుడు సూర్యం ఆ బాధ పడలేక వేరకూడు తీసుకుని ఉంటాడు. అయినా 'బా(వ) బా(వ)' అంటూ మధ్యమధ్య రాధ అతన్ని బాధపెడుతూ ఉంటుంది. రాగాల రవ్వట్లు, భోగాల బొబ్బట్లు, ప్రేమ పెసరట్లు పట్టుకొచ్చి వలపు తినిపించాలని చూస్తుంది వీరిద్దరిమధ్య ప్రేమలేఖలు చేరవేయబోయిన లక్ష్మిని గాఢంగా సూర్యం ప్రేమిస్తాడు.

అక్కడినుంచి కథ అడ్డం తిరుగుతుంది ఇంతలో పాతిపెట్టిన బంగారం విషయకాన చూసిన సుబ్బన్న అది ఆ జమీందారు కొడుక్కి చెందాలనే పట్టుదలతో పట్నం వస్తాడు. అది పోలీసుల కైవసం చేస్తాడు. లక్ష్మిని కలుసుకుంటాడు. ఇదే అదనుచూసి గజలక్ష్మి వారిద్దరికీ తంపులుపెట్టి రాధా సూర్యంలకు పెళ్లిచేస్తుంది. సూర్యం మనసు విరిగిపోతుంది

అటుతర్వాత లక్ష్మి ఊరువిడిచి నేపథ్యగీతం మీదుగా నడిచి ఎక్కడికో వెళ్లిపోతుంది.

తెలుగుసినిమా కథనపథంలో అడుగుతప్పకుండా కథ ఇష్టప్రకారం నడిచిపోతుంది. ఆ తరువాతకథ అక్షరాలలోకన్న అక్షరాలామాసే చూడగలవారికి యథోచితంగా కనిపిస్తుంది.


ఇందులో మనకు (ఋ)రుణానుబంధం కనిపించదు. లక్ష్మి, బాబుల కరుణానుబంధమూ, లక్ష్మి, సూర్యం ఈ యిద్దరి ఋణానుబంధమూ మాత్రం కనిపిస్తాయి

పల్లెపడుచు గడుసుదనం, చిలిపితనం అంజలి చక్కగా ఒలకపోసింది సూర్యంగా నాగేశ్వరరావు బడిపంతుల్లా కాక, బళ్లోపిల్లాడులా ఆడుకున్నాడు. సుబ్బన్న పాత్రలో గుమ్మడి నటనకు తగినచోటు దొరకలేదు రేలంగి, సూర్యకాంతం, గిరిజ, హరనాథ్, సి.యస్.ఆర్. రాజనాల, పేకేటి వగైరాలు నటించిన ఈ చిత్రం కమ్మని పాటలు రెండు వినిపించింది 'కీగీతం, పొలాలకు నీరుపెడుతూ బావిదగ్గర పాడిన పాట బాగున్నాయి

మొదటినుంచీ చివరదాకా అన్నిహంగులతోను, మధ్య కొన్ని రంగులతోను వేగంగా నడవని ఈ చిత్రానికి వేదాంతం రాఘవయ్య దర్శకత్వం, ఆదినారాయణరావు సంగీత దర్శకత్వం వహించారు.

వాస్తవికతకు దూరంకాని జీవితకథలు తెలుగుతెరకు తేవడానికి అంజలీపిక్చర్స్ ఇకముందయినా కృషిచేయడం అవసరం ★

ప్రగతి ఆర్ట్ పిక్చర్స్ వారి 'మా బాబు'లో సావిత్రి నాగేశ్వరరావు.



మహా మంచి పసరిగింది లెండి.

అన్నట్టు మీరువిన్నారో లేదోగాని దబ్బికి సంగ్రైయ్యారుకున్నదంత పెద్దస్థాయూను... నను సేసారో నను సే ఏంజేస్తాం నలుగురికీ పాటే నారాయణా అన్నారు మరి. నాకు మట్టి బడుతోంది నను సే లాంగ్వేజి – ఏమిటీ పబ్లిక్కు మీటింగా! లేటెస్ట్ కళాఖండం తీసి నాయనకి సన్మానమన్నా లేనామీర నేది. ఇక్కడే ఇదిగాదూ మీటింగూ? అదిగో ఆ పవరు హౌసు దగ్గర్నించి ఈ చివర్న పార్కు దాకా పాండీబజారు పొడుగునా తురాయిచెట్ల కింద జరిగేది బహిరంగసభ గాపోతే మరేమిటను కున్నారు. అలా నవ్వుతారేంసార్. ఇదంతా ఒకాటేసభ. మీకు తెలీంజేవుంది. విశ్వగుణా దర్శ్నపువాడన్నట్టు తెలుగునాడు కొస పంద డయిన మనిషిగదండీ పెద్దసభ పెడితే ఏడజను మందో మాటాడిందికి వసతుంటుంది. మిగతా ఐదొందలమందీ కూడా మాటాడ దల్చుకున్న వాళ్లేగదా అందుకని లేటెస్ట్ ఫాషనేమిటంటే ఆయొక్క పెద్దసభకి నూరుబ్రాంచీలు ఏర్పాటు చేసి పదకరాల బజార్లో నూరుచిన్న మీటింగులు పెట్టుకోడం. ఒహొక్కదాంట్లో ఐదారు గురుంటారు చక్కగా అంథా ఒక్కమారే మాటాడుకోవచ్చు అనేరెటంటాను నేను. ఒహాడు చెప్పేదేమిటండీ మనకి. ఆ మాత్రం మనవూ చెప్పగలవు. అంచేత మీదయా. మీ చిత్తం. ఈ రోడ్డుపొడూఘూనా సాగుతున్న మాటొక్క సభల్లోనూ మీ మాటొక్కటే చెల్లుతుందని గారంటీ కనిపించిన ఎందులోకైనా వెళ్లవచ్చు. అంతా ఒకటే నన్నాడు కవి కోటినదులు—అనిన్నీ అన్నాడు. వినడంమాత్రం పనిపెట్టుకుంటె ఇక్కడే నిలబడొచ్చు పక్కదాంట్లో మీస్పీచికిపాయింట్లు తక్కువైనా, మోసింది కేంపీ లేక ఒళ్లు తేరిపోతున్నా కూడా ఇక్కడే నిలబడొచ్చు. విషయాలు నచ్చకపోతే చేతికొచ్చినవేషం చౌయిజారినవాడిలా మొహం ముడుచుక్కూచోవచ్చు.

ఆహా, కళాఖండంగురించే మాటాడుకుంటున్నాం ఏదో మీకు తెలుసుగా. మనకి మామూలుగా ఏడాదికి పాతిక పిక్చర్లొస్తే వాటిలో మూడు హిట్లయి, మరో మూడిటికి పెట్టిండబ్బొస్తే మిగతావి వెరసి మొత్తం పద్ఘెనిమిది కళాఖండాలేలాయి. అందులో ఏదీ అన్నది తెలుసుకుంటే మంచిది. సంగతులు బాగా బోధపడతాయి.

* * *

మొత్తానికి మహా మంచి పసరిగింది లెండి. లేపోతే ఏమిటిటాకొత్త. కీడి బోడికొత్త పిడూను. ఇన్నాళ్లూ దీన్ని కనిపెట్టుక్కూచున్న [illegible] కొక్కురుకు వకేదు తెలుగూ ఆడియన్సుక్కావలిసిందేమిటో. పెద్దపెద్ద కైంటు డీడిక్కులు కొట్టుకుంటున్నారు ప్రాచీన సంప్రదాయాల్ని బూజుపోకుండా కాపాడుకొస్తున్న వాళ్లు వాటిని ఎంతజూసినా తరణోపాయం ఏమిటో పట్టుగోలేపోతున్నారు. ముఖ్యజీవ పీడొచ్చినావల్లీతో ఫిలింఫీల్డుని చెరిగవతల పారెస్తానంటే యలా. మజాకోవా. అన్నీ కొత్త పద్ధతులు పట్టుగొచ్చి ఉద్దేస్తానండానికి వీరేశం రాజా రామ్మోహన్రాయూ వీరేశలింగం పంతులా. మహామహా వాళ్లకే దిక్కులేదు. సత్యజిత్రాయికి దిక్కుండా– సీమదోర్లు విరగబడి చూసి ఊహ ప్రయిజులు గుప్పించేదాకా.


వీడు తుల్లంగి గుంపలా వచ్చేసి, సినింత్రీలా ఒక్కమారు గోల్చేసి సాగేసి పిక్చర్ని హిట్ చెసుకుంటే ఉన్న వాళ్ళకి ఇన్నాళ్ళు కాగు. అక్కడికి వీళ్ళంతా వతి చెవలాయలూ, వీళ్ళ బుర్రలు చవిటిపర్రలూ అయినట్టుగాదూ సెల్ఫురెస్పెక్టున్నవాడు ఎవడు సహిస్తాడండీ ..

ఏమిటో సెలవిస్తున్నారు మీ పక్కాయన చెవిలో. నావిపావు చెవుల్లెండి నోను ఒప్పుకుంటాను. మేమంతా ఆ పిక్చర్లో పనిజేసి డబ్బుచ్చున్న వాళ్లమే లేపోతే వుచ్చుకుందామని ఆశపడ్డ వాళ్ళమేగావచ్చు అయితేమటుకు పుచ్చుకున్న మోకి మెచ్చుకున్నాంగా పిక్చరు తీస్తున్నపుడూ .. మరి మామాటేలా అయితే ఏవీ సంబంధం లేకపోయినా కిక్కివంచనలేకుండా మాటింగులు కొన్నిలుచెసుకుమరీఈహుఈహ్పాంగిపోతున్న ఇతర మోతుబర్లమాటేమిటటా. వాళ్లంతా పొగరు మోతుబర్లనేనా మీ తాత్పర్యం. వాళ్ల ఆనందం అంతా అబద్ధమనేనా?

ఏమోలెండి. మీరు చిక్కమొహం పెడితే ఇందాక వొచ్చినాయన పార్టీయేమో అనుకున్నాను. ఆయన ధుమధుమలాడిపోయాల్లెండి. నోమాన్ ఈజ్ నైలెండన్నాల్లెండి. ఈ భూప్రపంచకంలో ఎక్కడ ఏ జీవి చచ్చినా, కొంత చెక్కలేచినా మిగతా చరాచర జీవకోటి అంతటా ప్రతి ప్రాణిలోనూ ఒక జీవకణం చచ్చిపోతుందనిన్నీ అందువల్ల ఎక్కడో చర్చిలో గంటమోగితే ఎక్కడో హరహరా అంటూ పల్లకీలేస్తే ఎవడో పోయుంటాడనుకోరాదుట. మనలో ఒక అణువు మరణించిందనటానికి భోర్న యాడవాలిటి. మనందరిదీ కలిపి ఒక మహా శరీరంట.. అయ్యో ఇదీ వరస. ఆయనస్పెషల్ చ్చిందల్లా ఇదే. ఒక పిక్చరు కళాఖంపెపై పోయిందని మనం ఆనందపడ్డం ఏమీ బాగు



అన్నపూర్ణవారి 'వెలుగునీడలు'లో జగ్గయ్య. సావిత్రి.



ఎన్. ఎ. టి. వారి 'సీతారామకళ్యాణం'లో విష్ణుమూర్తి సాక్షాత్కారం

తేధువ.-ఒక ప్రొడ్యూసరు జై పరమేశ్వరా అంటూ జెండా ఎత్తేస్తున్నందుకు చప్పట్లు కొట్టి పార్టీలు ఇచ్చుకోకూడదుట. ఇండస్ట్రీలో ఏ ప్రొడ్యూసరు దెబ్బతిన్నా ఆ నష్టం అందరికీ తగులుందిట. ఇండస్ట్రీలో తీస్తున్న పిక్చర్లన్నీ ఒక్కటే మహాపిక్చరుట. (కథాకమామిషుల విషయం ఈ ముక్క రైట్ అనుకోండి) అంచేత ఒక పిక్చరు దెబ్బతింటే అది మిగతా పిక్చర్లన్నిటికీనుట. ఒక ప్రొడ్యూసరికి చిరాకేసి వెళ్లిపోతే పరిశ్రమకి లోటుట. ఇంక కొత్త వాళ్ళు రారని భయపడాలి. అంచేత మనం ఇలా క్రూరంగా మనిషి పేర్ల మీదా పిక్చరు పేర్ల మీద చవటజోకులు వేస్తూ, నిద్రాహారాలు

గిరీశం లెక్చర్లు

మానేసి హేళన సప్తాహోరాత్రులు చేస్తూ కూచోడం సిగ్గుచేటుట, మనం బాధపడాల్ట.

బాధెందుకంటే నాకు తెలీకడుగుతాగాని మంచిదేగా ఈ వెర్రి మొర్రిమనుషులొచ్చి పిచ్చి పిచ్చి పోకిళ్లుపోతే - అవి హిట్లయి వాటికి పతకాలూ గట్రా వచ్చి పేట్రేగిపోతే కొంపలుమునిగిపోవుటండి. సనాతన భారతీయ చిత్ర సంప్రదాయం సంక్షుభితం అయిపోదు కండీ. ఏవిటేటంటూ వీళ్ళు వీళ్ళ కొత్తాను. సృష్టిలో ఏది కొత్తగా ఉంటుంది.

సూర్యోదయం తీసుకోండి. సేజాసినంతిలో నాచిన్నప్పట్నించి ఒక్కడే సూర్యుడు మొహంచూపిస్తున్నాడు. అదే మొహం ఎన్నాళ్ళుచూసినా ఎప్పుడేనా మొహానికింత కొత్తరకం మట్టి పూసుకుంటాడు, తప్ప, ఇవాపోతే వాడు చేసేపని ఉదయించడం, అస్తమించడం. అంతేగదా? ఎన్నాళ్ళయినా తూర్పునే ఉదయిస్తాడుగదా! పువ్వులు పరిమళాలు గుబాళిస్తాయి తప్ప గ్రాంఫోను పాటలు పాడవుగదా. రామాయణం ఎన్నిసార్లు ఎందరువ్రాసినా రావణుడు సీతనుఎత్తుకుపోతాడు తప్ప కైకనో, కౌసల్యనో మంథరనో వెరైటీకేనా ఎత్తుకు పోడుగదా. రాముడు రావణాసురుణ్ణి చంపుతాడు తప్ప విభీషణుడిని ఖూనీచేయడుగదా. అప్పారావు అప్పచేస్తాడే తప్ప ఇవ్వడుగదా. మీరు బలవంతాన కాఫీయిస్తారేతప్ప నాచేత పుచ్చుకోరుగదా. మనవంతా కొత్త ప్రొడ్యూసర్లని, పిక్చర్లని ఎత్తిపొడుస్తామే తప్ప వైకత్తి ఒహో అనిగాని అయ్యో అనిగాని అనంగదా. అలాటప్పుడు తెలుగు సినిమా కాంపోజిషన్ మటుకు ఎందుకు మారాలి అంట. చెప్పండీ. మాటాడ్రేం, డైలాగు మర్చిపోయిన కారెక్టరా పోర్ట్ నయిపోయిన పరంధామయ్యగా? మాటాడ్రేం?

★

—ఎస్. పార్థసారధి

వనిలో ఉన్నవాడు దిక్కులుచూస్తూ ఎన్నని కనిపెట్టుకో గలడూ – అని.

అసలు బాంక్ ఆఫ్ ఇంగ్లండ్ విషయం, అక్కడి మర్యాదలూ తెలిస్తే ఈ దొంగతనం మరీ అంత అద్భుతంగా కనిపించదు. అసాధ్యం అనిపించదు. ఆ సంస్థలో, వచ్చేపోయే ఆ వ్యక్తుల పెద్దమనిషితరహాను గౌరవించడం, వారి గౌరవప్రపత్తులను మన్నించడం చాలా ముఖ్యం. అందువల్లనే అక్కడ కాపలావాళ్లు కనబడరు. కటకటాలుకూడా అడ్డు నిలబడవు. వెండిబంగారాలు, కరెన్సీనోట్లు నిర్భయంగా నిశ్చింతగా అలా పడేసుకుని వ్యాపారంచూసుకుంటూ ఉంటారు. వచ్చినవాడు పెద్దమనిషి తరహాలో ఉండదలుచుకోక పోతే ధనరాసులు అతనికి చాటంగా అందుబాటులో ఉంటాయి. అంతే తప్ప అక్కడికివచ్చేవారి నిజాయితీని, సౌజన్యాన్ని శంకించడం జరగదు. అలాచేసే గౌరవహాని. ఈ రకమైన ఇంగ్లీషు మర్యాదలను బాగా ఎరిగున్న ఒక పెద్దమనిషి ఈ సంఘటనను ఒకసారి చెప్పారు. ఒక రోజున ఆయన బాంకుకి వెళ్ళడం జరిగింది. అక్కడ కాషియర్ బల్లమీద ఒక బంగారు కమ్మీ పడి ఉంది. ఏడెనిమిది పౌనుల బరువుంటుంది. ఈయన అదితీసి వింతదీరా చూశారు. చూసి, ఇది చూశారా అంటూ పక్కనున్నాయనకి చూపించారు. ఆయన అందుకుని చూసి తన పక్క ఆసామికి, అతడు తన పక్కవాడికి అందివ్వడం జరిగింది. అది అలా చేతులు మారి మారి వెళ్లి వెళ్లి బాగా చీకటిగాఉన్న నడవ చివరద్వారందాకా షికారు చేసింది. వెళ్లిన అరగంటదాకా తిరిగి రానేలేదు. ఈ లోపల అక్కడ కాషియరు గాభరాకేకలు పెట్టలేదు సరిగదా, ఒక్కసారి తలఎత్తిఅటు కేసి చూసిన పాపాన పోలేదు.

సెప్టెంబరు 29 నాటి సంఘటన మటుకు అక్షరాలా ఇదే ప్రకారం ఇంతసరసంగానూ జరగలేదు. కొంతవరకూ జరిగిందేమో తెలీదుగాని, చివరకి షికారుకెళ్లిన నోట్లకట్ట తిరిగి రాలేదు. అందువల్ల సాయంకాలం పోలులోని ప్రచండమైన గడియారం ఐదుగంటలు కొట్టి ఆఫీసు మూసేయడానికి అనుమతి ఇచ్చేవరకే, బాంకువారు చేయగలిగిందల్లా ఆ 55 వేల పౌండ్ల మొత్తం గురించి లాభనష్టాల ఖాతాలో ఖర్చు వేసుకోవడం మాత్రమే.

ఈ విధంగా బాంకులో దొంగతనం జరిగింది అని తెలియగానే అధికారులు అన్వేషణ ప్రారంభించారు. అతినిపుణులైన పరిశోధకులను ఎన్నికచేసి లివర్‌పూల్, గ్లాస్గో, హావర్, సూయజ్, బెండిసీ, న్యూయార్కు వగైరా పెద్దపెద్ద రేవు పట్నాలకు పంపించారు. దొంగనిపట్టినవారికి రెండు వేలపౌండ్లు బహుమతి ఇవ్వడమేకాక, దొంగసొమ్ములో దొరికిన మొత్తంలో నూటికి ఐదువంతుల

80 రోజుల్లో భూ ప్రదక్షిణం

(39-వ పేజీ తరువాయి

చొప్పున లెక్కకట్టి అదనపు బహుమతి ఇస్తామనికూడా చెప్పారు. ఈ దర్యాప్తువల్ల అన్వేషణవల్ల తెలిసిరాగల వివరాలకోసం ఎదురుచూస్తూనే, మరోకవంక వచ్చేపోయే ప్రయాణీకులనందరినీ ఒకకంట కనిపెట్టి అచూకీ తీయవలసిందని డిటెక్టివ్‌లకు హెచ్చరిక చేశారు.

మార్నింగ్ క్రానికల్ వ్రాసినట్లుగా, ఈ వ్యవహారంలో సొమ్మును తీసుకుపోయిన ఆసామి, ఇంగ్లాండ్‌లో ఏ దొంగ ముఠాకో చెందిన వాడు అయి ఉండడని అనుకోడానికే ఆస్కారం కనిపిస్తోంది. సెప్టెంబరు 29న, దొంగతనం జరిగినచోట-అంటే ఖజానాగది ప్రాంతాలలో ఒక పెద్దమనిషి-శుభ్రమైన దుస్తులుధరించినవాడు, మంచిమర్యాదా తెలిసినట్లున్నవాడు-పండడిగా తిరగడం ఖజానాగది లోపలికి ఇవతలికీ వస్తుపోతూ ఉండడం కొందరు గమనించారు. ఈ విషయమై చేసిన వాకబువల్ల ఆ వ్యక్తి రూపురేఖా విలాసాలగురించి చాలా ఖచ్చితమైన వర్ణన, వివరాలూ తెలియవచ్చాయి. ఆ విషయాలన్నిటినీ వెంటనే బ్రిటన్‌లోను, యూరప్‌లోను తిరుగుతున్న డిటెక్టివ్‌లందరికీ అందచేశారు. అప్పటినుంచి గాతియర్ రాల్ఫ్‌వంటి ఆశావాదులు కొందరు, దొంగ ఇంక తప్పించుకోడని అనుకున్నారు. అన్నారు.

లండన్ నగరమంతా దీనిగురించే చర్చ.

భార్యఅర్ధరాత్రివేళ భర్తను లేపి, "ఏమండీ ఏదో చప్పుడయింది. దొంగాడేమో చూడండి!" అన్నది. "దొంగాడు చప్పుడు చేస్తాడుటే! పడుకో!' అన్నాడు భర్త. మరి కాస్సేపాగి భార్య భర్తను లేపి, "ఏమీ చప్పుడు కావడము లేదు, దొంగాడేమో చూడండి"! అన్నది.

కె. వెంటారెడ్డి (సర్వేపల్లి)

లండన్‌కాదు, ఇంగ్లాండు దేశమంతటా ఎక్కడవిన్నా ఇదే చర్చ.

పోలీసులు నెగ్గుతారని, దొంగని పట్టుకు తీసుకుతారని కొందరన్నారు. అసంభవమని మరికొందరు వాదించారు. సాక్షాత్తు బాంక్ అండర్ గవర్నరు ఒకడు తమలో ఒకడుగా కూర్చుని కబుర్లు చెప్పేవాడయినప్పుడు రిఫారం క్లబ్బు సభ్యులుకూడా దీన్ని గురించి మాట్లాడుకోవడంలో విడ్డూరం ఏమీలేదు.

దొంగని తప్పకుండా పట్టుకుంటారనే రాల్ఫ్ నమ్మకం. ముఖ్యంగా, బహుమతి మొత్తం పుష్కలంగా ఉంది కాబట్టి పరిశోధకుల బుర్రలు మరింత వాడిగా వేడిగా పనిచేస్తాయని ఆయన వాదం. కాని ఆంద్రూ స్టూవర్ట్‌కి బొత్తిగా నమ్మకం లేదు. అసాధ్యం అన్నాడాయన. ఈ చర్చ పేకాటబల్లదగ్గర కూడా కొనసాగింది. స్టువర్ట్, ఫ్లానగన్ ఒక జట్టు; ఫాలెన్‌టెన్, ఫిలియాస్ ఫాగ్ ఎదురు జట్టుగా కూర్చున్నారు. ఆట సాగుతున్నప్పుడు మాటలాడక పోయినా, ఆటకీ ఆటకీ మధ్య తెరిపి వచ్చినప్పుడల్లా ఒక్కసారిగా వాదాలు విజృంభిస్తున్నాయి.

"దొంగే గెలుస్తాడు చూడగా బలే చాకచక్యం ఉన్నవాడిలా కనిపిస్తున్నాడు" అన్నాడు ఆంద్రూస్టూవర్ట్.

"ఏదీ వాడు తలదాచుకుందికి ఒక్క దేశంలో కూడా ఆస్కారంలేదే." అన్నాడు రాల్ఫ్.

"ఆ పోదూ కబుర్లకేం."

"అయితే నువ్వు చెప్పు పోనీ, ఎక్కడికి వెళ్లగలడంటావు?"

"అది నాకెలా తెలుస్తుంది. ఎక్కడికైనా పోతాడు. ప్రపంచం చాలా పెద్దదనిగుర్తించుకోని అన్నాడు స్టూవర్ట్."

"అది పూర్వకాలపు ముచ్చట" అన్నాడు ఫిలియాస్ ఫాగ్ తనలో తను గొణుక్కుంటున్నట్టు. పేకకలిపి ఫ్లానగన్‌కి అందిస్తూ "మీరే కొయ్యాలి ఈసారి" అన్నాడు.

ఆట జరిగినంత సేపు చర్చ మూలపడింది. అది కాగానే ఆంద్రూ స్టూవర్ట్ అందుకున్నాడు.

"పూర్వకాలపు ముచ్చటంటే ఈ మధ్య ప్రపంచం చిక్కిపోయి చిన్నదయిందనా"

"నిస్సందేహంగా" అంటూ అందుకున్నాడు రాల్ఫ్.

"ఫాగ్ అన్నమాట రైట్. ప్రపంచం చిన్నదే అయిపోయింది. నూరేళ్ల క్రితంకన్న ఈరోజున పదిరెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణం చేయ గలుగుతున్నాం. కప్పు, ఈ దొంగని చప్పున పట్టుకోడానికి సాయపడేది కూడా ఇదే" అన్నాడు.

"ఔను. దొంగ చప్పు చప్పున పారిపోడానికి సాయపడేది కూడా ఇదేగదా."

"మీదే ఆట." అన్నాడు ఫిలియాస్ ఫాగ్, స్టూవర్ట్‌కేసి తిరిగి.

స్టూవర్ట్, ఆ ఆట పూర్తి అయేదాకా తమాయించుకున్నాడు. కాగానే, మాట అందుకున్నాడు. "మిస్టర్ రాల్ఫ్! ప్రపంచం చిన్న దయిపోయిందంటూ మీరు చేసేవాదం వింతగా ఉంది. కేవలం ఈరోజున భూ ప్రదక్షిణం మూడు నెలల్లో తెమిలిపో తుందని—"

"ఎనభై రోజుల్లోనే" అన్నాడు ఫిలియాస్ ఫాగ్.

80 రోజులలో భూ ప్రదక్షిణం

జాన్ సలివాన్ ఫాగ్ మాటని సమర్థిస్తూ, కారణాలు వివరించాడు.

"ఔను. అంతే. ఎనభై రోజులే, ఇండియాలో గ్రేట్ ఇండియన్ పెనిన్సులర్ రైల్వేలో రోథాల్ అలహాబాద్ సెక్షన్ పూర్తి అయి దారి పడడంతో సులువు కుదిరింది. మార్నింగ్ క్రానికల్ పత్రిక ఈ ప్రయాణాల కాలాన్ని అంచనా వేసింది చూడండి.

లండన్ నుండి మాంట్ సెనిస్, బ్రిండిసీల మీదుగా సూయజ్ కు—రైలుమీదా, ఓడ మీదా 7 రోజులు.

సూయజ్ నుండి బొంబాయికి - ఓడమీద ....18 రోజులు.

బొంబాయినుండి కలకత్తా ... రైలుమీద .....8 రోజులు.

కలకత్తానుండి హాంకాంగ్ ... ఓడమీద .....18 రోజులు.

హాంకాంగ్ నుండి యొకొహామా (జపాన్) ...ఓడమీద.....6 రోజులు.

యొకహామానుండి శాన్ ఫ్రాన్సిస్కో... ఓడమీద.....22 రోజులు.

శాన్ ఫ్రాన్సిస్కోనుండి న్యూయార్కు ...రైలు.....7 రోజులు.

న్యూయార్కునుండి లండన్‌కు ఓడమీద ...రైలుమీద........9 రోజులు.

80 రోజులు."

పరాకులో తప్పుముక్క ఆడిన స్టూవర్ట్ ఒక్కసారిగా ఉలికిపడి, "అలాగే. 80 రోజులే అనుకోండి. కాని గాలివానలు, ఎదురు గాలులు, ఓడ మునకలు, రైలుప్రమాదాలూ ఇలాటి సమస్యల సంగతో అవి కలుపుకుని కాదుగా" అన్నాడు.

"అన్నీ కలుపుకునే." అన్నాడు ఫాగ్ ఆట కొనసాగిస్తూ. చర్చ ఆటకోసం ఆగే ఘట్టం దాటిపోయింది.

అంటే హిందువులో, రెడ్ ఇండియన్‌లో పట్టాలు పీకేసినా, రైళ్ళు ఆపేసి దోపిడీలు చేసినా, తాటజలిచేసినా యాత్ర నిక్షేపంలా సాగుతుందంటారు. అంతేనా!" అన్నాడు స్టూవర్ట్.

"అవా! అన్నీ కలుపుకునే" అంటూ ముక్కలు పడేసి "రెండు తురుపులు" అన్నాడు ఫిలియాస్ ఫాగ్.

ఆండ్రూస్టువర్ట్ నెమ్మదిగా పేక తీసి కలుపుతూ, లెక్కప్రకారం అంచనాల ప్రకారం మీరన్నది అయితే కావచ్చుగాని ఆచరణలోకొస్తే—" అంటూ ఉండగానే—

"ఆచరణలో పెట్టినా అంతే" అన్నాడు ఫాగ్.

"అదేదో మీరు చేసిచూపిస్తే చూద్దామని ఉంది."

"దానికే. అంతా మీ చేతులోనే వుంది. మీ యిష్టం రండి ఇద్దరం కలిసే బయల్దేరుదాం."

"అక్కర్లేదు. నన్నిలా పడుండనీయండి కాని, నేను నాలుగువేల పౌండ్లు పందెం కాస్తాను. మీరు చెప్పినట్టుగా ఈ ప్రయాణం అసాధ్యమని" అన్నాడు స్టూవర్ట్.

"అసాధ్యం ఏమీ కాదు-సుసాధ్యమే."

"అయితే చెయ్యండి చూదాం."

"ఏది-80 రోజుల్లో భూమి చుట్టిరావడమేనా?"

"ఔను."

"నేను సిద్ధమే."

"ఎప్పుడుకి?"

"తక్షణం. అయితే ప్రయాణం ఖర్చు అంతా మీరే భరించాలి. ముందే చెబుతున్నాను."

తన జతగాడు పట్టుదల చూసి స్టూవర్ట్‌కి చికాకు తిపోయింది. "మొండి పట్టు ... నర్లెండి గొడవ మానేసి ఆడుకుందాం" అన్నాడు విసుగ్గా.

"అయితే పేక మళ్లీ కలపండి. తప్పు పడింది" అన్నాడు ఫిలియాస్ ఫాగ్.

ఆండ్రూ స్టువర్ట్ కోపం రెచ్చిపోయింది. చేతులు వణుకసాగాయి. పేక తీసి మళ్ళీ బల్ల మీద పెట్టాడు.

"సరే. నేను నాలుగువేల పౌండ్లు పందెం వేస్తున్నాను" అన్నాడు ఉద్రేకంగా.

"మై డియర్ స్టూవర్ట్! ఆవేశపడకు. ఇదంతా మాటవరసకొచ్చిందిగదా" అన్నాడు ఫాలెంటిన్.

"మాటవరస కాదు. నేను పందెం అంటే పందెమే. తమాషాకి అనను" అన్నాడు ఆండ్రూ స్టూవర్ట్.

"అయితే సరే. కానీండి" అన్నాడు ఫిలియాస్ ఫాగ్. ఒక్కక్షణం ఆగి తన మిత్రులకేసి తిరిగి నెమ్మదిగా అన్నాడు. "బారింగ్ బ్రదర్స్‌లో నా ఖాతా కింద ఇరవై వేల పౌండ్లు మొత్తం వుంది. ఆ మొత్తం అంతటినీ మనస్ఫూర్తిగా ఒడ్డడానికి—"

"ఇరవై వేల పౌండ్లే!" అనుకోని దేదేనా జరిగి మధ్యలో ఎక్కడ ఏ కొంత ఆలస్యం అయినా 20 వేలూ పోగలవు!" అన్నాడు జాన్‌సలివాన్.

"అనుకోనిదంటూ ఏదీ లేదు" అన్నాడు ఫిలియాస్ ఫాగ్ నెమ్మదిగా.

"ఈ 80 రోజులూ, భూ ప్రదక్షిణానికి హీనపక్షం పట్టే కాలంగానే అంచనా వేశారు గదా?"

"హీనపక్షంగానే మనకున్న దాన్ని జాగ్రత్తగా సద్వినియోగం చేసుకుంటే అదే అన్నిటికీ ఆటవస్తుంది."

"ఒకటి ఆలోచించుకోండి. గడువు దాటకుండా రాగలగాలంటే, మీరు నిముషాల లెక్క ప్రకారం ఓడనించి రైలుకీ, రైలునించి ఓడకీ పరుగులెత్తి అందుకోవాలి. అంతా లెక్క ప్రకారం జరగాలి."

"అంతా లెక్కప్రకారంగానే జరుగుతుంది.?"

"మీరు పరాచికం ఆడుతున్నారు."

"పందెంలాంటి పెద్ద విషయం మీద మాట్లాడుతున్నపుడు నిజమైన ఆంగ్లేయుడెవడూ పరాచికాలాడడు. ఎవరైనా సరే పందెం వెయ్యటానికి సిద్ధంగా ఉంటే నేను 20 వేల పౌండ్లు పణం ఒడ్డుతున్నాను. భూప్రదక్షిణాన్ని సరిగ్గా 80 రోజులలో గాని అంతకు లోపుగా గాని, అంటే పంథొమ్మిది వందల ఇరవై గంటలలో, లేదా లక్షా పదిహేనువేల రెండువందల నిముషాలలో పూర్తి చేస్తాను. పందానికి మీరు సిద్ధమేనా?" అన్నారు ఫిలియాస్ ఫాగ్.

మిత్రులు నలుగురూ ఓమారు కూడబలుక్కుని "మాకు సమ్మతమే" అన్నారు.

"సరే. డోవర్ రైలు ఎనిమిదీ నలభై అయిదుకి బయల్దేరుతుంది. నేను ఆ రైలుకి వెళ్తాను" అన్నాడు ఫాగ్.

"ఇవాళ రాత్రే?"

"ఇవాళ రాత్రే."

ఫిలియాస్ ఫాగ్ తనజేబులో కాలెండరు తీసి చూసుకొన్నాడు. "ఇవాళ అక్టోబరు 2 వ తేదీ బుధవారం. కాబట్టి నేను తిరిగి డిసెంబరు 21 వ తేదీ శనివారం రాత్రి ఎనిమిదీ నలభై అయిదు నిముషాలకు రిఫారం క్లబ్‌లోని ఈ గదిలో ఉంటాను. అలా రాలేనిపక్షంలో, బారింగ్ బ్రదర్స్ వద్ద నా పేరిట ఉన్న 20 వేల పౌండ్లూ అక్షరాలా మీకు చెందుతాయి. ఇదిగో ఇరవై వేలకీ చెక్కు." అన్నాడు ఫాగ్.

వెంటనే ఆరుగురూ కలసి పందెంగురించి ఒప్పందపత్రం వ్రాసుకుని సంతకాలు చేశారు. ఫిలియాస్ ఫాగ్ తొణుకూ బెణుకూ లేకుండా ఎప్పటిలాగే నిశ్చింతగా కూర్చున్నాడు.

ఫాగ్ ఈ పందెంకాసింది డబ్బు గెలుచుకోవడంకోసం కానేకాదు. పోతే అతను ఇరవై వేల పౌండ్లే - తన ఆస్తిలో సగంపణం ఒడ్డడానికి కారణం, మిగతా ఇరవై వేలూ ఈ అసాధ్యమైన, కష్టభూయిష్టమైన ప్రయాణంలో దారిఖర్చులకు ఆపాటి డబ్బు అవసరం అవుతుందన్న ఊహ. అంతే. ఫాగ్ ప్రతిస్పర్థులు మాత్రం కలతచెందారు — వాళ్లయినా ఇంత పెద్ద మొత్తం ఒడ్డామే అని కాదు; ఇలాటి షరత్తులమీద ఈరకంగా పందెం వెయ్యడమే సబబు కాదేమోనని ధర్మసందేహం పట్టుకుంది. మనసు పీకుతోంది.

గడియారం ఏడు గంటలు కొట్టింది. చెయ్యవలసింది దూరప్రయాణం. అందుకు ఏర్పాట్లు చేసుకోవాలి. వ్యవధి తక్కువ. అందుకని ఇంక ఆట నిలిపేస్తే మంచిదేమోనన్నారు.


తొణుకూ బెణుకూ కంగారూ ఎరగని ఫాగ్ లేవలేగ. "నేనెప్పుడూ సిద్ధంగానే ఉంటాను" అన్నాడు తాపీగా. పేక కలిపి, ముక్కలుపంచిపెట్టి, "డైమన్ తురుపు మిస్టర్ స్టూవర్ట్, మీరే ఆడాలి" అన్నాడు.

[సశేషం]

[ఇందులో ఫొటోలు "ట్వెంటియత్ సెంచరీఫాక్స్" వారి సౌజన్యంతో]

ఆంధ్రసచిత్ర వారపత్రిక

గళ్ళనుడికట్టు-32



ఆధారాలు

అడ్డము

1. లక్షుమందిలో వెతికితే ఏ వొక్కరి లోనో కనిపించే గొప్పగుణం.
3. ......నారాయణ, గోవింద.
5. కృష్ణభక్తురాలు తమరా?
6. మీరు శ్రద్ధగా గమనించవలసినదిది.
8. చివర ధనం గల కట్టుబాటు.
10. పులపుల్లటి ఈ అధరువు ఏమిటో మీకు —తెలుసు.
11. 'రా' లేదు కాని, వస్తే కారాగృహం తప్పదు.
13. రాజరాజు.
15. చనువిస్తే అలుసు చేస్తారు; అలుసిస్తే ఇది కట్టేస్తారు లోకులు.
16. రాజుల్ని పొగిడే రాజు కాని రాజు.
17. త్రిశూలధారి సులభంగా కనిపిస్తాడా. సరిచేసి చూడండి.
19. శెహబాష్! ఇంకోమాట అనండి.
20. తిన్నగా చెబితే నచ్చుతుందా - తిరగేస్తేనే వింటారు.
23. జల్లించేది.
24. తలకొట్టేశారుగాని అది కలిపితే వినాయకుడికి ఉండ్రాళ్లంత ఇష్టం.
25. రాజావే కాదు. రాజా మాత్రం కాదా ఈయన పండక్కొంటికొస్తే వంగి వంగి సలాములు చేయవలసిందే.
26. గాలివాన వచ్చినా కూలని మేడ. ఊహించండి.
28. చతురంగా రాజ్యం నడపాలనుకునేవాడు త్రోసిరాజన రాని ఆట.
30. పూర్ణం పూర్ణంగా ఉంటే పిండివంట.
31. చలవచెయ్యని ధోవతి
*32. మూడడుగుల ఏనుగు

నిలువు :

*2. పుంలింగం


3. కూతకి, కటువుగా ఉంటే ఈ పేరు పెట్టారు.
4. బృందావని అంతా తులసి మొక్కలే కాదు; కొంతమేర అడివి కూడా కనిపిస్తుంది.
5. మీకు వనంలో కొరికే ప్రాణి, కన్నులాగా ఉంటుంది.
7. మన మనోచనే కాదు మరెవరయినా రహస్యాలన్నీ దాచుకునేది ఇందులోనే.
9. శాంతమూర్తి. ధర్మపరుడు. కాని మరీ యమధర్మరాజు కాదు.
10. ఏముంటుండి. అందరి బుర్రల్లోను ఉన్నదిదే కదా.
11. కావలినుంచి వచ్చినవాడే ఇక్కడి కావలా ఉన్నాడు.
12. ముందర ఆకారం ఊహించుకుంటే సరి ఆంధ్రులు ఎలాంటి కూరలో తెలుస్తుంది.
14. అందకపోతేనే కాళ్లు తప్ప, అందితే ఇదే పట్టుకోవడం లోకంలో రివాజు.
18. అజమయినదాంట్లో జాడ ఉందేమో చూడండి.
19. వేడగాలి.
21. చామరాలలో మేలైనది. తెల్లగా ఉంటుంది.
22. అమ్మ నాయనో!
26. 30 అడ్డానికి ఇదూ తోడూను. పూర్ణానుస్వారంలా ఉంటుంది.
27. సీతాయెక్కడ? తలక్రిందులయిందా.
28. నాచని చూస్తే ఉప్పుగా ఉండేది.
29. గంగన్నగారి చెల్లెలు.

★

ఆధారాల పోటీ

గళ్ళనుడికట్టు - 32 లో 32 అడ్డం మాటకు, 2 నిలువు మాటకు మేము ఇచ్చిన ఆధారాల కన్న ఉత్తమమైనవి పంపే వారికి రు. 5లు బహుమతి ఇస్తాం. ఆధారాలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ డిసెంబరు 24, 1960.

31-వ గళ్ళనుడికట్టుకు జవాబులు



గళ్ళనుడికట్టు-30

ఆధారాల పోటీ ఫలితం

శ్రీ వి. ఎస్. ఎన్. రంగనాయకమ్మ గారు (కోటవురట్ల) పంపిన ఆధారాలు ఉత్తమమైనవిగా నిర్ణయించి, ఆమెకు బహుమతిగా రు. 5లు పంపుతున్నాం.

రంగనాయకమ్మగారు పంపిన ఆధారాలు ఇవి :

17 అడ్డం : మన ముఖములో మనసు కనబడుతుంది.

(మేము ఇచ్చినది - మనలోనే మన మనసుంది)

11 నిలువు : అ, అలు, సరిగమలులో జంటగా కనబడేవారు.

(మేము ఇచ్చినది - చిలకాగోరింకల్లా ఉండాల్సిన వాళ్లు)

—బహుమతి పొందిన కార్టూన్—



"ఆలస్యమైనందుకు క్షమించండి" రెక్కలు కట్టించుకు రమ్మన్నారుట..."

ఎస్. కృష్ణమూర్తి (అనంతపురం)

పొట్టి కథలు

ఆదీవరస....

ఒక యువకుడు ఒక సాముద్రికునిచేత చెయ్యిచూపించుకొంటున్నాడు. సాముద్రికుడు చెప్పడం పూర్తిచేసి ఇంకా ఏమైనా సందేహాలుంటే అడగమన్నాడు.

"చూడండి నేను 70 సంవత్సరాలు బ్రతుకుతాను కదూ" అన్నాడు యువకుడు.

"అవున్నాయనా"

"నాకే లోగా గండాలేంలేవు కదూ"

"దైవానుగ్రహం వల్ల నీ మీద దోమైనా వాలదు" అన్నాడు సాముద్రిక శాస్త్రవేత్త.

"నేను ప్రేమించిన అమ్మాయినే పెళ్ళి చేసుకుంటానంటారా?"

"తప్పకుండా. జీవితంలో చాలా సుఖపడతావు కూడా."

"ఐతే, ఇక-" సందేహాన్ని వెలిబుచ్చేడు ఆ యువకుడు.

"తప్పలేదు, అడుగు నాయనా" అన్నాడు శాస్త్రవేత్త.

"మీ అమ్మాయినే ప్రేమించేనే"

* * *

నాటకం

ఒక నాటకం జరుగుతోంది. మంచి రసపట్టులో వుంది నాటకం. ప్రేక్షకులు ఊపిరి బిగపట్టుకొని చూస్తున్నారు.

ఆర్కెస్ట్రా విషాద సంగీతాన్ని వినిపిస్తోంది.

కథానాయకుని తండ్రి మరణించాడు అప్పుడే. నాయకుడు వేశ్యఇంట్లో ఉన్నాడు. బంధువులు అంతా వచ్చారు. మరణించిన వ్యక్తిని మంచంమీదనుంచి దించి క్రింద పెట్టారు.

సీను పూర్తయింది. తెర వాలింది.

"అమ్మా" అన్న ఒక్క కేకతో హాలు దద్దరిల్లింది. ఆర్కెస్ట్రా ఆగిపోయింది.

మరణించిన వ్యక్తి వేషం వేసిన ఆయన తలరాచుకొంటూ ప్రక్కకు జరిగి పడుకొన్నాడు.

ఇంతకీ జరిగిందిది. తెరవాలేటప్పుడు సరిగ్గా దాని క్రిందనే ఉన్నాడేమో తెరబాపతు కర్ర ఆయన నెత్తిమీద పడింది. దానితో ఆయన ఒక్క కేక వేశాడు.

కె. బ్రహ్మానందం (హైదరాబాదు)

* * *

(రెండవరోజు)

భార్య: ఏమండి అబ్బాయికి ఒకే విరేచనాలు. షుమారు పది దాక అయాయి.

భర్త: ఎందుచేత?

భార్య: పిల్లవాడికి కడుపుబ్బరంగా వుంటే మీరు నిన్న తెచ్చిన మాత్రలు వేశానండి.

భర్త: ఎన్ని వేశావు.

భార్య: నెలకు ఒకటిచొప్పున వేయమన్నారుగ. ఇప్పుడు అబ్బాయికి తొమ్మిదవ మాసం. అందుకని తొమ్మిది...

బి. కనకాంబరము (మద్రాసు)

★

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad

Regd No. M. 4479 Andhra Patrika Illustrated Weekly.

